


www.aksharamtelugudaily.com

# అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

బుధవారం 23 ఏప్రిల్ 2025 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 08 సంచిక : 37 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## ఆర్టీసీలో సమ్మెకు సై.


జేఏసీకి సంఘాల మద్దతు



# రూ.12,062 కోట్లు 30,500 ఉద్యోగాలు

సీఎం జపాన్ పర్యటనతో రాష్ట్రానికి దిగ్గజ కంపెనీలు
రాష్ట్ర ప్రభుత్వంతో ఆయా సంస్థల ఒప్పందాలు ముగిసిన రేవంత్ జపాన్ పర్యటన... నేడు తిరిగిరాక
చివరి రోజు హిరోషిమాను సందర్శించిన సీఎం బృందం
మహాత్మా గాంధీ విగ్రహానికి నివాళి.. ఆ రాష్ట్ర శాసనసభ సభ్యులను ఉద్దేశించి రేవంత్‌రెడ్డి ప్రసంగం
గర్వించే భవిష్యత్తును రూపొందిస్తాం
రాహుల్ లేఖకు ఎక్స్ వేదికగా రేవంత్ స్పందన
రోహిత్ వేముల చట్టం రూపకల్పనకు సంకేతం





**హైదరాబాద్, ఏప్రిల్ 22 (అక్షరం న్యూస్):**
ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జపాన్ పర్యటన విజయవంతమైందని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. వారంరోజుల పర్యటనలో సుమారు 30,500 ఉద్యోగాలు, రూ. 12,062 కోట్ల పెట్టుబడులు సాధించారని వెల్లడించింది. ఈ మేరకు జపాన్‌కు చెందిన పలు దిగ్గజ కంపెనీలు తెలంగాణ ప్రభుత్వంతో ఒప్పందాలు చేసుకున్నట్లు పేర్కొంది. కంపెనీల రాకతో పరోక్షంగా వేల మందికి ఉపాధి అవకాశాలు మెరుగు పడనున్నాయని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. సీఎం రేవంత్‌రెడ్డి జపాన్ పర్యటన మంగళవారంతో ముగిసింది. ఈ నెల 16న తెలంగాణ రైజింగ్ బృందంతో కలిసి ముఖ్యమంత్రి జపాన్ వెళ్లిన విషయం తెలిసిందే. బుధవారం ఉదయం ఆయన రాష్ట్రానికి రానున్నారు.

## భూభారతి చట్టం... ప్రజలకు చుట్టం

భూసమస్యలపై ప్రజల వద్దకే అధికారులు
ఒక్క రూపాయి ఫీజు లేకుండానే సమస్యల పరిష్కారం
మే 1 నుంచి మరో 28 జిల్లాల్లో ఒక్కో మండలం పైలెట్ కింద ఎంపిక
ధరణితో అక్రమంగా భూములను లాక్కున్న వారిపై చర్యలు...
రెవెన్యూ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీవాసరెడ్డి



**యాదాద్రి, వలిగొండ, ఏప్రిల్ 22 (అక్షరం న్యూస్ ):**
భూ భారతి చట్టం.. ప్రజలకు చుట్టం అని రెవెన్యూ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీవాసరెడ్డి అన్నారు. మంగళవారం వలిగొండలో భూభారతి(ఆర్‌వోఆర్) చట్టంపై అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ భూ సమస్యలు పరిష్కరించేందుకు అధికారులే ప్రజల వద్దకు వస్తారని.. భూములున్న ఆసాములు, రైతులు తమ భూమి భద్రంగా ఉందని గుండెపై చేయి వేసుకుని నిద్దురపోవాలన్న లక్ష్యంతో భూభారతి రూపొందించామన్నారు. రాష్ట్రంలోని నాలుగు మండలాల్లో భూభారతి పైలెట్ ప్రాజెక్టు కింద అమలు చేస్తున్నామని, ఒక్క రూపాయి ఫీజు లేకుండా భూ సమస్యలను పరిష్కరిస్తామని.., అధికారులనే క్షేత్రస్థాయికి పంపిస్తున్నామన్నారు. నెలాఖరులోగా నాలుగు మండలాల్లో అన్ని వివరాలు సేకరించి, జూన్ 2న పూర్తిస్థాయిలో అమలు చేస్తామన్నా రు. మే1వ తేదీ నుంచి మరో 28 జిల్లాల్లో ఒక్కో మండలాన్ని పైలెట్ ప్రాజెక్టు కింద తీసుకుని భూభారతిని అమలు చేస్తామన్నారు. పైలెట్ మండలాల్లో క్షేత్రస్థాయిలో ఉన్న సమస్యల పరిష్కారంకోసం ఏమైనా సూచనలు వస్తే నియమనిబంధనల్లో మార్పులు, చేర్పులు చేస్తామన్నారు. గత ప్రభుత్వం అనాలోచనతో 2020 ధరణి చట్టాన్ని తీసుకొచ్చి... ప్రజలకు అనేక ఇబ్బందులకు గురిచేసిందన్నారు.

# ఉగ్ర వాదుల దాడిలో 27 మంది మృతి

దక్షిణ కాశ్మీర్‌లోని పహల్గామ్, ఒకప్పుడు పర్యాటకులతో కళకళలాడే ప్రశాంత లోయ, ఒక్కసారిగా భీతావహ దృశ్యానికి సాక్ష్యంగా నిలిచింది. లష్కరే తోయిబా (%ాజు%) ఉగ్రవాదులు జరిపిన హఠాత్ దాడిలో అమాయక పర్యాటకుల రక్తం నేలపై చిందింది. ప్రకృతి ఒడిలో సేద తీరాలని వచ్చిన ఆ 27 మంది ఊహించని రీతిలో మృత్యు ఒడికి చేరుకున్నారు. వారి ఆనందపు కేరింతలు కాస్తా ఆర్తనాదాలుగా మారి, ఆ లోయంతా విషాద ఛాయలు అలముకున్నాయి

ప్రకృతి ఒడిలో సేద తీరాలని వచ్చిన ఆ 27 మంది ఊహించని రీతిలో మృత్యు ఒడికి చేరుకున్నారు. వారి ఆనందపు కేరింతలు కాస్తా ఆర్తనాదాలుగా మారి, ఆ లోయంతా విషాద ఛాయలు అలముకున్నాయి.



# నేడే హైదరాబాద్ ఎమ్మెల్సీ ఎన్నిక

ఉదయం 8 గంటల నుంచి పోలింగ్..
మొదటి ప్రాధాన్య ఓటు వేస్తేనే చెల్లుబాటు
పోస్టర్లపై పోలీసులకు ఫిర్యాదు చేశాం
రిటర్నింగ్ అధికారి అనురాగ్ జయంతి
బీఆర్‌ఎస్‌పై ఈసీకి ఎఫ్‌జీజీ ఫిర్యాదు

**హైదరాబాద్ , ఏప్రిల్ 22 (అక్షరం న్యూస్):**
హైదరాబాద్ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నిక మంగళవారం జరగనుంది. ఉదయం 8 నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ నిర్వహించనున్నట్లు రిటర్నింగ్ అధికారి అనురాగ్ జయంతి తెలిపారు. 31 మంది ఎక్స్ అఫీషియో సభ్యుల కోసం బల్దియా ప్రధాన కార్యాలయంలోని భవన నిర్వహణ విభాగం గదిలో, 81 మంది కార్పొరేటర్ల కోసం లైబ్రరీ హాల్‌లో పోలింగ్ కేంద్రాలు



## ఉగ్రమూకలను వదిలిపెట్టం



సౌదీ నుంచి హుటా హుటిన ప్రధాని వెనక్కి
పహల్గాం దాడి క్రూరమైనది : ద్రౌపదీ ముర్ము
భారత్‌కు మా సంపూర్ణ మద్దతు: ట్రంప్
కేంద్రం డొల్ల ప్రకటనలు కట్టిపెట్టాలి: రాహుల్
ఉగ్రమూకలపై కఠినంగా వ్యవహరించాలి: రేవంత్

# పెరిగిన ఉష్ణోగ్రతలు

## నాలుగు జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్

పెద్దపల్లి,: ఉపరితల ద్రోని ప్రభావంతో ఉష్ణోగ్రతలు రోజురోజుకు పెరుగుతున్నాయి. మంగళవారం కరీంనగర్ ఉమ్మడి జిల్లా పరిధిలోని పెద్దపల్లి, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్ జిల్లాల్లో ఉష్ణోగ్రతలు పెరగడంతో వాతావరణ శాఖ ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. విపరీతమైన ఉక్కపోతతో పాటు వాడగాల్పులతో జనం ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. జనం ఇళ్ల నుండి బయటికి రావాలంటే జంకుతున్నారు.



# రూ.12,062 కోట్లు

# 30,500 ఉద్యోగాలు

చివరి రోజైన మంగళవారం హిరోషిమాలో రేవంత్ బృందం పర్యటించింది. హిరోషిమా శాసన సభ్యుల బృందం రేవంత్‌రెడ్డిని గాంధీ మెమోరియల్, హిరోషిమా పీస్ మెమోరియల్ పార్క్, అణుబాంబు డోమ్‌ల వద్దకు తీసుకెళ్లింది. గాంధీ విగ్రహానికి పూలమాల వేసి రేవంత్ నివాళి అర్పించారు. శాంతి స్మృతి వనం వద్ద అణుబాంబు ఘటనలో మృతిచెందిన వారికి పుష్పాంజలి ఘటించారు. 1945లో హిరోషిమాపై జరిగిన దాడి నాటి భవన శిథిలం 'ఆటమిక్ బాంబ్ డోమ్'ను కూడా రేవంత్ సందర్శించారు. అనంతరం హిరోషిమా డిప్యూటీ గవర్నర్ మికాయొకాటాతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయనతో సీఎం రేవంత్, మంత్రి శ్రీధర్‌బాబు తెలంగాణ, హిరోషిమా కలిసి పని చేయగలిగే రంగాలపై చర్చలు జరిపారు. వ్యర్థాల నుంచి ఇంధనం లాంటి క్లీన్ టెక్నాలజీ, మున్సిపాలిటీల్లో వ్యర్థాల ప్రాసెసింగ్, మురుగు నీటి శుద్ధి, పునరుత్పాదక విద్యుత్తు ప్రాజెక్టులు, అర్బన్ ఇన్నోవేషన్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, హైదరాబాద్లో విపత్తుల నివారణ డిజైన్లు, భూగర్భ మెట్రో ఇంజినీరింగ్, స్మార్ట్ సిటీ సొల్యూషన్స్, పారిశ్రామిక సహకారం, ఎలక్ట్రిక్ వాహనాలు, ఎలక్ట్రానిక్స్, అధునాతన ఉత్పత్తుల తయారీకి హిరోషిమా–తెలంగాణ ఆటోమోటివ్ అండ్ మొబిలిటీ కారిడార్ ఏర్పాటు చేయాలనే ప్రతిపాదనలపై చర్చించారు.

విద్య, సాంస్కృతిక మార్పిడి కార్యక్రమాలు, హిరోషిమా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీతో తెలంగాణలోని ప్రముఖ విశ్వవిద్యాలయాల మధ్య సంబంధాలు, పరిశోధనలకు సహకారం, తెలంగాణ సంస్కృతి, శాంతి, పర్యాటకం, పీస్ పార్క్, సాంస్కృతిక ప్రదర్శనలు, బౌద్ధ వారసత్వానికి సహకరించాలని కోరారు.

హిరోషిమాకు రావడం గౌరవంగా ఉంది

హిరోషిమా రాష్ట్ర ప్రభుత్వ అసెంబ్లీని రేవంత్ బృందం సందర్శించింది. స్పీకర్ తకాషి నకమోటో సాదరస్వాగతం పలికారు. శాసనసభ్యుల సమావేశాన్ని ఉద్దేశించి సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడారు. "హిరోషిమా అంటే ఆశ. ప్రజలు కలిసికట్టుగా పనిచేస్తే ఏదైనా సాధ్యమని ప్రపంచానికి నిరూపించిన నగరం. ప్రజల ఆశలు, ఆకాంక్షలు, పోరాటానికి చిహ్నం తెలంగాణ. దూరదృష్టితో విజయం సాధించిన రాష్ట్రం" అని చెప్పారు. పరస్పర సహకారం, భాగస్వామ్యం గురించి మాట్లాడటానికి వచ్చామని మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. తెలంగాణ సందర్శనకు రావాలని అక్కడి అధికారులను, పారిశ్రామికవేత్తలను కోరారు. హిరోషిమా చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులతోనూ సమావేశమయ్యారు.

జయ జయహే తెలంగాణ

గాంధీ మెమోరియల్ దగ్గర సీఎంకు స్థానికంగా చదువుతున్న హాసిని, హరిణి పాటలతో స్వాగతం పలికారు. రేవంత్ అభివాదం చేస్తున్న ఫొటోను ఆర్ట్‌గా గీసి బహుమతిగా అందించారు. గాం?ధీ విగ్రహం దగ్గర.. "జయ జయహే తెలంగాణ" అంటూ రాష్ట్ర గేయాన్ని పాడి వినిపించారు. ఫొటోలను రేవంత్ చూసి మురిసిపోయారు. ఆ చిన్నారులతో కొద్దిసేపు ముచ్చటించారు.

పెట్టుబడుల వివరాలు

మారుబెని కంపెనీ: హైదరాబాద్ ఫ్యూచర్‌సిటీలో నెక్స్ట్ జనరేషన్ ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాటుకు ఒప్పందం. రూ.1000 కోట్లతో ప్రారంభ పెట్టుబడి, రూ.5 వేల కోట్ల వరకు పెట్టుబడులు పెరిగే అంచనా. దాదాపు 30 వేల ఉద్యోగాల కల్పన అంచనా.

ఎన్‌టీటీ డేటా, నెయిసా: ఈ రెండు కంపెనీలు సంయుక్తంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ డేటా సెంటర్ క్లస్టర్ ఏర్పాటుకు ఒప్పందం. రూ.10,500 కోట్ల మేర పెట్టుబడులతో ఒప్పందం.

తోషిబా ట్రాన్స్‌మిషన్ డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్స్ ఇండియా(టీటీడీఐ) రుద్రారంలో విద్యుత్ పరికరాలు, సామగ్రి తయారీ ఫ్యాక్టరీ ఏర్పాటు. రూ.562 కోట్ల పెట్టుబడులు.

కార్మిక ఉపాధి శిక్షణ శాఖ ఆధ్వర్యంలోని తెలంగాణ ఓవర్సీస్ మాన్‌పవర్ కంపెనీ లిమిటెడ్(టామ్‌కామ్)... జపాన్‌లోని టీజీయూకే టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్(టెర్న్), రాజ్ గ్రూపులతో ఒప్పందం. రెండింటి ద్వారా 500 మంది తెలంగాణవారికి ఉద్యోగాల కల్పనకు ఒప్పందం.

మీ భావాల స్ఫూర్తితో గర్వించే భవిష్యత్తును రూపొందిస్తాం

రాహుల్ లేఖకు రేవంత్ స్పందన

రోహిత్ వేముల చట్టం రూపకల్పన సంకేతం

రాష్ట్రంలో రోహిత్ వేముల చట్టాన్ని తీసుకురావాలని కోరుతూ ఏఐసీసీ అగ్రనేత రాహుల్‌గాంధీ రాసిన లేఖకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎక్స్ వేదికగా బదులిచ్చారు. జపాన్‌లోని చారిత్రక నగరమైన హిరోషిమాలో.. మహాత్మాగాంధీ విగ్రహం ఉన్న పవిత్ర స్థలాన్ని సందర్శించడానికి ముందు లేఖ చదివానని, ఆ లేఖలో రాహుల్‌గాంధీ స్ఫూర్తిదాయక మాటలు తనను కదిలించాయని పేర్కొన్నారు. తాము గర్వించదగిన భవిష్యత్తును రూపొందించేందుకు రాహుల్‌గాంధీ ఆలోచనలు, భావాల స్ఫూర్తితో ముందుకు వెళతామని రేవంత్‌రెడ్డి ప్రకటించారు.

# భూభారతి చట్టం... ప్రజలకు చుట్టం

ధరణి చట్టాన్ని తీసుకొచ్చిన మూడేళ్ల వరకు నియమ నిబంధనలు రూపొందించలేదని... విధివిధానాలు స్పష్టంగా తెలియజేయలేదని.. కేసీఆర్ నోట ఏది వస్తే ఆ మాట ప్రకారమే నడుచుకుందన్నారు. ప్రజలు పడుతున్న ఇబ్బందుల నుంచి విముక్తి చేసేందుకు ఇందిరమ్మ రాజ్యంలో 2025లో భూభారతి చట్టాన్ని తెచ్చామన్నారు. ఏ చట్టమైన ప్రజలకు చుట్టంలాగా, భద్రత కల్పించేలా ఉండాలే తప్ప ప్రజలకు శాపంగా మారకూడదన్నారు.

ధరణితో భూములను లాక్కున్న వారిపై చర్యలు

ధరణి పేరుతో భూములు లాక్కున్న వారిపై చర్య లు ఉంటాయని, రాష్ట్రంలో అన్ని రెవెన్యూ గ్రామాలకు అధికారులను నియమిస్తామని మంత్రి తెలిపారు. మే10వ తేదీలోగా సర్వేయర్లు, వీఆర్వోలు, వీఆర్ఏలే మండలాలకు వస్తారని తెలిపారు. గ్రామాల్లో భూదాన్, వక్ఫ్, ప్రభుత్వ భూములను కబ్జా చేస్తే నేరుగా ఫిర్యా దు చేసే అవకాశం ఈ చట్టంలో ఉందని, ఇందుకు సంబంధించిన సమాచారం రెవెన్యూ మంత్రి, కార్యదర్శి వద్దే ఉంటుందన్నారు. అధికారులు ఉద్దేశ్యపూర్వకంగా తప్పులు చేస్తే వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. సాదాబైనామాలన కింద ఆన్‌లైన్‌లో ఉన్నటువంటి అర్హత గల దరఖాస్తులను పరిష్కరిస్తామన్నారు. మే నెల నుంచి ఇళ్లను ప్రారంభించేందుకు ప్రొసిడింగ్స్ అందిస్తామన్నారు. రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితి ఇబ్బందిగా ఉన్నా ప్రభుత్వం రైతుభరోసా, రుణమాఫీ, మహాలక్ష్మి, సబ్సిడీగ్యాస్, సన్నబియ్యం పంపిణీ, ఆరోగ్యశ్రీ, రాజీవ్ యువ వికాసం, తదితర పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తుందన్నారు.

శిథిలావస్థలో ఉన్న రెవెన్యూ కార్యాలయాలకు భవనాలు

జిల్లాలో శిథిలావస్థలో ఉన్నటువంటి తహసీల్దార్ కార్యాలయాలకు నూతన భవనాలు నిర్మించాలని స్థాని క ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి మంత్రిని కోరా రు. జిల్లాలోని భువనగిరి, వలిగొండ, భూదాన్‌పోచంపల్లి మండలాల్లోని తహసీల్దార్ కార్యాలయాలు పూర్తి శిథిలాస్థకు చేరుకున్నాయని,నూతన భవనాలకు నిధు లు మంజూరు చేయాలని, వలిగొండలో సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాన్ని ఏర్పాటుచేయాలని కోరారు. దీనిపై మంత్రి శ్రీనివాసరెడ్డి స్పందిస్తూ జిల్లాలో శిథిలావస్థలో ఉన్నటువంటి కార్యాలయాలకు సంబంధించిన ప్రతిపాదనలు పంపాలని జిల్లా కలెక్టర్‌ను ఆదేశించారు.

కలెక్టర్ గారూ మంచినీళ్లు తాగండి

భూభారతి సదస్సులో కలెక్టర్ ఎం.హనుమంతరావు చట్టంపై అరగంట సేపు అనర్గళంగా మాట్లాడారు. చట్టం గురించి సమగ్రంగా పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ చేశారు. గతంలో ధరణిలోని లోపాలను కూడా సవివరంగా ప్రజలకు వివరించారు. కలెక్టర్ ప్రజలకు అవగాహన కల్పిస్తుండగా...త్వరగా క్లోజ్ చేయండి కలెక్టర్ గారు అని మంత్రి కోరారు. ఆయన మాట్లాడిన తర్వాత మంచినీళ్లు తాగండి అని కలెక్టర్‌కు సూచించారు.

# నేడే హైదరాబాద్ ఎమ్మెల్సీ ఎన్నిక

ఏర్పాటు చేశామని చెప్పారు. పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసిన దృష్ట్యా.. జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయం పరిసరాల్లో 144 సెక్షన్ అమలులో ఉంటుందని, అందుకే కేంద్ర కార్యాలయ ఉద్యోగులకు సెలవు ఇచ్చామని పేర్కొన్నారు. దీనికి బదులుగా జూన్ 14 రెండో శనివారం పని దినంగా పరిగణిస్తామని ప్రకటించారు. మంగళవారం జీహెచ్ఎంసీ కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్(ఈఆర్వో) మంగతాయారుతో కలిసి ఎన్నికల ఏర్పాట్లను అనురాగ్ జయంతి వివరించారు. పోలింగ్‌లో మొదటి ప్రాధాన్య ఓటు వేస్తేనే ఆ ఓటు చెల్లుబాటవుతుందని తెలిపారు. పోలైన ఓట్లలో 50 శాతం కంటే ఒక ఓటు ఎక్కువ పొందినవారు విజేతగా నిలుస్తారని చెప్పారు. 25 ఉదయం 8 గంటలకు ఓట్ల లెక్కింపు ప్రారంభమవుతుందన్నారు.

బీజేపీకి ఓటు వేయకుంటే హిందువులు మిమ్మల్ని క్షమించరంటూ ఓటర్లనుద్దేశించి పలు ప్రాంతాల్లో అంటించిన పోస్టర్లను తొలగించామని రిటర్నింగ్ అధికారి అనురాగ్ జయంతి తెలిపారు. ఈ విషయాన్ని కేంద్ర ఎన్నికల సంఘం దృష్టికి తీసుకెళ్లడంతోపాటు పోలీసస్టేషన్లలో ఫిర్యాదు చేసినట్లు పేర్కొన్నారు. బీఆర్ఎస్ కార్పొరేటర్లు, ఎక్స్ అఫీషియో సభ్యులు ఓటు వేయొద్దని, విప్ జారీ చేస్తామని, ఉల్లంఘిస్తే చర్యలు తీసుకుంటామని కేటీఆర్ అనడం, హిందుత్వవాదులంతా బీజేపీకి ఓటు వేయాలని కేంద్రమంత్రి బండి సంజయ్ అనడం ఎన్నికల కోడ్ ఉల్లంఘన కిందకు రాదా? అని విలేకరులు ప్రశ్నించగా.. ఆయా విషయాల్లో చట్ట ప్రకారం వ్యవహరిస్తామని ఆయన సమాధానమిచ్చారు. ఓటు రాజ్యాంగం కల్పించిన హక్కు అని, అందరూ వినియోగించుకోవాలని సెక్షన్ 123 చెబుతుందని పేర్కొన్నారు. ఇదిలా ఉండగా.. ఎమ్మెల్సీ ఎన్నికల్లో పాల్గొనవద్దంటూ బీఆర్ఎస్ తన కార్పొరేటర్లకు ఆదేశాలు జారీ చేయడంపై చర్యలు తీసుకోవాలని కేంద్ర ఎన్నికల సంఘానికి ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ ఫిర్యాదు చేసింది. ఈ మేరకు ఎఫ్‌జీజీ అధ్యక్షుడు ఎం.పద్మనాభరెడ్డి మంగళవారం ఈసీ కార్యాలయానికి లేఖ రాశారు.

కట్టుబడి ఉంటారా? కట్టు దాటుతారా?

హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నిక ఓటింగ్‌లో బీఆర్ఎస్ కార్పొరేటర్లు, ఎక్స్ అఫీషియో సభ్యులు పాల్గొనవద్దంటూ ఆ పార్టీ అధిష్ఠానం ఆదేశించిన నేపథ్యంలో పరిణామాలు ఆసక్తికరంగా మారాయి. ఈ ఎమ్మెల్సీ స్థానం పరిధిలోని మొత్తం 112 ఓట్లకుగాను ఎంఐఎంకు 50, బీజేపీకి 24, బీఆర్ఎసకు 24, కాంగ్రెసకు 14 మంది ఓటర్లు ఉన్నారు. అయితే పోటీకి దూరంగా ఉన్న కాంగ్రెస్ తమ ఓటర్ల విషయంలో ఇప్పటికీ అధికారికంగా ఎలాంటి ప్రకటన చేయలేదు. బరిలో ఎంఐఎం, బీజేపీ మాత్రమే ఉండగా.. గెలుపు కోసం రెండు పార్టీలూ విశ్వ ప్రయత్నాలు చేస్తున్నాయి. ఓటర్ల బలం ఎక్కువగా ఉన్నా.. తమ ప్రజాప్రతినిధులు కట్టు తప్పకుండా ఎంఐఎం కట్టడి చేస్తోంది. మరోవైపు ఇతర పార్టీల ప్రజాప్రతినిధులను మచ్చిక చేసుకునేందుకు బీజేపీ పావులు కదుపుతోంది. ఇందులో భాగంగా పలు ఆఫర్లు ఇస్తున్నట్టు తెలిసింది. వచ్చే ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం కల్పిస్తామని కొందరు బీఆర్ఎస్ ఓటర్లకు హామీ ఇస్తున్నట్టు సమాచారం. దీంతో వారు పార్టీ నిర్ణయానికి కట్టుబడి ఓటింగ్‌కు దూరంగా ఉంటారా? లేదా? అన్నది ఆసక్తికరంగా మారింది. ఇక కాంగ్రెసకు సంబంధించి హైదరాబాద్ జిల్లా మంత్రి పొన్నం ప్రభాకర్ బుధవారం ఉదయం ఆ పార్టీ ఓట్లతో సమావేశమై నిర్ణయం తీసుకోనున్నట్లు తెలిసింది. అయితే ఓటింగ్‌లో పాల్గొనే అవకాశం ఎక్కువగా ఉందని ఓ ప్రజాప్రతినిధి తెలిపారు.

# తాగునీటి సమస్య తలెత్తకుండా బోరు బావులు మంజూరు.

### మార్కెట్ కమిటీ చైర్మన్ మంతూరి సుధాకర్ రెడ్డి.

సంగారెడ్డి/అందోల్/ఏప్రిల్ 22 అక్షరం న్యూస్ : -
మునిపల్లి మండలంలోని మల్లికార్జునపల్లి గ్రామం లో వేసవి కాలంలో తాగు నీటి సమస్య తలెత్తకుండా ఉండాలని రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ మంత్రివర్యులు దామోదర రాజనరసింహ బోరు మంజూరు చేయించినట్లుగా, ఇందుకు మంత్రికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపినట్లుగా కాంగ్రెస్ నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం రాయికోడు మరియు మునిపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ మంతూరి సుధాకర్ రెడ్డి బోర్ బావి యొక్క భూమిపూజ నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో మల్లికార్జునపల్లి మాజీ ఉపసర్పంచ్ గడీల విఠల్ రెడ్డి డైరెక్టర్ మహేష్ కురుమ మాజీ ఎంపీటీసీ యాదయ్య మునిపల్లి మండల సీనియర్ నాయకులు రేగోటి నరేష్ ,మల్లికార్జున్, శ్రీనివాస్ బస్వరాజ్, కృష్ణ, విష్ణు, డి. ఖలీంపాషా కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా వారియర్ మరియు మల్లికార్జునపల్లి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# ఉగ్రమూకలను వదిలిపెట్టం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 22: పహల్గామ్‌లో ఉగ్రదాడిని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ప్రధాని మోదీ, అమెరికా అధ్యక్షుడు ట్రంప్, పలు రాష్ట్రాల ముఖ్యమంత్రులు, కేంద్ర మంత్రులు, వివిధ పార్టీల నాయకులు తీవ్రంగా ఖండించారు. అమాయకులైన పౌరులు, పర్యాటకులపై ఉగ్రవాదుల దాడి అత్యంత హేయమని 'ఎక్స్' వేదికగా ఆగ్రహం వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. గాయపడినవారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. 'పహల్గాం ఉగ్రదాడి దిగ్భ్రాంతికరం. ఇదొక క్రూరమైన, అమానవీయ చర్య. అమాయక పౌరులను లక్ష్యంగా చేసుకోవడం భయానకం. ఇది క్షమించరానిది. బాధిత కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నా. గాయపడినవారు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నాన'ని రాష్ట్రపతి పేర్కొన్నారు. అత్యంత హేయమైన ఉగ్రదాడి వెనుక ఉన్నవారిని చట్టం ముందుకు తీసుకొస్తామని, వారిని వదిలిపెట్టబోమని ప్రధాని స్పష్టం చేశారు.

ఉగ్రమూకల దుష్ట ఎజెండా ఎప్పటికీ విజయవంతం కాదని, ఉగ్రవాదంపై పోరాడాలనే తమ సంకల్పం మరింతగా బలపడుతుందని పేర్కొన్నారు. రెండు రోజుల పర్యటనకు సౌదీ అరేబియా వెళ్లిన ప్రధాని.. ఉగ్రదాడి ఘటన నేపథ్యంలో పర్యటనను కుదించుకున్నట్లు అధికార వర్గాలు తెలిపాయి. మంగళవారం రాత్రి సౌదీ ప్రభుత్వ అధికారిక విందులోనూ మోదీ పాల్గొనలేదు. బుధవారం ఆయన భారత్‌కు తిరిగి రావాల్సి ఉండగా.. మంగళవారం రాత్రే బయల్దేరుతున్నట్లు తెలిపారు. అమాయకుల ప్రాణాలను బలిగొన్న ఉగ్రవాదులు కఠిన పరిణామాలను ఎదుర్కోవాల్సి ఉంటుందని కేంద్ర హోం మంత్రి అమిత్ షా హెచ్చరించారు. పహల్గాం ఉగ్రదాడి మానవత్వానికి మచ్చ అని, ఉగ్రవాదంపై పోరులో దేశమంతా ఏకతాటిపై నిలుస్తుందని కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే పేర్కొన్నారు. ఇకనైనా ప్రభుత్వం జమ్మూ కశ్మీర్‌లో సాధారణ పరిస్థితులు నెలకొన్నాయంటూ డొల్ల ప్రకటనలను కట్టిపెట్టి, బాధ్యత తీసుకోవాలని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ సూచించారు. ఇలాంటి దారుణాలు మళ్లీ జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలని కాంగ్రెస్ డిమాండ్ చేసింది. పహల్గాం ఉగ్రదాడి వార్త కలచివేస్తోందని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ పేర్కొన్నారు. ఉగ్రవాదంపై పోరులో భారత్‌కు మద్దతుగా నిలుస్తామని ట్రంప్‌తో పాటు ఇజ్రాయెల్, అర్జెంటినా దేశాలు కూడా తెలిపాయి.

కఠినంగా వ్యవహరించాలి: రేవంత్

పహల్గాం ఉగ్రదాడిపై సీఎం రేవంత్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఉగ్రవాదుల దుశ్చర్యను ఖండించారు. ఇలాంటి దొంగదెబ్బలతో భారతీయుల ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీయలేరని పేర్కొన్నారు. ఉగ్రమూకల విషయంలో అత్యంత కఠినంగా వ్యవహరించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఉగ్రదాడి పాశవిక చర్య అని, దోషులను వదలిపెట్టే ప్రసక్తే లేదని కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు జీ కిషన్‌రెడ్డి తెలిపారు. ఉగ్రవాదులది పిరికిపంద చర్య అని, దాడికి పాల్పడినవారు తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని కేంద్ర మంత్రి బండి సంజయ్ స్పష్టం చేశారు. పహల్గాంలో పర్యాటకులను ఉగ్రవాదులు కాల్చిచంపడం అమానవీయ చర్య అని మాజీ సీఎం కేసీఆర్ పేర్కొన్నారు. బీజేపీ ఎంపీలు డీకే అరుణ, ఈటల రాజేందర్, కె.లక్ష్మణ్, బీఆర్ఎస్ నేత తన్నీరు హరీశ్‌రావు ఉగ్రదాడిని ఖండించారు.

## ఉగ్ర వాదుల దాడిలో 27 మంది మృతి

ఈ దుర్ఘటన కేవలం ఒక ప్రాంతాన్ని మాత్రమే కాదు, యావత్ దేశాన్ని దిగ్భ్రాంతికి గురిచేసింది. పర్యాటకంపై ఆధారపడి జీవిస్తున్న ఎన్నో కుటుంబాలు ఒక్కసారిగా దిక్కుతోచని స్థితికి చేరుకున్నాయి.

అందమైన లోయ రక్తంతో తడిసి ముద్దవడం, శాంతిని కోరుకున్న వారి ప్రాణాలు ఉగ్రవాదుల చేతుల్లో అంతమవ్వడం మానవత్వానికే కళంకంగా నిలిచింది.ఈ దాడి మన భద్రతా వ్యవస్థలోని లోపాలను ఎత్తిచూపుతోంది. పర్యాటక ప్రాంతాల్లో భద్రతను మరింత కట్టుదిట్టం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఉగ్రవాదుల యొక్క ఈ పిరికి చర్య వారి దుర్మార్గపు ఆలోచనలకు నిదర్శనం. అమాయక ప్రజలను లక్ష్యంగా చేసుకుని భీభత్సం సృష్టించడం వారి పిరికితనానికి నిదర్శనం.భారత ప్రభుత్వం ఈ దాడిని తీవ్రంగా పరిగణించి, బాధ్యులైన ఉగ్రవాదులను గుర్తించి కఠినంగా శిక్షించాలి.

అంతేకాకుండా, కాశ్మీర్ లోయలో శాంతిని నెలకొల్పడానికి మరింత దృఢమైన చర్యలు చేపట్టాలి. అమాయక పర్యాటకుల ప్రాణాలు పోవడానికి కారణమైన ఉగ్రవాదులపై ప్రతీకారం తీర్చుకోవడమే వారికి మనం అర్పించే నిజమైన నివాళి. ఈ దుఃఖ సమయంలో మృతుల కుటుంబాలకు మనమందరం అండగా నిలబడాలి. పహల్గామ్‌లో చిందిన ఆ రక్తపు మరకలు ఎప్పటికీ మానని గాయాలై మనల్ని వెంటాడుతూనే ఉంటాయి.

ఈ ఘటనపై ప్రధాని మోదీ స్పందించారు.ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పహల్గామ్‌లో జరిగిన ఉగ్రవాద దాడిని తీవ్రంగా ఖండించారు. ఈ దాడిని అత్యంత హేయమైన చర్యగా అభివర్ణించారు. అమాయక పర్యాటకులను లక్ష్యంగా చేసుకుని ఉగ్రవాదులు జరిపిన ఈ దాడి మానవత్వానికే మాయని మచ్చ అని ఆయన అన్నారు.అమాయక ప్రజల ప్రాణాలను బలిగొనే ఉగ్రవాద చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని ఆయన స్పష్టం చేశారు.

## ఆర్టీసీలో సమ్మెకు సై.

హైదరాబాద్, ఏప్రిల్ 22: ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడంతోపాటు ఇతర సమస్యల పరిష్కారం కోసం పోరాటానికి సంపూర్ణ మద్దతు ఇస్తామని పలు కార్మిక సంఘాలు ప్రకటించాయి. మే 7 నుంచి సమ్మె చేపట్టాలని నిర్ణయించిన నేపథ్యంలో.. సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఆర్టీసీ కార్మిక సంఘాల జేఏసీ సమావేశం నిర్వహించింది. ఇందులో పలు కార్మిక సంఘాల నాయకులు పాల్గొని.. సమస్యల పరిష్కారం కోసం సమ్మెకు మద్దతు ఇస్తున్నట్టు తెలిపారు. ఈ సందర్భంగా ఆర్టీసీ జేఏసీ చైర్మన్ ఈదురు వెంకన్న మాట్లాడారు. ఆర్టీసీ యూనియన్ల మధ్య భేదాభిప్రాయాలను, భేషజాలను విడనాడాలని కోరారు. కాగా, సమ్మె అనివార్యమైతే దానికి మద్దతుగా నిలుస్తామని స్టాఫ్ వర్కర్స్ ఫెడరేషన్ (ఎస్‌డబ్ల్యూఎఫ్–సీఐటీయూ) ప్రధాన కార్యదర్శి వీఎస్ రావు తెలిపారు. ఇక అన్ని సంఘాలు సమ్మెలో పాల్గొనేందుకు ముందుకొస్తే తాము మద్దతిస్తామని స్టాఫ్ వర్కర్స్ యూనియన్ (ఎస్‌డబ్ల్యూయూ) ప్రధాన కార్యదర్శి కె.రాజిరెడ్డి తెలిపారు.


## పెరిగిన ఉష్ణోగ్రతలు

ఉదయం 11గంటల నుండి సాయంత్రం వరకు జనం ఇండ్ల నుండి బయటకు రావొద్దని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. జిల్లా కేంద్రాలతో పాటు మండల కేంద్రాల్లో సైతం రహదారులన్నీ జనంలేక బోసిపోయాయి. శీతల పానీయాల దుకాణాలతో పాటు కొబ్బరి బొండాల బండ్ల వద్ద కిక్కిరిసిన వాతావరణం కనబడుతుంది. ఏసీలు, రిఫ్రిజిరేటర్ల గిరాకీ అమాంతంగా పెరిగిపోయినట్లు వ్యాపారులు పేర్కొంటున్నారు.



## జిల్లాలో విస్తృతంగా పర్యటించిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి, డా.బి.కళావతి బాయి..







ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 22 (అక్షరంన్యూస్)

మంగళవారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.బి.కళావతి బాయి జిల్లా క్షయ వ్యాధి నివారణ కేంద్రం, జిల్లా ప్రధాన ఆసుపత్రి, శ్రీ చైతన్య కళాశాల (ఎస్ .సి.ఐ.టి. పొన్నెకల్ ), ఆరోగ్య ఉప కేంద్రం, గొల్లగూడెం లను క్షేత్రస్థాయిలో వైద్య ఆరోగ్య సేవల పర్యవేక్షణలో భాగంగా పర్యటించారు. డి.ఎం. హెచ్. ఓ. తో పాటు జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డా.చందునాయక్ కార్యక్రమాల్ని పర్యవేక్షణ చేశారు. జిల్లాలో మిషన్ ఇంద్రధనుస్సు కార్యక్రమంలో డ్రాప్ అవుట్, లెఫ్ట్ అవుట్ పిల్లలకు వ్యాధినిరోధక టీకాలు వేసే కార్యక్రమంలో భాగంగా ఆసుపత్రిలో పిల్లలు కు టీకాలు వేస్తున్న పిల్లలను పరిశీలించారు. ప్రభుత్వ టి.బి. ఆసుపత్రిని సంధర్శించి ఓ.పి.సేవలు, లాబోరేటరీ సేవలు, పేషంట్ల రిజిస్టర్ చెక్ చేశారు. ఇన్ పేషంట్లను కలిసి వారి ఆరోగ్యపరిస్థితిని పరీక్షించారు. డాక్టర్లు చెప్పిన ప్రకారం మందులు జాగ్రత్తగా వాడాలని,
ఈ మందులతో టి.బి. పూర్తిగా తగ్గిపోతుందని, మంచి పోషకాహారం తీసుకోవాలని, నిరాశ నిస్పృహ చెందకుండా మానసికంగా ప్రశాంతంగా ఉండాలని, కోలుకొని ఇంటికి వెళ్లాక మద్యం, స్మోకింగ్ మొదలైన చెడు అలవాట్లకు
దూరంగా ఉండాలని పేషంట్లలకు తెలిపారు. టి.బి.నియంత్రణ కేంద్రంలో పేషంట్లకు అందిస్తున్న సేవలు, సిబ్బంది వివరాలు జిల్లా క్షయవ్యాధి నియంత్రణ అధికారి డా. వరికూటి సుబ్బారావు ను అడిగి తెలుసుకున్నారు. టి.బి. సూపర్వైజర్లు అవుట్ పేషంట్ల ఇంటికి వెళ్లి మందులు (డోస్) క్రమం తప్పకుండా సరిగ్గా వాడుతున్నారా? లేదా? పరిశీలించాలని, వారు సరైన ఆహారం తీసుకునేలా ప్రోత్సాహించాలని, వారికి హెల్త్ ఎడుకేషన్ చేయాలనీ, టి.బి.పేషంట్లకు ప్రభుత్వం అందిస్తున్న పోషణ పారితోషికం సరిగ్గా అందుతున్నాయా, లేవా విషయాలు పరిశీలించాలని తెలిపారు. ప్రధాన ఆసుపత్రి ప్రాంగణంలో వున్నా తెలంగాణ డయాగ్నోస్టిక్ హబ్ ను, పి.పి.యూనిట్ లను ఆకస్మికంగా పర్యవేక్షించారు.మెడికల్ సూపరింటెండ్ డా.ఎల్.కిరణ్, పాతలాజిస్ట్ డా.సందీప్ లతో కలిసి రికార్డులు, రిజిస్టర్లు పరిశీలించారు. శ్రీ చైతన్య ఇన్ఫర్మేషన్ అండ్ టెక్నోలోజి ఇంజనీరింగ్ కళాశాలలో జరగబోయే కళాశాల ఫెస్ట్ కు సన్నద్ధంగా ఈరోజు కళాశాల విద్యార్థులచే రక్తదాన శిబిరం ఏర్పాటు చేయగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. బి. కళావతి బాయి ముఖ్య అతిథిగా పాల్గొని రక్తదాన శిబిరాన్ని ప్రారంభించగా, దాదాపు 61 మంది విద్యార్థులు రక్తదానం చేయగా 61 యూనిట్ల రక్తాన్ని సేకరించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎస్.మురళి కృష్ణ, డా.వి.సుదర్శన్, కో-ఆర్డినేటర్ ఎం. శ్రీకుమార్, కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. గొల్ల గూడెం లోని అంగన్వాడీ కేంద్రంలో ఏర్పాటు చేసిన కంటి స్క్రీనింగ్ పరీక్షలను జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.బి.కళావతి బాయి సందర్శించారు. ఆర్.బి.ఎస్.కే. టీం డాక్టర్ రాంకృష్ణ ఆధ్వర్యంలో ఆప్తాల్మిక్ ఆఫీసర్ అబ్దుల్ అలీం దాదాపు 30 మంది ఐదు సంవత్సరాల లోపు పిల్లలకు కంటి స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించగా మెంటల్లీ రిటార్డెడ్ సమస్య వున్న ఒక్కరికి రేపు ప్రధాన ఆసుపత్రికి తీసుకెళ్లి చూపిస్తారని తెలిపారు.

# పారదర్శకంగా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక

**రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌరసంబంధాల, గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి**

**ఏప్రిల్ 30 లోపు ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల ఫీల్డ్ వెరిఫికేషన్ పూర్తి చేయాలి..**

**ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ప్రతి దశలో లబ్ధిదారులకు సహకారం అందించాలి..**

**భూ భారతి చట్టం ద్వారా ప్రజల భూ సమస్యల పరిష్కారానికి కృషి...**

**ఎల్.ఆర్.ఎస్. క్రమబద్ధీకరణ ఫీజులో 25% రాయితీ గడువు పొడిగింపు ఉండదు..**

**ఇందిరమ్మ ఇళ్లు, భూ భారతి, ఎల్.ఆర్.ఎస్. పై కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రి పొంగులేటి**







ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 22 (అక్షరంన్యూస్)

పేదల సొంతింటి కల నిజం చేసే దిశగా ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకం మొదటి విడత లబ్ధిదారుల ఎంపికను అధికారులు పారదర్శకంగా పూర్తి చేయాలని
రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌరసంబంధాల, గృహ నిర్మాణ శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు.మంగళవారం మంత్రి, హైదరాబాద్ సచివాలయం నుంచి రాష్ట్ర సీఎస్ శాంతి కుమారి, పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి దాన కిషోర్, హౌసింగ్ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ గౌతమ్ లతో కలిసి ఇందిరమ్మ ఇళ్లు, భూ భారతి పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఖమ్మం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, అదనపు కలెక్టర్లు డా. పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డిలతో కలిసి ఇట్టి వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా లిమంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ,లి పేదవాడు సొంత ఇండ్లు నిర్మించుకునేందుకు ప్రజా ప్రభుత్వం ఐదు లక్షల రూపాయలను ఉచితంగా సబ్సిడీ కింద అందిస్తుందని, దేశంలో మరే రాష్ట్రంలో ఇంత పెద్దన సాయం అందడం లేదని, మిగిలిన రాష్ట్రాల్లో లక్షన్నర నుంచి 3 లక్షల వరకు ప్రభుత్వాలు సహాయం చేస్తుంటే మన తెలంగాణ ప్రభుత్వం ప్రతి ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలను అందిస్తుందని తెలిపారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి మొదటి విడత లో 3 వేల 500 ఇండ్లను ప్రభుత్వం మంజూరు చేస్తుందని, ఇందిరమ్మ ఇండ్ల పనుల పురోగతి పర్యవేక్షించేందుకు నియోజకవర్గానికి ఒక ప్రత్యేక అధికారిని నియమించాలని అన్నారు. మనకు వచ్చిన ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తులు, జనాభా ఆధారంగా గ్రామాలకు, మున్సిపల్ వార్డులకు ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపు పూర్తి చేయాలని అన్నారు. గ్రామాలు, మున్సిపల్ వార్డులో ఉన్న ఇందిరమ్మ కమిటీల ద్వారా ఇందిరమ్మ ఇండ్లకు అర్హుల జాబితా ఎంపిక చేయాలని, ఇందిరమ్మ కమిటీ ఆమోదించిన ప్రతి 200 ఇండ్లకు ఒక ప్రత్యేక అధికారిని నియమించి ఏప్రిల్ 30 లోపు మరో సారి ఫీల్డ్ వెరిఫికేషన్ పూర్తి చేయాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక పూర్తి నాణ్యతతో పారదర్శకంగా జరగాలని, ఇందిరమ్మ కమిటీలు అందించిన జాబితాలో ఎవరైనా అనర్హులు ఉంటే మంజూరు చేసే జాబితా నుంచి తొలగించాలని అన్నారు.ప్రతి మండలంలో ఎంపిక చేసిన పైలెట్ గ్రామంలో మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్లలో బేస్మెంట్ లెవల్ పూర్తి చేసుకున్న వారికి మొదటి విడత కింద లక్ష రూపాయలను ఇటీవలే విడుదల చేశామని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లు పెద్ద సంఖ్యలో గ్రౌండ్ అవుతున్న నేపథ్యంలో ఎక్కడ సామాగ్రి ధరలు అనుభవంగా పెరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, వ్యాపారులు ఎక్కడ కృత్రిమ కొరత సృష్టించకుండా చూడాలని మంత్రి తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఇసుక కొరత రాకుండా చూడాలని, బలహీన వర్గాల ఇంటి నిర్మాణానికి ఉచితంగా సరఫరా చేయాలని ప్రభుత్వ మార్గదర్శకాలు ఉన్నందున, ప్రతి మండల కేంద్రంలో ఇసుక అందుబాటులో పెట్టాలని మంత్రి తెలిపారు. మండలంలో నిర్మించిన మోడెల్ ఇండ్లు నమూనాలను లబ్ధిదారులకు చూపించాలని మంత్రి అధికారులకు సూచించారు. పేదలకు ఇంటి నిర్మాణంలో ప్రతి దశ లోను అధికారులు సహాయం అందించాలని మంత్రి అన్నారు.వర్షాకాలం ప్రారంభం కంటే ముందే ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పూర్తి చేసి నిర్మాణ పనులు ప్రారంభించాలని అన్నారు. 5 లక్షల రూపాయల వరకు సబ్సిడీ ఇస్తున్నందున అత్యంత నిరు పేదలకు మొదటి విడతలో ఎంపిక చేయాలని అన్నారు. సివిల్ ఇంజనీరింగ్ లో అత్యుత్తమ మార్కులు వచ్చిన యువకులను తాత్కాలిక ప్రాతిపదికన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం ఇంజనీర్లుగా నియమిస్తున్నామని, వీరికి అవసరమైన శిక్షణ అందించి త్వరలోనే మండలాలకు కేటాయిస్తామని మంత్రి తెలిపారు.ప్రతి మండలంలో జరిగే ఇందిరమ్మ ఇండ్ల పురోగతి వివరాలను ఎప్పటికప్పుడు ప్రభుత్వానికి తెలియజేస్తూ సదరు లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల సహాయం త్వరగా అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పట్టణాలలో స్లం ఏరియాలో జి3 మోడల్ లో పేదలకు ఇందిరమ్మ ఇండ్లు కట్టించేందుకు వీలుగా లబ్ధిదారులు ముందుకు వస్తే రాబోయే విడతలలో చేపట్టేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని మంత్రి సూచించారు. భూ భారతి చట్టం మన రాష్ట్రంలో పైలెట్ ప్రాజెక్టు క్రింద 4 మండలాలలో ముందస్తుగా అమలు చేస్తున్నామని, రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మండలాలలో ఈ చట్టంపై రైతులకు అవగాహన కార్యక్రమాలను పకడ్బందీగా నిర్వహించాలని మంత్రి సూచించారు. 4 మండలాలో రెవెన్యూ సదస్సులు పూర్తిచేసుకున్న తర్వాత అందులో నుంచి వచ్చిన అనుభవాలను దృష్టిలో ఉంచుకొని ప్రతి జిల్లాలో ఒక మండలం నుంచి తహసిల్దార్, డిప్యూటీ తహసిల్దార్ వర్క్ షాప్ నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ప్రతి జిల్లాకు అవసరమైన సర్వే సామాగ్రి అందించడం జరుగుతుందని అన్నారు. భూ భారతి చట్టాన్ని క్షేత్రస్థాయిలో తూచ తప్పకుండా అమలు చేయాల్సిన బాధ్యత కలెక్టర్లు, జిల్లా స్థాయి ఉన్నతాధికారుల పై అధికంగా ఉంటుందని అన్నారు. ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల క్రమబద్ధీకరణ ప్రజలకు భారం కాకుండా 25% రాయితీని అందించామని, దీనినే ముఖ్యమంత్రి ఏప్రిల్ నెలాఖరు వరకు పొడిగించామని అన్నారు. మరోసారి ఎల్.ఆర్.ఎస్ 25% రాయితీ గడువు పొడిగింపు మరొక్కసారి ఉండదని ఈ అంశాన్ని ప్రజలకు విస్తృతంగా తీసుకుని వెళ్లి, ఆమోదం పొందిన దరఖాస్తుల ఫీజులు వసూలు చేసి క్రమబద్ధీకరణ ప్రక్రియ పూర్తి చేయాలని మంత్రి సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, భూ భారతి- కొత్త ఆర్ఓఆర్ చట్టంపై ఇప్పటివరకు 6 మండలాల్లో అవగాహన సదస్సులు చేపట్టినట్లు తెలిపారు. పైలట్ ప్రాజెక్ట్ క్రింద ఎంపికయిన నేలకొండపల్లి మండలంలో 32 గ్రామాలకు గాను ఇప్పటి వరకు 11 గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు చేపట్టి, 1079 దరఖాస్తులు వివిధ భూ సమస్యలపై స్వీకరించినట్లు తెలిపారు. ఇందులో మేజర్ గా సాదా బైనామాల దరఖాస్తులు 508 ఉన్నట్లు కలెక్టర్ అన్నారు. జిల్లాలో 10 నుండి 15 శాతం మిస్ మ్యాచ్ సర్వే నెంబర్లు ఉన్నట్లు, సర్వే చేపడితే సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. ఈ సమావేశంలో ఆర్డీవోలు నర్సింహారావు, రాజేందర్, పిడి హౌజింగ్ బి. శ్రీనివాస్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పాడి పశువుల యూనిట్ల గ్రౌండింగ్ కు చర్యలు

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**సదరం క్యాంపు ల నిర్వహణ చేపట్టాలి..**

**వితంతు పెన్షన్ల పై చర్యలు వెంటనే చేపట్టాలి..**

**ఇందిర మహిళా డెయిరీపై, సదరం క్యాంపులు, వితంతు పెన్షన్ల పై అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్..**

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 22 (అక్షరంన్యూస్)

పాడి పశువుల యూనిట్ల గ్రౌండింగ్ కు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో ఇందిర మహిళా డెయిరీ, సదరం క్యాంపు ల నిర్వహణ, వితంతు పెన్షనులపై జిల్లా కలెక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తో కలిసి అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూలి ఇందిరా మహిళా డైరీ స్థాపన, పాడి పశువుల యూనిట్లకు లబ్ధిదారుల ఎంపిక పూర్తి అయినందున, పాడి పశువుల యూనిట్ల గ్రౌండింగ్ కు అధికారులు పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పాల దిగుబడి ఎక్కువగా ఇచ్చే గేదెలను ఎంపికచేయాలన్నారు. యూనిట్లను అధికారులు తనిఖీలు చేస్తూండాలన్నారు. వెటర్నరీ డాక్టర్ సేవలు ఇందిరమ్మ డెయిరీ కి అందించడానికి చర్యలు తీసుకోవాలన్నారు. పశుగ్రాసం కు చర్యలు చేపట్టాలన్నారు. యూనిట్లు ఒక్కటి డైవర్ట్ కాకుండా పటిష్ట తీసుకోవాలన్నారు. మండల కేంద్రాలలో బి.ఎం.యూ.ల ఏర్పాటుకు సంబంధించి ప్రక్రియ పూర్తి చేయాలని అన్నారు.కంటెయినర్ స్థలంలో కాంపౌండ్ వాల్ నిర్మాణ పనులు చేపట్టాలన్నారు. దివ్యా%శీ%గుల ధ్రువీకరణ నిమిత్తం చేపట్టే సదరం క్యాంపులు రెగ్యులర్ గా చేపట్టాలన్నారు. సదరం క్యాంపుల వద్ద సౌకర్యాల కల్పన చేయాలని కలెక్టర్ తెలిపారు. వితంతు పెన్షన్ల విషయమై దరఖాస్తు అందగానే చర్యలు చేపట్టాలన్నారు.ఈ సమావేశంలో జెడ్పి సిఇఓ దీక్షా రైనా, డిఆర్డీవో సన్యాసయ్య, ట్రైబల్ వెల్ఫేర్ ఉప సంచాలకులు ఎన్. విజయలక్ష్మి, జిల్లా బీసీ సంక్షేమ అధికారిణి జి. జ్యోతి, కల్లూరు ఆర్డీవో రాజేందర్, ఎల్డిఎం శ్రీనివాస రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారిణి ఆశాలత, ఇంచార్జ్ ఎస్సి కార్పొరేషన్ ఇడి నవీన్ బాబు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## స్టార్ ఐకానిక్ అవార్డు కు ఎంపికైన ఓదెల వాస్తవీడు



ఓదెల/పెద్దపల్లి ఏప్రిల్ 22(అక్షరం న్యూస్)

స్టార్ ఐకాన్ అవార్డుకు ఎంపికైన ఓదెల గ్రామానికి చెందిన చిత్రకారుడు కవి బ్రాహ్మణుల పల్లి రవీంద్ర చారిసంస్థ సీఈవో వ్యవస్థాపకులు దుర్గాప్రసాద్ తెలిపారుసాహిత్యం సముద్రం లాంటిది సాహిత్య కార్యక్రమాలలో చుర్గా పాల్గొని ప్రముఖుల చేతుల మీదుగా అవార్డ్స్, రివార్డ్స్ సన్మాన సత్కారాలు అందుకున్నందుకు బెస్ట్ రైటర్ గా పెద్దపెల్లి జిల్లా ఓదెల మండల కేంద్రాని కి చెందిన చిత్రకారులు యువకవి గవర్నర్ అవార్డు గ్రహీత బ్రాహ్మండ్ల పల్లి రవీంద్రా చారి నీ సాహిత్యంలో ఎంపిక చేశారు జగదాంబ సారీస్ ఆధ్వర్యంలో స్టార్ ఐకానిక్ అవార్డు సీజన్ 2 ఏప్రిల్ 27 ఆదివారం కొత్తపేట సురభి లైట్ హైదరాబాదులో స్టార్ ఐకాన్ అవార్డు ఇవ్వనున్నట్లు సంస్థ సీఈఓ వ్యవస్థాపకులు దుర్గాప్రసాద్ తెలిపారు. కేటగిరిల వారీగా ఫిలిం ఇండస్ట్రీస్, మోడలింగ్, బ్యూటీ, సామాజిక సేవ, స్పోర్ట్స్, సాహిత్యం, గార్మెంట్స్, తదితర కేటగిర్లవారీగా అవార్డ్స్ అందించనున్నారు ఈ అవార్డులను 50 మందికి పైగా ఎంపిక చేసినట్లు తెలిపారు. మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్, మాజీ ఎంపిటిసి బోడకుంట లక్ష్మీ చిన్న స్వామి రవీంద్ర చారి కి శుభాకాంక్షలు తెలిపారు.

## కస్తూర్బా పాఠశాలలో అదనపు తరగతి గదులకి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే



చొప్పదండి/ కరీంనగర్,ఏప్రిల్ 22 (అక్షరం న్యూస్)

చొప్పదండి మండలంలోని రుక్మాపూర్ కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో 3 కోట్లఇరవై అయిదు లక్షల రూపాయలుతో అదనపు తరగతి గదుల, ప్రయోగశాలల నిర్మాణానికి చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్య శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో తెలంగాణ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత విద్యా రంగానికి అత్యధిక ప్రాధాన్యత కల్పించడం జరిగిందన్నారు. స్వయాన ముఖ్యమంత్రే విద్యాశాఖను పర్యవేక్షిస్తుండటంతో ప్రతీ పాఠశాలలో కావలసిన మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయడంతో పాటు వాటిని సర్వాంగ సుందరంగా తీర్చి దిద్దామన్నారు. దేశంలోనే తెలంగాణ రాష్ట్రంలో విద్యా రంగానికి అత్యధిక నిధులు కేటాయిస్తూ, పిల్లలకు కడుపు నిండా భోజనం అందించాలని డైట్ ఛార్జీలు పెంచిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, అధికారులు, కేజీబీవీ పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రుక్మాపూర్ సైనిక్ పాఠశాలలో విద్యార్థుల కొరకు బాక్స్ టేలిఫోన్స్ ఏర్పాటు

**-ప్రాజెక్ట్ మిత్ర లో భాగంగా ఏర్పాటు**



చొప్పదండి /కరీంనగర్, ఏప్రిల్ 22 (అక్షరం న్యూస్)

తెలంగాణ ప్రభుత్వం నూతనంగా ప్రాజెక్ట్ మిత్ర పేరుతో రెసిడెన్సీ యల్ పాఠశాలలలో విద్యార్థులు తమ తల్లిదండ్రులతో మాట్లాడేందుకు బాక్స్ టెలిఫోన్లు ఏర్పాటు చేసేందుకు నిర్ణయం తీసుకున్నారు. ఇందులో భాగంగా నేడు సాంఘిక సంక్షేమ గురుకుల సైనిక్ పాఠశాల, రుక్మాపూర్ నందు బాక్స్ టెలిఫోన్లు సంస్థాపించారు. ఈ ఫోన్లు ఏఐ(ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్ ) ఆధారంగా పనిచేస్తాయని టెక్నీషియన్స్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ కర్నల్ కే.సీ రావ్, ప్రిన్సిపాల్ జి. కాళహస్తి, సీనియర్ వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్, జూనియర్ వైస్ ప్రిన్సిపాల్ ప్రమోద్ రాజు, సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.

## మల్లికార్జున ఆలయానికి నిధులు ఇవ్వాలని మంత్రికి వినతి పత్రం



ఓదెల/ పెద్దపల్లి ఏప్రిల్ 22(అక్షరం న్యూస్)

ఓదెల మల్లికార్జున స్వామి ఆలయానికి నిధులు మంజూరు చేసి అభివృద్ధికి సహకరించాలని
మంత్రి కొండా సురేఖ ను ఎమ్మెల్యే విజయరమణ రావు అంబేద్కర్ సచివాలయంలోని తెలంగాణ రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ కలిసి వినతి పత్రం ఇచ్చిన ఓదెల ఒగ్గు పూజారులు
ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ రమణారావు మాట్లాడుతూ
పెద్దపల్లి నియోజకవర్గంలోని ప్రసిద్ధి గాంచిన శ్రీ. ఓదెల మల్లిఖార్జున స్వామి దేవాలయ అభివృద్ధి గురించి మరియు ఆలయంలో నిత్యం పూజలు నిర్వహించే ఒగ్గు పూజారుల సమస్యల పరిష్కారానికి అలాగే నియోజకవర్గంలోని పలు దేవాలయాల అభివృద్ధి సహకరించి తగినన్ని నిధులు ఇవ్వాలని వినతిపత్రం ఇవ్వడం జరిగిందని సమస్యపై స్పందించిన మంత్రి తప్పకుండా ఆలయ అభివృద్ధికి నా వంతు కృషి చేస్తానని మాట ఇవ్వడం జరిగిందని ఎమ్మెల్యే పేర్కొన్నారు

## ఈ నెల 27న తెలంగాణ మోడల్ స్కూల్ ప్రవేశ పరీక్షలు...

**జిల్లా విద్యాశాఖాధికారి సోమశేఖర శర్మ**

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 22 (అక్షరంన్యూస్)

తెలంగాణ మోడల్ స్కూల్ ప్రవేశ పరీక్షలు
ఈ నెల 27 న (ఆదివారం)నాడు 6వ తరగతి విద్యార్థులకు ఉదయం 10.00 గంటల నుండి మధ్యాహ్నం 12.00 గంటల వరకు, 7వ, 10వ తరగతి విద్యార్థులకు మధ్యాహ్నం 2.00 గంటల నుండి సాయంత్రం 4.00 గంటల వరకు నిర్వహించబడతాయని జిల్లా విద్యాశాఖాధికారి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు చేశామన్నారు. పరీక్షా పత్రాల లీకేజీ వదంతులు నమ్మవద్దని, వదంతులు దృష్టికి వస్తే వెంటనే, జిల్లా కలెక్టర్, పోలీస్ కమీషనర్, జిల్లా విద్యాశాఖాధికారి కి తెలియజేయాలని తెలిపారు. పరీక్షా హాల్లోకి సెల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ వస్తువులు అనుమతించబడవని జిల్లా విద్యాశాఖాధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**కలెక్టర్ గా నేను రైతుల పక్షం.. అన్నదాతకు నష్టం కల్గితే సహించేది లేదు..**

**మిల్లరు కాలయాపన చేస్తూ రైతులను ఇబ్బంది పెట్టవద్దు..**

**రైతుల నుండి కొనుగోలు చేసిన ధాన్యాన్ని 24 గంటలలో రైస్ మిల్లులకు తరలించాలి.**

**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 22( అక్షరంన్యూస్)**

ఖమ్మం/ముదిగొండ :కొనుగోలు కేంద్రాలకు రైతుల వద్ద నుంచి వచ్చిన వెంటనే ధాన్యం నాణ్యత ప్రమాణాలు పరిశీలించి పూర్తిస్థాయిలో కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.మంగళవారం జిల్లా కలెక్టర్, ముదిగొండ మండలంలో పర్యటించారు. మేడేపల్లి గ్రామంలో పిఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రాష్ట్ర గిడ్డంగుల చైర్మన్ రాయల నాగేశ్వరరావుతో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆనతరం బైక్ పై ప్రయాణించి ఐకేపి సమక్షంలో నడుస్తున్న కొనుగోలు కేంద్రాలలో నిర్వహణ రిజిష్టర్లు, ధాన్యం తేమశాతం, గన్నీ బ్యాగుల వివరాలు పరిశీలించారు. ధాన్యం కొనుగోలు పై పలుమార్లు మిల్లలకు సమావేశాలు ఏర్పాటు చేసి రైతులకు ఏలాంటి ఇబ్బంది కలుగకుండా చూడాలని, ప్రతి కొనుగోలు కేంద్రంలో బోర్డు ఏర్పాటు చేసి టార్పాలిన్ పట్టాలు, గన్నీ బ్యాగులు ఎన్ని ఉన్నాయో, వివరాలు ఉంచాలని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చిన సరే రైతుల పంటల కొనుగోలు కాలయాపనపై కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా రైతులు పలు సమస్యలు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. తేమశాతం తక్కువ వచ్చినా తూకం వేయట్లేదని, లోడ్లు ఎత్తటం లేదని, తాలు పేరున 5 శాతం కోత విధిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మిల్లర్ 16:38 రకం ధాన్యాన్ని తీసుకోవడం లేదని ఇవి దొడ్డు రకం బియ్యం అని అంటున్నారని తెలిపారు. ప్రభుత్వం నిర్దేశించిన ప్రకారమే తాము పంట వేశామని ఇప్పుడు ఇలా అనటం ఏమిటని రైతులు కలెక్టర్ కు విన్నవించుకున్నారు. వెంటనే సివిల్ సప్లై అధికారులతో ఫోన్లో కలెక్టర్ మాట్లాడుతూ, ధాన్యం కొనుగొలు చేయని వారిపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ విషయంపై రైతులు ఎవరు ఆందోళన చెందవద్దని మిల్లర్లు సివిల్ సప్లై అధికారులతో మాట్లాడి పరిష్కారం చేస్తామని అన్నారు. సన్న వడ్ల క్రింద ధాన్యాన్ని పరిగణించకపోతే తమకు బోనస్ రాదని రైతులు తెలపగా, అన్ని విషయాలు పరిష్కరిస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు. నాణ్యమైన ధాన్యానికి



కూడా కోతలు విధించాలని ప్రయత్నిస్తే ఆయా మిల్లర్ల పట్ల కఠినంగా వ్యవహరిస్తామని కలెక్టర్ స్పష్టం చేశారు. కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన మేర గన్ని బ్యాగులు, టార్పాలిన్ కవర్లు అందుబాటులో ఉంచామని అన్నారు. వర్షాభావ పరిస్థితుల్లో అప్రమత్తంగా ఉంటూ పంటకు టార్పాలిన్ కవర్లు కప్పాలని కలెక్టర్ తెలిపారు.తేమ రాగానే ధాన్యం కాంటా వేయాలని, కొనుగోలు చేసిన ధాన్యం వివరాలు ఎప్పటి కప్పుడు ఓపిఎంఎస్ లో నమోదు చేయాలని తెలిపారు. కొనుగోలు చేసిన 24 గంటలలో రైస్ మిల్లులకు తరలించాలని, అవసరమైన వాహనాలు సన్నద్ధం చేసుకోవాలని ఎటువంటి ఆలస్యం జరగడానికి వీలు లేదని కలెక్టర్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

అధికారులు క్షేత్రస్థాయిలో తనిఖీలు చేస్తూ జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలని, ఏ దశలోనూ రైతులకు ఇబ్బందులు కలగకుండా అధికారులు పటిష్ట చర్యలు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు.

ఈ తనిఖీలలో జిల్లా కలెక్టర్ వెంట ముదిగొండ తహసీల్దార్ సునీత ఎలిజబెత్, మండల వ్యవసాయ అధికారి వేణు, ఆర్ఐ వహీద, రైతులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వార్షికోత్సవంలో అలరించిన జడ కోలాటం పాట

**ఓదెల/ పెద్దపల్లి ఏప్రిల్ 22(అక్షరం న్యూస్)**

ఓదెల మండలంలోని పొత్కపల్లి గ్రామంలో జిల్లా పరిషత్ పాఠశాలలో పాఠశాల వార్షికోత్సవం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక ఎస్సై జి కొండ రమేష్ హాజరయ్యారు. ఈ నేపథ్యంలో విద్యార్థులకు. పదివేల రూపాయల బహుమతులు తన సొంత ఖర్చులతో అందించిన రాగిడి మంగ శ్రీనివాస్ రెడ్డి ఈ సందర్భంగా దీకొండ రమేష్ మాట్లాడుతూ విద్యార్థులందరూ శ్రద్ధతో చదువుతే ఉన్నత శిఖరాలకు ఎదగవచ్చని తల్లిదండ్రులు జన్మనిస్తే గురువులు పునర్జన్మ నిచ్చి గొప్ప విద్యావంతులను చేసి ప్రపంచానికి పరిచయం చేస్తారని అదేవిధంగా మొబైల్ ఫోన్లతో యువత చెడు మార్గాలకు ఎంచుకోకుండా మంచి గురువుల దగ్గర మంచి చదువు నేర్చుకుని ఉన్నత శిఖరాలకు ఎదగాలని అదేవిధంగా ప్రభుత్వం పాఠశాలలో అనేక సౌకర్యాలను కల్పించిందని నేను కూడా ప్రభుత్వ పాఠశాలలో చదువుకొని ఒక ఎస్ఐగా పదోన్నతులు పొందానని అదేవిధంగా ప్రతి ఒక్కరు బాగా చదువుకోవాలని సూచించారు అదేవిధంగా మన మండలానికి పోత్కపల్లి పాఠశాలకు. పిఎం సి ఈ పాఠశాలకు రావడం వాటితో విద్యార్థులకు మెరుగైన విద్యను అందించొచ్చని అన్నారు ప్రతి పాఠశాలలో ఒక పోలీసు అధికారులు నియమించామని ఎవరు ఎలాంటి చదువులు చదువుతున్నారు ఎవరు ఏం చేస్తున్నారని విషయంపై ఎప్పటికప్పుడు తెలుసుకుంటున్నారని విద్యార్థులు చాలా జాగ్రత్తగా చదువుకొని మంచి భవిష్యత్తు ఎంచుకోవాలని సూచించారు చక్కగా చదువుకుంటే ప్రోత్సహిస్తాం చెడు మార్గంలో పోతే దండిస్తామని ఎస్సై దీకొండ రమేష్ అన్నారు

ఈ సందర్భంగా రాగిడి మంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ

ఈ పాఠశాల ఎందర్నో విద్యావంతులను చేసిందని ఈ పాఠశాలలో చదివిన వారు అనేక రంగాల్లో ఉన్నారని ఈ పాఠశాల రుణం ఎప్పటికీ తీర్చుకోలేనిదని పాఠశాలలో అన్ని సౌకర్యాలు కల్పనకు మా వంతు సహకారం అందిస్తామని అన్నారు అదేవిధంగా మేము చదువుకునే రోజుల్లో ఎన్ని సౌకర్యాలు లేకపోయినా గురువులను ఆరాధిస్తూ చదువును ఆస్వాదించామని పాఠశాలలో కొన్ని మౌలికమైన వసతుల కల్పనకు కొంత ఆటంకం ఏర్పడ్డ విద్యాబోధన మాత్రం చాలా మెరుగ్గా ఉందని అదేవిధంగా ఇంతకుముందు ఒక లెక్క ఇప్పటినుండి ఇంకొక లెక్క అని విద్యార్థులతో అనిపించారు

ఈ సందర్భంగా మూల ప్రేమ్ సాగర్ రెడ్డి మాట్లాడుతూ

ప్రభుత్వ పాఠశాలలో ఎంతో అనుభవజ్ఞులైన పీహెచ్డీ చేసిన ఉపాధ్యాయులు ఉంటారని ఆలాంటి అర్హత కలిగిన వ్యక్తులు ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్నారని. అలాంటి వారిని వదిలిపెట్టి. పరీక్షల్లో ఫెయిల్ అయి పదవ తరగతి ఇంటర్ పాసైన ఉపాధ్యాయులతోటి ప్రైవేటు పాఠశాలలో విద్యను బోధిస్తున్నారని అలాంటి వ్యక్తులకు తల్లిదండ్రులు పిల్లలు ప్రైవేట్ పాఠశాలల మోజులో పడి మనమందరం ప్రైవేటు పాఠశాలకు పిల్లలను పంపించి మనమే పిల్లల జీవితాలను తుంచేస్తున్నామని ప్రభుత్వ పాఠశాలలో అన్ని అంగుళాలతో అన్ని సౌకర్యాలతో మంచి బోధన మంచి వాతావరణంలో విద్యాబోధన జరుగుతుందని చక్కటి భోజనం మంచి గార్డెన్ మంచి ఉపాధ్యాయులు మంచి పాఠశాల దాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని అన్నారు

ఎంఈఓ వై రమేష్ మాట్లాడుతూ

యొక్క పాఠశాల విద్యార్థులు ఎన్నో క్రీడల్లో బహుమతులు సాధించడం జరిగిందని అదేవిధంగా పిల్లలకు అవగాహన కోసం రామగుండం ఎరువుల ఫ్యాక్టరీని సందర్శించి ఎరువులను తయారీ ఎలా చేస్తారో వాటి వివరాలను తెలియపరచామని విద్యార్థులు అనేక రంగాల్లో పోటీపడి విజితులుగా నిలిచారని




ప్రవేట్ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు మరియు మా ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులను పోటీలో ఉంచుదామని ఎవరు ఇంగ్లీష్ చాలా చక్కగా మాట్లాడుతారు చూద్దామని సవాల్ విసిరారు

పాఠశాలలో విద్యార్థులకు మంచి బోధన మంచి విద్యను అందించడానికి మేము ఎప్పటికీ సిద్ధంగా ఉంటామని తల్లిదండ్రులు పిల్లలపై ఉదయం సాయంత్రం ఒక గంట పిల్లలపై నిఘ పెట్టాలి విద్యార్థులు ఏం చేస్తున్నారు వాళ్ళు ఏం చదువుతున్నారు అనే దానిపై గమనించాలని లేకపోతే విద్యార్థులు చెడు మార్గం పట్టే అవకాశాలు ఉన్నాయని అదే విధంగా గురువు అంటే భయం భక్తి బాధ్యత కలిగి ఉండాలని తల్లిదండ్రులు ఉపాధ్యాయులకు సహకరించి పిల్లల బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలని అన్నారు అదేవిధంగా విద్యార్థుల యొక్క తల్లిదండ్రులు ప్రతినెల సమావేశానికి హాజరై పిల్లల విద్యా బోధన ఎలా ఉంది ఎలా చదువుతున్నాడు ఏ సబ్జెక్టుల వెనుకబడి ఉన్నాడు మీరు తెలుసుకొని మాకు చెప్పగలిగితే విద్యార్థులను ఇలాంటి జాగ్రత్తలు తీసుకోను మా ఉపాధ్యాయులు తీసుకుంటారని తప్పకుండా ఓదెల మండలంలోని

పోత్కపల్లి పాఠశాలకు ఆరో తరగతి నుండి ట్యాప్స్ కంప్యూటర్లు ఉన్నాయని ఇకనుండి ఈ పాఠశాల పీఎం శ్రీ ఎంపికైందని ఇకనుండి కేంద్ర ప్రభుత్వం ఆధీనంలో నడుస్తుందని సకల సౌకర్యాలు కేంద్ర ప్రభుత్వమే సమకూర్చదని అన్నారు అదేవిధంగా మీకు వ్యవసాయం చేసే పంటలు ఎలాగో మాకు కూడా విద్యార్థులను అలానే కాపాడుకునే బాధ్యత మాదని విద్యార్థిని విద్యార్థులలను ప్రయోజకులను చేయడమే మా లక్ష్యం అని దీనికి ప్రతి విద్యార్థి తల్లిదండ్రులు ఆలోచన చేయాలని కోరారు అదేవిధంగా ఇదే పాఠశాలలో ఎన్ సీసీ శిక్షణ కూడా ఇస్తున్నామని విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని అన్నారు ఓదెల మండలంలో అన్ని పాఠశాలలో చదువుతున్న మా విద్యార్థులు మంచి చదువులు చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలని మా యొక్క కోరిక అని దీన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని అన్నారు

ఈ సందర్భంగా విద్యార్థులకు బహుమతులు అందజేశారు అనంతరం సాంస్కృతిక కార్యక్రమంలో విద్యార్థులు అలరించారు అందులో జడ కోలాటం పాట అందర్నీ ఆకట్టుకుంది

ఈ కార్యక్రమంలో ఎస్సై ది కొండ రమేష్. మండల విద్యా అధికారి వై రమేష్ ప్రధానోపాధ్యాయుడు సాంబయ్య సింగిల్ విండో చైర్మన్ ఆళ్ల సుమన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ప్రేమ్ సాగర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు సిరి శెట్టి రాహుల్ గౌడ్ మాజీ సర్పంచ్ ఆళ్ల రాజిరెడ్డి మాజీ ఉపసర్పంచ్ వంగ శ్రీనివాస్ మాజీ ఎంపిటిసి చొప్పరి రాజయ్య రాగిడి మంగా శ్రీనివాసరెడ్డి రెడ్డి రజినీకాంత్ తోపాటు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులు ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు

# భూ భారతి-కొత్త ఆర్.ఓ.ఆర్. చట్టంతో భూ సమస్యల శాశ్వత పరిష్కారం లభిస్తుంది..

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**ఆర్డీవో, తహసీల్దార్ కార్యాలయాల్లో సహాయక కేంద్రాలు..**

**రఘునాధపాలెం రైతు వేదికలో భూ భారతి -**

**కొత్త ఆర్ఓఆర్ చట్టం పై ఏర్పాటుచేసిన అవగాహన సదస్సులో పాల్గొన్న జిల్లా కలెక్టర్**




**ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 22 (అక్షరంన్యూస్)**

ప్రభుత్వం అమలు చేయనున్న భూ భారతి - కొత్త ఆర్ఓఆర్ చట్టంతో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. మంగళవారం రఘునాధపాలెం గ్రామ రైతువేదికలో రఘునాధపాలెం మండలానికి సంబంధించి భూ భారతి -కొత్త ఆర్ఓఆర్ చట్టంపై ఏర్పాటుచేసిన అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తో కలిసి పాల్గొన్నారుఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, అపరిష్కృతంగా ఉన్న భూ సమస్యలకు భూ భారతి చట్టంతో పరిష్కారం అవుతాయన్నారు. భూమి ఎక్కడ, కొలతలు అధునాతన జిపిఎస్ ప్రక్రియ తో మరొకసారి సర్వే చేపట్టి, కొలతలు, హద్దులు శాశ్వతంగా నిర్ణయించడం, ఆ తర్వాత యాజమాన్యం నిర్ధారించడం చేపట్టడం జరుగుతుందన్నారు. కొనుగోలు రిజిస్ట్రేషన్ ద్వారా అయితే, తహసీల్దార్ కార్యాలయంలోనే ప్రక్రియ పూర్తవుతుందని, రిజిస్ట్రేషన్ కానప్పుడు విచారణ చేపట్టడం జరుగుతుందని తెలిపారు. సాదా బైనామా దరఖాస్తులకు విచారణ చేసి, సంబంధిత అందరికి నోటీసులు జారీచేసే, ఆ తదుపరి నిర్ణయం తీసుకుంటారని అన్నారు. వారసత్వం ద్వారా భూమి ఉంటే, కుటుంబ సభ్యులందరు ఒప్పుకుంటే ప్రక్రియ పూర్తి చేస్తామని తెలిపారు. 12 సంవత్సరాలుగా పొజిషన్లో ఉండి, సమగ్ర విచారణ చేపట్టి, నిజంగా పేదవారైతే పట్టాలు ఇస్తామని కలెక్టర్ తెలిపారు. అటవీ భూములకు సంబంధించి జాయింట్ సర్వే చేపట్టి, సమస్యల పరిష్కారం చేస్తామన్నారు. నిషేధిత భూముల విషయంలో స్థలం, విస్తీర్ణం, పట్టా అన్ని ఉంటే చర్యలు తీసుకుంటామని అన్నారు.కోర్టులకు దరఖాస్తు చేసుకోవడానికి, న్యాయ సహాయం పొందడానికి చర్యలు చేపడతామన్నారు. భూ సమస్యల దరఖాస్తులు చేసేప్పుడు



తప్పులు చేస్తున్నట్లు, వీటిని నివారించడానికి దరఖాస్తుదారునికి సహాయం కొరకు కలెక్టరేట్ లో సహాయక కేంద్రాన్ని ఏర్పాటుచేసినట్లు తెలిపారు. ఆర్డీవో, మండల తహసీల్దార్ కార్యాలయాల్లో సహాయక కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకోనున్నట్లు కలెక్టర్ అన్నారు.రాష్ట్రం అంతటికీ ఒకేలా కాకుండా, విభిన్న ప్రాంతాలకు వేర్వేరు సమస్యలు వుంటాయని కలెక్టర్ అన్నారు. అవగాహన సదస్సులో రైతులు ఇచ్చే ప్రతి సూచన, సలహాలను ప్రభుత్వానికి నివేదిస్తామన్నారు. రైతులు, భూ యజమానులు సంతోషంగా ఉండేలా ప్రభుత్వ యంత్రాంగం కృషి చేస్తుందని, కౌలు కౌలు రైతుల విషయంలో ప్రభుత్వం నుండి వచ్చే ఆదేశాల ప్రకారం చర్యలు తీసుకుంటామని కలెక్టర్ అన్నారు.కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, భూ భారతి - కొత్త ఆర్ఓఆర్ చట్టంలో రెండంచెల అప్పీలు వ్యవస్థ ఉందన్నారు. ఆర్డీవో నిర్ణయాన్ని, కలెక్టర్ వద్ద, కలెక్టర్ నిర్ణయాన్ని ల్యాండ్ ట్రిబ్యునల్ వద్ద అప్పీల్ చేసుకోవచ్చన్నారు. 2020 ధరణి రికార్డు ప్రామాణికంగా తీసుకోనున్నట్లు, ఆ తర్వాత ఎప్పటికప్పుడు రికార్డు ను మార్పుల కనుగుణంగా అప్ డేట్ చేయనున్నట్లు తెలిపారు. రికార్డులో ఉన్న తప్పులకు, సమస్యలకు సవరణలకై, చట్టం వచ్చిన సంవత్సరం లోపు అనగా 13 ఏప్రిల్, 2026 లోపు దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందన్నారు. దరఖాస్తులకు విచారణ జరిపి 60 రోజుల్లో ఉత్తర్వులు ఇస్తారన్నారు. అన్ని సమస్యలపై సివిల్ కోర్టులకు వెళ్లకుండా, రెవెన్యూ కోర్టులలో పరిష్కారం కై చట్టంలో అవకాశముందన్నారు.ఆబాది, నాన్ అగ్రికల్చర్ భూములకు ప్రత్యేక పోర్టల్ ఉంటుందన్నారు. గత చట్టానికి భిన్నంగా మెరుగైన చట్టం భూ భారతి చట్టమని అదనపు కలెక్టర్ తెలిపారు.కార్యక్రమంలో ఖమ్మం ఆర్డీవో జి. నర్సింహారావు, భూ భారతి - కొత్త ఆర్ఓఆర్ చట్టం గురించి, చట్టంలోని కీలక అంశాలు, రికార్డుల సవరణలు, రిజిస్ట్రేషన్ ప్రక్రియ, సాదా బైనామ క్రమబద్ధీకరణ, మ్యుటేషన్, భూదార్ కార్డు, గ్రామ రెవెన్యూ రికార్డు/ఖాతాలు, సమర్థ అధికారి, అప్పీల్ వ్యవస్థ, సేవల వివరణ పై పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా రైతులకు అవగాహన కల్పించారు. రైతుల సందేహాలను అధికారులు నివృత్తి చేశారు.ఈ కార్యక్రమంలో రఘునాధపాలెం మండల తహసీల్దార్ విల్సన్, ఎంపిడివో అశోక్ కుమార్, మండల వ్యవసాయ అధికారి ఉమామహేశ్వర రెడ్డి, అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## అశ్వారావుపేట వ్యవసాయ కళాశాల విద్యార్థుల ఆధ్వర్యంలో ప్లాస్టిక్ నివారణ పై ర్యాలీ...



**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 22 /వైరా (అక్షరంన్యూస్)**

వైరా మండల పరిధిలోని వల్లాపురం గ్రామంలో అశ్వారావుపేట వ్యవసాయ కళాశాల విద్యార్థులు మరియు ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు మరియు గ్రామస్తుల తో ప్లాస్టిక్ నీవారణ పై ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు మాట్లాడుతూ ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించండి దీని వలన కలిగే అనర్థాలను వివరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు చిన్నారి నేహా,అఖిల, భవానీ ,సలోని,అక్షిత, ఉపాధ్యాయులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన సైనిక్ స్కూల్ విద్యార్థులు

**చొప్పదండి /కరీంనగర్, ఏప్రిల్ 22 (అక్షరం న్యూస్)**



జెఈఈ మెయిన్స్ 2025 ఫలితాల్లో సాంఘిక సంక్షేమ గురుకుల సైనిక్ పాఠశాల, కళాశాల రుక్మాపూర్ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారు. కళాశాలలో మొత్తం 48 మంది విద్యార్థులు మెయిన్స్ ఎంట్రన్స్ పరీక్ష వ్రాయగా 9 మంది విద్యార్థులు జెఈఈ అడ్వాన్స్ పరీక్షకు అర్హత సాధించారు. వీరికి ఎన్ఐటీ, ఐఐటి,జీఎఫ్టీఐ లలో సీట్లు లభిస్తాయి, అలాగే ఐఐటీ ఎంట్రన్స్ కు అర్హులు. 80 పర్సంటైల్ పైగా ఇద్దరు,70కి పైగా ఒక్కరు, 60కి పైగా ఐదుగురు, 50కి పైగా ఒక్కరు సాధించారు.

జి. రోహన్ రాజ్ 87.02,పి. శివకుమార్ 82.44,జె. నిఖిల్ 76.59,డబ్ల్యూ ధర్మ 69.23,ం. చరణ్ తేజ్ 66.28,వి. వరుణ్ చంద్ 65.65,జి. అజయ్ 62.39,ఎల్. శ్రీరామ్ 60.23,ఆర్.సాయికుమార్ 53.82లుఉత్తమ ఫలితాలు సాధించినందుకు సీనియర్ వైస్ ప్రిన్సిపాల్ కే.శ్రీనివాస్, ఇంటర్మీడియట్ అధ్యాపకులు పీ. దేవేందర్, కే.సతీష్,బీ. అనిల్ కుమార్, ఎన్. అశోక్, కే.శ్రీధర్, విద్యార్థులను కళాశాల డైరెక్టర్ కర్నల్ కేసీ. రావు,ప్రిన్సిపాల్ జీ. కాళహస్తి అభినందించారు.సిబ్బందిని, విద్యార్థులను తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ సెక్రటరీ అలగు వర్షిణి,జాయింట్ సెక్రెటరీ సక్రు నాయక్ , జోనల్ అధికారి భీమయ్య లు అభినందించారు.

## నిరుపేద కుటుంబ సేవలో -పేరం కిషన్ (క్రిష్ణ)



**చొప్పదండి /కరీంనగర్,ఏప్రిల్ 22 (అక్షరం న్యూస్)**

చొప్పదండి మండలం రాగంపేట గ్రామం లో అతి నిరుపేద కుటుంబానికి చెందిన దీకొండ రంజిత్ గారు అనారోగ్యంతో ఇటీవల హటత్తుగా మరణించారు. ఇతనికి భార్య, కుమారుడు, కూతురు ఉన్నారు. ఈ నిరుపేద కుటుంబానికి తనవంతు గా రాగంపేటకు చెందిన పేరం కిషన్ (క్రిష్ణ) తల్లిదండ్రులు క్రి. శే పేరం గంగమ్మ పేరం-బక్కయ్య భార్య క్రి.శే పేరం విజయలక్ష్మి ల జ్ఞాపకర్థం పేరం కిషన్ ,వారి కుమారుడు-కోడలు పేరం సురేందర్ -సౌజన్య లు తాజా మాజీ గ్రామ సర్పంచ్ మామిడి లత - రాజేశం ల ఆధ్వర్యంలో ఈ నిరుపేద కుటుంబానికి చెందిన దీకొండ రంజిత్ కుటుంబ సభ్యులకు 5000 రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ మామిడి లత రాజేశం మాట్లాడుతూ ఇప్పటివరకు 19 నిరుపేద కుటుంబాలకు ఆయన ఆర్థిక సహాయాన్ని అందించారని కిషన్ సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు సింగిల్ విండో డైరెక్టర్ గజ్జల శంకర్,తాజా మాజీ వార్డు సభ్యులు గోపు జితేందర్ రెడ్డి, దీకొండ ప్రభాకర్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఎండీ కరీం, అంబేద్కర్ యువజన సంఘము అధ్యక్షులు దీకొండ రమణ సాయి, ప్రధానకార్యదర్శి కొలిపాక తిరుపతి,దీకొండ సుధాకర్, కొత్తూరి రాజయ్య, దీకొండ రమేష్,అంజయ్య, నర్సయ్య,మల్లయ్య, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి 25 కిలోల బియ్యం అందజేత



**చొప్పదండి /కరీంనగర్, ఏప్రిల్ 22 (అక్షరం న్యూస్)**

కరీంనగర్ జిల్లా చొప్పదండి మండలం రాగంపేట గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన దీకొండ రంజిత్ తను జెసీబీ(డ్రైవర్) గా చేస్తూ ఊరిలో ఎవరు మరణించిన జె.సి.బి ని తీసుకువచ్చి బొందలను తవ్వే రంజిత్. హఠాత్తుగా గుండెపోటుతో మరణించారు. ఇట్టి విషయాన్ని తెలుసుకున్న మాజీ గ్రామ కార్యదర్శి శ్రీకాంత్ రంజిత్ కి శ్రద్ధాంజలి ఘటిస్తూ వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ వారి కుటుంబానికి 25 కిలోల రైస్ బ్యాగ్ అందించారు. తను వృత్తారీత్య జమ్మికుంట మండలంలోని తనుగుల గ్రామంలో కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్నప్పటికీ మొదటి కార్యదర్శి పోస్టింగ్ రాగంపేటలో రావడంతో అక్కడి ప్రజలు అందరితో సన్నితంగా ఉంటూ, అందరికి అందుబాటులో ఉండి పని చేసిన వ్యక్తి శ్రీకాంత్, పదవ తరగతిలో ఫస్ట్ క్లాస్ లో ఉత్తీర్ణులు అయిన వారికి తనకు తోచినంత సహాయం చాలా మందికి అందించారు. అందరికీ అందుబాటులో ఉంటూ మంచి గుర్తింపును తెచ్చుకున్నాడు 11వ రోజు దినకర్మ ఉందని తెలుసుకోని తన వంతు సహాయంగా కార్యదర్శి శ్రీకాంత్ 25 కేజీల రైస్ బ్యాగును రంజిత్ కుటుంబానికి అందించారు.ఈ కార్యక్రమంలో ఉద్యమ కవి గాయకులు గసికంటి కుమార్, మాజీ అంబేద్కర్ సంఘం అధ్యక్షులు దీకొండ సాగర్, మరియు సుద్దాల సాగర్, దీకొండ విద్యాసాగర్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ భవన నిర్మాణ కార్మిక శాఖ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు

వరంగల్ జిల్లా/నర్సంపేట టౌన్/అక్షరం న్యూస్: నర్సంపేట స్థానిక వ్యవసాయ మార్కెట్ ఆవరణలో తెలంగాణ కార్మిక శాఖ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేయగా లేబర్ ఆఫీసర్ వినోద్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులకు అత్యవసర సమయంలో స్వచ్ఛమైన నీటిని అందించేందుకు చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పని భక్తుడిలో కార్మికులు ఉంటున్నారని వారికి మండుతున్న ఎండల నుండి దాహార్తిని తీర్చేందుకు ఈ చలివేంద్రం ఉపయోగపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. తెలంగాణ భవన, ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ మండలి హనుమకొండ జిల్లా వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆకాంక్షించారు. అధికారుల ఆదేశానుసారం కార్మికులకు, ప్రజలకు ఎండాకాలం దాహార్తిని తీర్చే సదుద్దేశముతో చలివేంద్రమును ప్రారంభించడం జరిగిందన్నడు. పరిసర గ్రామాల నుంచి నర్సంపేటపనిచేయడం వచ్చిన కార్మికులు ప్రజలు చలివేంద్రంలో ఏర్పాటు చేసిన చల్లని నీరు తాగి దాహార్తిని తీర్చుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజలు తదితరులు పాల్గున్నారు.

## హామీలకనుగుణంగా సన్నాలకు బోనస్



మహబూబాబాద్‌బ్యూరో అక్షరంన్యూస్ ఏప్రిల్ 22

రైతుల కంట్లో సంతోషాన్ని చూడడమే తమ ప్రభుత్వ దేహమని, ఎన్నికల హామీలకు అనుగుణంగా సన్నాలకు బోనసులు చెల్లించామని శాసనసభ్యులు వైద్యులు భూక్య మురళి నాయక్ తెలిపారు. మంగళవారం నియోజకవర్గంలోని గూడూరు మండల కేంద్రంలో ఐకెపి ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను స్థానిక నాయకులతో కలిసి శాసనసభ్యులు వైద్యులు భూక్య మురళి నాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూఆరుగాలం కష్టపడి, చెమటోడ్చి రైతులు పండించిన పంటను, కష్టార్జితాన్ని గత ప్రభుత్వంలోని పెద్దలు కటింగ్ ల పేరిట ఏ విధంగా అవినీతికి పాల్పడినారో ప్రజలందరికీ తెలుసు అని అన్నారు. తమ ప్రభుత్వం పూర్తి పారదర్శకంగా రైతులకు న్యాయం చేకూర్చేందుకు పనిచేస్తున్నామని చెప్పారు. అధికారంలో లేనప్పుడు వడ్ల కటింగ్ లకు వ్యతిరేకంగా పోరాటం చేశామని, ఎమ్మెల్యేగా గెలుపొందిన తర్వాత మాటకు కట్టుబడి, ఎన్నికల్లో హామీ ఇచ్చిన విధంగా ఎక్కడ కటింగ్లు లేకుండా వడ్ల కొనుగోలు జరుపుతున్నామని గుర్తు చేశారు.కొనుగోలు కేంద్రాలలోకి ధాన్యం తీసుకువచ్చి తమ తమ సీరియల్ నంబర్ పొంది రైతులు నిర్భయంగా ఉండవచ్చని రైతు పంట తూకం అయిన 48 గంటల్లోనే వారి ఖాతాల్లో డబ్బులు జమ అవుతాయని తెలిపారు. గతంలో మాదిరిగానే వేసవి పంటకు కూడా సన్న వడ్లకు బోనస్ అందిస్తామని అన్నారు. అకాల వర్షాల వల్ల దురదృష్టవశాత్తు పంటలకు నష్టం జరిగితే రైతులు అధైర్య పడవద్దని రైతులకు భరోసా ఇచ్చారు. దెబ్బతిన్న వడ్లను కూడా కొనుగోలు చేసే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.త్వరలోనే అన్ని గ్రామాల్లో అర్హులైన ప్రతి పేదవారికి ఇందిరమ్మ ఇళ్ళను మంజూరు చేస్తామని, ప్రతి క్వింటాలకు రైతులకు పారదర్శకంగా చెల్లింపులు జరగేలా అన్ని ఏర్పాట్లు చేసినట్లు అధికారుల నుండి నివేదికలు పొందాం. రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమానికి అంకితంగా పనిచేస్తోంది. ఒక్కొక్క పంటకు తగిన మద్దతు ధర కల్పించేందుకు అవసరమైన మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయడంలో పాక్షిక విజయాన్ని సాధించామని గర్వంగా చెబుతున్నాం. ఈ కేంద్రం ద్వారా ఆదాయ మార్గాలు మెరుగవుతాయాని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా, మండల పార్టీ నాయకులు ,మాజీ ప్రజా ప్రతినిధులు ,అధికారులు, గ్రామ నాయకులు, డైరెక్టర్లు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పాఠశాల వార్షికోత్సవం..

**సాంస్కృతిక ప్రదర్శనలతో అలరించిన విద్యార్థులు**



రాజన్న సిరిసిల్ల/ ముస్తాబాద్/ఏప్రిల్-22(అక్షరం న్యూస్)

ముస్తాబాద్ మండల కేంద్రం లోని మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాలలో వార్షికోత్సవ వేడుకలు ప్రధానోపాధ్యాయులు వెలుముల ప్రభాకర్ రెడ్డి అధ్యక్షతన మంగళవారం ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకలకు ఎంఈఓ నిమ్మ రాజిరెడ్డి, సెస్ డైరెక్టర్ సంధుపట్ల అంజిరెడ్డి లు ముఖ్యఅతిథిలుగా హాజరయ్యారు ఈ సందర్భంగా మండల విద్యాధికారి మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో, ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకోవాలని సూచించారు. అనంతరం సెస్ డైరెక్టర్ అంజిరెడ్డి మాట్లాడుతూ ప్రతీ ఏడాది పాఠశాలల్లో నిర్వహించే వార్షికోత్సవాలు బడి పట్ల విద్యార్థుల్లో నమ్మకం, విశ్వాసాన్ని నింపుతాయన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న ఉపాధ్యాయుల కృషి, తల్లిదండ్రులతోడ్పాటు ఉంటే అద్భుతాలను సృష్టిస్తారన్నారు. తల్లిదండ్రులు పిల్లలకు ప్రతీ రోజు కొంత సమయం కేటాయించి, వారితో విద్యాపరమైన సామాజిక అంశాలపై చర్చించడం ద్వారా వారిలో భయం పోతోందన్నారు. కార్యక్రమాన్ని నిర్వహించిన పాఠశాల సిబ్బందికి, పాల్గొన్న తల్లిదండ్రులకు, విద్యార్థులకు అతిథులు అభినందనలు తెలిపారు. విద్యార్థుల ప్రతిభను ప్రోత్సహించాల్సిన బాధ్యత అందరికీ ఉందని వారు సూచించారు.ఈ సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు చూపరులను విశేషంగా ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమం లో బాలికల పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవీందర్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు

## వైభవంగా కృష్ణవేణి ఆవిష్కార్ 2.0 వేడుకలు



రామగిరి (పెద్దపెల్లి జిల్లా) ఏప్రిల్ 22 అక్షరం న్యూస్:

రామగిరి మండలంలోని కల్వచర్ల, సెంటనరీ కాలని లో గల కృష్ణవేణి టాలెంట్ స్కూల్ వార్షికోత్సవ వేడుకలు ఆవిష్కార్ 2.0 పేరుతో ఆదివారం రాత్రి ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ వేడుకలలో భాగంగా దాదాపు 800 మంది విద్యార్థిని, విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ముఖ్యంగా హెల్మెట్ అవగాహన మీద చేసిన నృత్యం, బెట్టింగ్ అప్ వలన కలిగే అనర్థాలు, వాటి వలన వాళ్ళ పిల్లలు పడే బాధలు నాటకం రూపంలో ప్రదర్శన చేసిన విద్యార్థినులను అందరూ అభినందించారు. పాఠశాల కరస్పాండెంట్ చందుపట్ల తిరుపతి రెడ్డి వేడుకను ఉద్దేశించి మాట్లాడుతూ ఆవిష్కార్2.0 అనగా మేము రెండు ఆవిష్కరణలు చేయబోతున్నామని ఒకటి వచ్చే విద్యా సంవత్సరం సీబీస్ ఈ కర్రికులం ను ప్రవేశ పెట్టడం, రెండవది వచ్చే జనవరి మాసం కల్లా నూతన భవనం లోకి పాఠశాలను మార్చడం అని తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు బర్ల శ్రీనివాస్ పాఠశాల ప్రణాళిక లో భాగంగా పాఠశాల స్థాపించిన ఈ 14 సంవత్సరాలలో వారు అందుకున్న విజయాలు, చేరుకున్న లక్ష్యాలను వివరించారు. కార్యక్రమ ముఖ్య అతిథులుగా విచ్చేసిన %=స్త్ర%-3 జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకర్ రావు గారు, మండల విద్యాధికారి కొంరయ్య గారు, ఉమ్మడి కమాన్ పూర్ మండల మాజీ జడ్పీటీసి సభ్యులు గంట వెంకట రమణ రెడ్డి గారు మరియు ట్రస్మా నాయకులు మాట్లాడుతూ ఈ 14 సంవత్సరాలలో పాఠశాల అందుకున్న విజయాలు, లక్ష్యాల పట్ల హర్షం వ్యక్తం చేశారు. అదే విధంగా వారు వచ్చే విద్యా సంవత్సరం ఆవిష్కరిస్తున్న కార్యక్రమాలను అభినందించారు. ఈ కార్యక్రమం లో పాఠశాల డైరెక్టర్స్ అనిల్ కుమార్ రెడ్డి, రంజిత్ రెడ్డి, ప్రెస్ మిత్రులు, ఉపాధ్యాయిని, ఉపాద్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో ప్రింటింగ్ మిషిన్లు పంపిణీ చేసిన మియాపూర్ బిఆర్ఎస్ ప్రెసిడెంట్ బిఎస్ఎన్ కిరణ్ యాదవ్



మియాపూర్ డివిజన్ ఏప్రిల్ 22 అక్షరం ప్రతినిధి మియాపూర్ డివిజన్ పరిధిలో షంషీగూడ ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులు విద్యార్థులు జిరాక్స్, ప్రింటింగ్ కొరకు ఇబ్బంది పడుతున్న నేపథ్యంలో వారి ప్రధాన అవసరాల నిమిత్తం ప్రింటింగ్ మిషన్లు అందజేసిన మియాపూర్ డివిజన్ బిఆర్ఎస్ నాయకులు బిఎస్ఎన్ కిరణ్ యాదవ్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు విద్యకు సంబంధిం చిన ఎలాంటి సహాయమైనా చేస్తానని తెలిపారు. అడిగిన వెంటనే రెండు ప్రింటింగ్ మిషన్లు అందించినందుకు ప్రభుత్వ పాఠశాల యజమాన్యం, విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో విద్యార్థి నాయకులు రాష్ట్ర జనరల్ సెక్రెటరీ యశ్వం త్, శేర్లింగంపల్లి నియోజవర్గ రాజు అమలవలస ఇంకా తదితరులు పాల్గొన్నారు.

## పారిశుధ్య కార్మికులకు అండగా నేను ఉన్న ఎమ్మెల్యే రాజ్

**పారిశుద్ధ్య కార్మికులకు ఇల్లు లేని ప్రతి కార్మికునికి ఇల్లు కట్టించే బాధ్యత మీ కుటుంబ సభ్యుడిగా నాది ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్**



జ్యోతి నగర్ ఎన్టిపిసి ఏప్రిల్ 22 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు ఎం.ఎస్ రాజ్ ఠాకూర్ రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో మంగళవారం ఎన్ టి పి సి బి ఎన్ టి పీసీ టి టి ఎస్ కాకతీయ కన్వెన్షన్ హాల్లో నిర్వహించిన పారిశుద్ధ్య కార్మికులకు దుస్తుల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ, పారిశుద్ధ్య కార్మికులు నగర పరిశుభ్రత కోసం నిరంతరం శ్రమిస్తున్నారని, వారి సేవలు అమూల్యమైనవని కొనియాడారు. వారి సంక్షేమం కోసం ప్రభుత్వం, తాను ఎల్లప్పుడూ తోడుగా ఉంటానని హామీ ఇచ్చారు. కార్మికుల అవసరాలను తీర్చేందుకు తగిన చర్యలు తీసుకుంటామని, సదరు కార్మికుల సమస్యలను పరిశీలించి పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు.కార్మికులకు నూతన దుస్తులు అందిస్తూ, వారి ఆరోగ్యం, రక్షణ, భద్రత పట్ల మున్సిపల్ కార్పొరేషన్ ప్రతిష్టాత్మకంగా పని చేస్తోందని అన్నారు. కార్మికులకు మరిన్ని సౌకర్యాలు, భద్రతా పరికరాల కల్పనపై త్వరలోనే మరో సమావేశం నిర్వహిస్తామని ఎమ్మెల్యే తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్, ప్రజా ప్రతినిధులు, కార్మిక సంఘాల నాయకులు, మున్సిపల్ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## విశ్వ బ్రాహ్మణ అఫీషియల్స్ మరియు ప్రొఫెషనల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం





జ్యోతి నగర్ ఎన్టిపిసి ఏప్రిల్ 22 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో విశ్వబ్రాహ్మణ అఫీషియల్స్ ప్రొఫెషనల్ అసోసియేషన్ ఏర్పాటు చేసిన చలివేంద్ర కేంద్రాలన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ వారు మాట్లాడుతూ చలివేంద్రం అనేది ప్రజల దాహాన్ని తీర్చేందుకు కొత్త కుండలో మంచి నీటిని నింపడం వల్ల నీరు చల్లగా ఉంటుందని ప్రజలకు ఎక్కువ దాహం వేసవి కాలంలో వివిధ పనుల నిమిత్తం వచ్చే ప్రజలకు ముఖ్యంగా పేదవారికి చలివేంద్ర కేంద్రాలు ఎంతో ఉపయోగపడతాయన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్స్, నాయకులు తదితరులు పాల్గొన్నారు

## ఇంటర్ ఫలితాలలో అపోలో కళాశాల విద్యార్థుల ప్రభంజనం...

**ర్యాంకులు సాధించిన విద్యార్థులను సత్కరించిన సీఐ శ్రీనివాస్.**



హుస్నాబాద్ /సిద్దిపేట ఏప్రిల్ 22(అక్షరం న్యూస్ )

ఇంటర్ పరీక్ష ఫలితాలలో హుస్నాబాద్ లోని శ్రీ అపోలో వొకేషనల్ జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. ఇంటర్ మీడియట్ వొకేషనల్ విభాగంలో మొదటి సంవత్సరం మల్టీ పర్పస్ హెల్త్ వర్కర్ (ఎంపిహెచ్ డబ్ల్యూ) గ్రూప్ కాశబోయిన సుజాత రాణి 500 మార్కులకు గాను 493 రాష్ట్ర స్థాయి మార్కులు సాధించగా ఎలక్ట్రికల్ టెక్నీషియన్(ఈటి)లో ఎల్. ప్రవీణ్ 471, అగ్రికల్చర్ క్రాప్ ప్రొడక్షన్ (ఎసిపి)లో భూక్య శ్రీకర్ 458, లైఫ్ స్టాక్ మేనేజ్మెంట్ అండ్ డైరీ టెక్నాలజీ (ఎల్ఎండిటి)లో జింకల అనిల్ కుమార్ 450, మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్ (ఎంఎల్)లో గుంటి వెన్నెల 406, ద్వితీయ సంవత్సరంలో ఎంపిహెచ్ డబ్ల్యూలో 1000 మార్కులకు గాను గుగులోతు ప్రవళిక 950, ఎల్ఎండిటిలో కురువమందగిరి విజయేందర్ 936, ఈటీలో గుగులోతు ప్రవీణ్ 895, ఎమ్ఎల్టీ లో భూక్య శ్రీమాన్ 840, ఎసిపిలో ఆకుల నందిని 767 మార్కులు సాధించారు. ఉత్తమ ఫలితాలుసాధించిన కళాశాల విద్యార్థులను హుస్నాబాద్ సీఐ కోంద్ర శ్రీనివాస్ పుష్ప గుచ్చాలు అందించి శాలువాలతో సత్కరించారు. అనంతరం సీఐ మాట్లాడుతూ విద్యార్థులు ఇదే ఫలితాలను స్ఫూర్తిగా తీసుకుని ఉన్నత చదువుల్లో మంచి మార్కులు సాధించడంతో పాటు భవిష్యత్తులో మంచి స్థాయికి ఎదిగి కన్న తల్లితండ్రులకు, విద్యాబుద్ధులు నేర్పిన గురువులకు, చదువుకున్న విద్యాలయాలకు మంచి పేరును తీసుకురావాలని ఆకాంక్షించారు. విద్యార్థులను అభినందించిన వారిలో కళాశాల కరస్పాండెంట్, ప్రిన్సిపాల్ వేముల గణేష్ తో పాటు అధ్యాపక బృధం ఉన్నారు.

## బహిరంగ సభను విజయవంతం చేయాలి.. బీఆర్ఎస్ నాయకులు యల్లంకి సత్యనారాయణ



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 22 /వైరా (అక్షరంన్యూస్)

వరంగల్ జిల్లాలోని ఎల్కతుర్తిలో 27వ తేదీన బీఆర్ఎస్ నిర్వహించే భారీ బహిరంగసభను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు యల్లంకి సత్యనారాయణ పిలుపునిచ్చారు. ఈ మేరకు ఆయన మంగళవారం పత్రిక విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ భారీ బహిరంగ సభలు నిర్వహించడంలో బీఆర్ఎస్ పార్టీని మించిన రాజకీయ పార్టీ లేదనన్నారు. సిల్వర్ జూబ్లీ బహిరంగసభను కనీవినీ ఎరుగనిరీతిలో నిర్వహించేందుకు పార్టీ ప్రణాళికలు రూపొందిస్తుందన్నారు. బిఆర్ఎస్ అధినేత కేసిఆర్ ప్రసంగాన్ని వినేందుకు దేశంలోని రాజకీయ పార్టీల నాయకులు, మేధావులు ప్రజలు ఎంతగానో ఆసక్తి కనబరుస్తున్నారని వెల్లడించారు. పార్టీలకతీతంగా ప్రజలు అభిమానులు బహిరంగ సభకు వచ్చేందుకు సిద్ధంగా ఉండాలని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ నాయకులు బహిరంగ సభకు తరలివచ్చి సభను విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## వరి ధాన్యాన్ని షరతులు లేకుండా వెంటనే కొనుగోలు చేయాలి డిమాండ్ చేస్తూ అఖిలపక్ష రైతు సంఘాల ఆధ్వర్యంలో నిరసన...



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 22 /తల్లాడ (అక్షరంన్యూస్)

ఖమ్మం జిల్లా తల్లాడ మండల కేంద్రంలో రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఉన్న వరి ధాన్యాన్ని షరతులు లేకుండా వెంటనే కొనుగోలు చేయాలని అఖిలపక్ష రైతు సంఘాల ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రంవద్ద ఉన్న వరి ధాన్యం కల్లాలను రైతు సంఘాల నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా అఖిలపక్ష రైతు సంఘం నాయకులు మాట్లాడుతూ .. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో కొనుగోలు చేసిన వరి ధాన్యాన్ని లారీలలో ట్రాన్స్పోర్ట్ చేసి రైస్ మిల్లులకు పంపిస్తే రైస్ మిల్లుల యజమానులు ఇదే అదునుగా క్వింటాకు 4 కేజీలు తరుగు తీస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తరుగు పేరుతో మోసం చేస్తున్న మిల్లర్లపై సివిల్ సప్లై అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అసలే అకాల వర్షాలకు రైతులు సాగు చేసిన వరి పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం జోక్యం చేసుకొని తరుగు పేరుతో రైతులను ఇబ్బందులు గురిచేస్తున్న రైస్ మిల్లర్ల పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు .ఈ కార్యక్రమంలో అఖిలపక్ష రైతు సంఘాల నాయకులు రైతులు పాల్గొన్నారు.

## కార్పోరేట్‌కు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్య

### మెనూ పెంపుతో విద్యార్థులకు పౌష్టిక ఆహారం... శాసనసభ్యులు వైద్యులు భూక్య మురళి నాయక్





మహబూబాబాద్ బ్యూరో అక్షరం న్యూస్ ఏప్రిల్ 22.

కార్పొరేట్‌కు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు విద్యను అందించడమే ప్రభుత్వ లక్ష్యమని శాసనసభ్యులు వైద్యులు భూక్య మురళి నాయక్ తెలిపారు. మంగళవారం నియోజకవర్గంలోని గూడూరు మండలంపొనుగోడు గ్రామంలో సుమారు రూ.. 54 లక్షల పి.యంశ్రీ నిధులతో పొనుగోడు జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో నందు అదనపు తరగతి, సైన్స్ ల్యాబ్ గదుల నిర్మాణం తదితర పనులకు శాసనసభ్యులు వైద్యులు భూక్య మురళి నాయక్, డిసిసి అధ్యక్షులు జన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డితో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ.... తమ ప్రభుత్వం రాష్ట్రంలో కార్పొరేట్ స్థాయి విద్యకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు విద్య నందించి వారిని ఉన్నత స్థాయిలో ఉత్తీర్ణత సాధించేందుకు తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. దానికి అనుగుణంగానే రాష్ట్ర ప్రభుత్వం విద్యకు పెద్దపీట వేస్తూ చర్యలు చేపట్టిందని తెలిపారు. విద్యార్థులకు మధ్యాహ్న భోజనం పథకం ద్వారా పౌష్టిక ఆహారాన్ని అందించేందుకు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి మెనూ చార్జీలు పెంచారని తెలిపారు.పొనుగోడు జెడ్పీహెచ్ఎస్ లో చదివిన వాళ్ళు అందరూ కూడా మంచి స్థానాల్లో ఉన్నారని, వారి సహకారం తీసుకొని మరింత అభివృద్ధి చేసుకుందాం అన్నారు.ప్రతి పేద వాడికి విద్యను అందించడమే లక్ష్యంగా ప్రభుత్వ స్కూల్స్ పనిచేస్తున్నాయి అన్నారు.అలాగే ప్రభుత్వ పాఠశాలల్లో ఏ సమస్యలున్నా... తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి రవీందర్ రెడ్డి, జిల్లా నాయకులు మండల నాయకులు మాజీ ప్రజా ప్రతినిధులు అధికారులు పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు , గ్రామ నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ ప్రమాదాల నివారణపై రైతులకు అవగాహన

**సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి**



రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/ఏప్రిల్-22(అక్షరం న్యూస్)

విద్యుత్ ప్రమాదాల నివారణకు రైతులు తగిన జాగ్రత్తలు పాటించాలని, ముస్తాబాద్ సెస్ డైరెక్టర్ సందు పట్ల అంజిరెడ్డి అన్నారు. మంగళవారం ముస్తాబాద్ మండలం మొఱ్ఱయి పల్లి గ్రామ శివారు లో విద్యుత్ శాఖ-రైతు పొలం బాట, విద్యుత్ సమస్యల పరిష్కారం కోసం అవగాహనా సధస్సు కార్యక్రమం విద్యుత్ శాఖ ఏ ఈ విష్ణు తేజ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. . ఈ సందర్భంగా అంజిరెడ్డి మాట్లాడుతూ రైతులు తమ వ్యవసాయ పొలాల వద్ద ఉండే ట్రాన్స్ ఫార్మర్ లు, బోరు కలెక్షన్ల వద్ద జాగ్రత్తలు పాటించాలని, విద్యుత్ సర్వీస్ వైరును ఎప్పటికప్పుడు సరిచూసుకోవాలని, రాత్రి వేళల్లో విద్యుత్ ఇనుప డబ్బాలను ముట్ట వద్దని తెలిపారు. రైతులకు ఏవైనా సమస్యలు వస్తే వెంటనే స్థానిక విద్యుత్ అధికారులకు సమాచారం అందించాలన్నారు.విద్యుత్ సరఫరాలో ఎలాంటి సేవాలోపం ఉన్నా ఫిర్యాదు చేయాలని సూచించారు. ఫిర్యాదు చేసిన వెంటనే సమస్యకు పరిష్కరించడానికి మేమున్నామని తెలిపారు. ఏఈ, లైన్ ఇన్స్పెక్టర్ ,లైన్ మెన్,విద్యుత్ సిబ్బంది,గ్రామ రైతులు పాల్గొన్నారు

## రజతోత్సవ సభను విజయవంతం చేయాలి



రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /ఏప్రిల్ -22(అక్షరం న్యూస్ )

హనుమకొండ జిల్లా ఎల్కతుర్తిలో ఈ నెల 27న జరుగనున్న రజతోత్సవ సభకు బీఆర్ఎస్ శ్రేణులు, ప్రజలు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయా లని బీ ఆర్ ఎస్ మండల,పట్టణ అధ్యక్షులు ఏద్దం డి నర్సింహా రెడ్డి పిలుపు నిచ్చారు. మంగళవారం మండల కేంద్రం లోని పార్టీ కార్యాలయం లో పాత్రికేయ సమావేశం ఏర్పటు చేశారు.. ఈ సందర్బంగా మాట్లాడుతూ మాజీ సీఎం కేసీఅర్ పాలన లో అన్నివర్గాలకు సముచిత న్యాయం జరిగిందని, ప్రస్తుత ప్రభుత్వం పేద బడుగు వర్గాల అభివృద్ధిని పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ఈ సమావేశం లో మాజీ సర్పంచ్ నల్ల నర్సయ్య మాజీ మండల కో ఆప్షన్ అన్వర్ పాషా బీఆర్ఎస్ పార్టీ నాయకులు సందుపట్ల చిన్న అంజి రెడ్డి ,పల్లె సత్యం గౌడ్, పాల్గొన్నారు.

# పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో విజయవంతంగా శస్త్ర చికిత్సలు

### వైద్య బృందానికి అభినందనలు ... జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



పెద్దపల్లి, ప్రతినిధి ఏప్రిల్ - 22 అక్షరం న్యూస్

పలు క్లిష్టమైన శస్త్ర చికిత్సలను విజయవంతంగా జిల్లా ఆసుపత్రిలో నిర్వహించినందుకు గాను వైద్య బృందాన్ని లిజిల్లా కలెక్టర్ జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి అభినందిస్తూ మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. కరీంనగర్ జిల్లా మానకొండూరు మండలం అన్నారం గ్రామానికి చెందిన 92 సంవత్సరాల వయస్సు గల గొట్టేముక్కల వీర రెడ్డి ఎడమ వైపు తుంటి ఎముక ఫ్రాక్చర్ తో పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో ఏప్రిల్ 12న అడ్మిట్ అయ్యారని, ఎక్కువ వయస్సు, రెండు కిడ్నీ లు సరిగా పని చేయకపోవడం, గుండె పని తీరు సామర్థ్యము సగం మాత్రేమే ఉండటం, కిడ్నీల పనితీరు తక్కువగా ఉండటంతో ఇతని ఇద్దరు కొడుకుల సమ్మతితో క్లినికల్ కార్డిలోజిస్ట్ తో 2 డి ఎకో పరీక్షలు, ఇతర రక్త పరీక్షలు నిర్వహించి డా కే. శ్రీనివాస్ రెడ్డి, డా. కృష్ణవేణి, డా. భవాని, డా. రామం మరియు డా. కె. శ్రీధర్, సూపరింటెండెంట్ గారి పర్యవేక్షణలో ఏప్రిల్ 22న శస్త్ర చికిత్స ను విజయవంతంగా నిర్వహించామని, ఇప్పుడు పేషెంట్ కండిషన్ నిలకడగా వుందని తెలిపారు. సుల్తానాబాద్ పట్టణంలోని దుర్గా నగర్ కు చెందిన 32 సంవత్సరాల వయసు గల ఆసియ తబస్సుము షైక్ తీవ్రమైన కడుపు నొప్పితో ప్రైవేట్ ఆసుపత్రిలో సంప్రదించగా కడుపులో గర్భ సంచి పక్కన వున్నా ట్యూబ్ లో గర్భము ఏర్పడిందని చెప్పారు. తరువాత అది పగిలిపోయి తీవ్ర రక్త స్రావముతో పెద్దపల్లి మాత శిశు ఆసుపత్రిలో సంప్రదించగా డ్యూటీ లో వున్నా డా. ప్రియాంక, డా. రామం మరియు డా. కె. శ్రీధర్, సూపరింటెండెంట్ గారు సకాలంలో స్పందించి ఆ మహిళా కు అవసరం అయినా రక్త పరీక్షలు నిర్వహించి పేషెంట్ కి కౌన్సెలింగ్ ఇచ్చి, రక్తాన్ని ఏర్పాటు చేసి ఏప్రిల్ 22 న క్రిటికల్ శస్త్ర చికిత్స నిర్వహించి మహిళా ప్రాణాలు కాపాడారని తెలిపారు.

క్లిష్టమైన శస్త్ర చికిత్సలు విజయవంతంగా నిర్వహించిన వైద్య బృందానికి కలెక్టర్ అభినందనలు తెలిపారు. జిల్లా ఆసుపత్రిలో, ఎం సి హెచ్ లో ఆధునిక వైద్యం అందుబాటులోకి వచ్చిందన్నారు. ప్రతి గర్భిణీకి 2డి ఈకో తో పాటుగా ప్రతి ఆర్గాన్ ని పరీక్షించే టిఫా స్కాన్లను అందుబాటులో కి తీసుకు వచ్చామని, కష్టతరమైన శస్త్ర చికిత్సలను సైతం విజయవంతంగా నిర్వహిస్తున్నామని అవసరమైన ప్రజలు వినియోగించుకోవాలని కలెక్టర్ ఆ ప్రకటనలో కోరారు.

# ప్రపంచ ధరిత్రీ పరిరక్షణ అవగాహన దినోత్సవ కార్యక్రమము..

**తాడిబోయిన రామస్వామి యాదవ్**




శేరిలింగంపల్లి ఏప్రిల్ 22 అక్షరం ప్రతినిధి ప్రపంచ ధరిత్రీ దినోత్సవ అవగాహన కార్యక్రమాన్ని మసీదు బండలో గల జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలనందు ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమా నికి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఉమాదేవి అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హైదరాబాదు కేంద్రీయ విశ్వవిద్యాలయ సెంటర్ ఫర్ ఎర్త్, సముద్రము, పర్యావరణ శాస్త్ర ఆచార్యులు కిషోర్ కుమార్ విచ్చేసి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ "ఏప్రియల్ 22వ తారీఖు నాడు ప్రపంచ ధరిత్రి దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారు. పర్యావరణ పరిరక్షణకు మద్దతును ప్రదర్శించడానికి ప్రపంచవ్యాప్తంగా జరుపుకునే వార్షిక కార్యక్రమం ఎర్త్ డే. భవిష్యత్ తరాల కోసం మన గ్రహాన్ని కాపాడుకోవడంలో మన బాధ్యతను ఇది గుర్తు చేస్తుంది. కాలుష్యం, అటవీ నిర్మూలన, వాతావరణ అంతరించిపోతున్న జాతులు వంటి పర్యావరణ సమస్యల గురించి అవగాహన పెంచడానికి ధరిత్రి దినోత్సవాన్ని జరుపుకుంటారు. ఇది వ్యక్తులు, సంఘాలు మరియు ప్రభుత్వాలు భూమి యొక్క సహజ వనరులను సంరక్షించడానికి రక్షించడానికి చర్యలు తీసుకోవాలని ప్రోత్సహిస్తుంది. స్థిరమైన పద్ధతులు విధానాల కోసం ప్రజలను ఏకతాటిపైకి తెస్తుంది కాబట్టి ధరిత్రి దినోత్సవం చాలా కీలకం. పర్యావరణ అవగాహన క్రియాశీలతను ప్రోత్సహించడం ద్వారా, సానుకూల మార్పును ప్రేరేపించడంలో మానవాళికి గ్రహానికి మధ్య లోతైన సంబంధాన్ని పెంపొందించడంలో ధరిత్రి దినోత్సవం కీలక పాత్ర పోషిస్తుంది. మొదటి ధరిత్రి దినోత్సవాన్ని ఏప్రిల్ 22, 1970న జరుపుకున్నారు ఆధునిక పర్యావరణ ఉద్యమాన్ని ప్రారంభించిన ఘనత దీనికి దక్కింది. 55 సంవత్సరాలుగా, ఎర్త్ డే అనేది కీలకమైన పర్యావరణ సమస్యలను పరిష్కరించడానికి చర్యలు తీసుకోవడానికి ప్రజలను విద్యావంతులను చేయడంలో సమీకరించడంలో ప్రపంచాన్ని నడిపించింది. మేము గ్రహంయొక్క ఆరోగ్యంకోసం ప్రపంచవ్యాప్త న్యాయవాదులు, మన గాలి, మహాసముద్రాలు, నేల, పర్యావరణ వ్యవస్థలు, వన్యప్రాణులు మానవ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని పిలుపునిస్తున్నాము. ఈ సంవత్సరం నినాదం 'మన శక్తి-మన గ్రహం'.

ఏప్రిల్ 22, 2025 భూమి దినోత్సవం యొక్క 55వ వార్షికోత్సవాన్ని గుర్తు చేస్తుంది. 192 దేశాలు ప్రపంచవ్యాప్తంగా ఒక బిలియన్ కంటే ఎక్కువ మంది ప్రజలు పాల్గొనే అవకాశం ఉంది, ఇది అన్ని వర్గాల ప్రజలను మెరుగైన భవిష్యత్తు కోసం కలిసి పనిచేయడానికి భూమి దినోత్సవం యొక్క దీర్ఘకాల సమావేశ శక్తిని ప్రదర్శిస్తుంది. అట్టడుగు స్థాయి ప్రజల శక్తి ఎల్లప్పుడూ భూమి దినోత్సవం యొక్క గుండె వద్ద ఉంది. వ్యక్తులు ఒక ఉమ్మడి ఉద్దేశ్యంతో ఐక్యమైనప్పుడు, వారు అత్యంత పాతుకుపోయిన వ్యవస్థలు పరిశ్రమలను కూడా అధిగమించగలరు కాబట్టి ఇది నమూనా-మార్పు మార్పుకు ఉత్ప్రేరకం. మనం ఈ మైలురాయిని సమీపిస్తున్నప్పుడు, మనం ఒక పరివర్తనాత్మక వాస్తవికతను జరుపుకుంటాము పునరుత్పాదక సౌర, పవన మరియు ఇతర సాంకేతిక పరిజ్ఞానాల ద్వారా మొత్తం గ్రహం కోసం శుభ్రమైన, చవకైన అపరిమిత శక్తిని సృష్టించడానికి మనకు అవసరమైన పరిష్కారాలు మన పరిధిలో ఉన్నాయి. ఈ 2025 ధరిత్రి దినోత్సవం నాడు, అందరికీ ఆరోగ్యకరమైన, స్థిరమైన, సమానమైన సంపన్నమైన భవిష్యత్తును నిర్మించడానికి పునరుత్పాదక శక్తిని ఉపయోగించుకోవడానికి కట్టుబడి ఉందాం, ఇప్పుడే పునరుత్పాదక శక్తికి కట్టుబడి ఉందాం. 2030 నాటికి ట్రిపుల్ రెన్యూవబుల్ జనరేషన్ అనేది మన లక్ష్యం. పరిశుభ్రమైన శక్తిని ఎంచుకోవడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు పునరుత్పాదక శక్తి మానవతా విప్లవానికి నాంది పలికింది - చరిత్రలో మొదటిసారిగా, అందరికీ దాదాపు అపరిమిత, తక్కువ ఖర్చుతో కూడిన శక్తిని అందించే మార్గం మనకు ఉంది. 3.8 బిలియన్ల ప్రజల తలసరి విద్యుత్ వినియోగం ఆధునిక శక్తి కనిష్ట కు చేరుకోలేదు, అంటే అటువంటి వినియోగం 1,000 కిలోవాట్-గంటలు కంటే తక్కువగా ఉంది - పేదరికాన్ని తగ్గించే పరిమితి. పునరుత్పాదక శక్తి ఈ పరిస్థితిని మార్చగలదు, తద్వారా జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తుంది మరియు ఆరోగ్య ఫలితాలను మెరుగుపరుస్తుంది. శిలాజ ఇంధనాలను కాల్చడం వల్ల కలిగే వాయు కాలుష్యాన్ని తగ్గించడం వల్ల ఉబ్బసం, బ్రోన్కైటిస్, గుండెపోటు మరియు స్ట్రోక్‌లతో సహా శ్వాసకోశ హృదయ సంబంధ వ్యాధుల ప్రమాదాన్ని గణనీయంగా తగ్గించవచ్చు. ముఖ్యంగా మహిళలు వాయు కాలుష్యం నీటి కాలుష్యం యొక్క ప్రతికూల ప్రభావాలకు గురవుతారు, ఈ బెదిరింపులు రొమ్ము క్యాన్సర్, అండాశయ వ్యాధులు తల్లి ఆరోగ్యంతో సమస్యల ప్రమాదాన్ని పెంచుతాయి. తగ్గిన గ్రీన్‌హౌస్ వాయు ఉద్గారాలు వేడిగాలులు, వరదలు అంటు వ్యాధుల వ్యాప్తి వంటి వాతావరణ మార్పులతో సంబంధం ఉన్న ప్రమాదాలను తగ్గించడంలో సహాయపడతాయి. కాలుష్యం, వాతావరణ మార్పు, శబ్ద కాలుష్యం పర్యావరణ విపత్తులతో ముడిపడి ఉన్న ఒత్తిడి మరియు ఆందోళనను తగ్గించడం ద్వారా మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరచవచ్చు. నీటి కాలుష్యాన్ని తగ్గించడం నీటి నాణ్యతను మెరుగుపరచడం వల్ల నీటి ద్వారా సంక్రమించే వ్యాధుల ప్రమాదాన్ని గణనీయంగా తగ్గించవచ్చు. కాలుష్య సంబంధిత వ్యాధులతో సంబంధం ఉన్న ఆరోగ్య సంరక్షణ ఖర్చులను తగ్గించడం వల్ల ఆరోగ్య సంరక్షణ వ్యవస్థలపై ఒత్తిడి తగ్గుతుంది వైద్య ఖర్చులు తగ్గుతాయి. పునరుత్పాదక శక్తిని విస్తరించడం వల్ల చాలా ఆర్థిక ప్రయోజనాలు ఉన్నాయి. పునరుత్పాదక శక్తికి ఈ లోతైన వేగంగా మారుతున్న మార్పు కేవలం పర్యావరణ అవసరం మాత్రమే కాదు - ఇది ఒక ఆర్థిక విప్లవం. ఇది పరిశ్రమ, రవాణా వ్యవసాయం అంతటా ఆవిష్కరణలను నడిపిస్తుంది, మరిన్ని సాంకేతిక పురోగతులను ప్రోత్సహిస్తుంది ప్రపంచవ్యాప్తంగా మిలియన్ల కొద్దీ కొత్త ఉద్యోగాలు అవకాశాలను సృష్టిస్తుంది.2022లో విడుదలైన 13వ జాతీయ సౌర ఉద్యోగాల జనాభా లెక్కల ప్రకారం అంతటా 263,883 మంది సౌరశక్తి కార్మికులు తయారీ, సంస్థాపన, పంపిణీ నిర్వహణ కోసం పనిచేస్తున్నారు, ఇది 2021తో పోలిస్తే సౌర ఉద్యోగాలలో 3.5% వృద్ధిని సూచిస్తుంది. పునరుత్పాదక శక్తి ఒక భారీ ఆర్థిక అవకాశాన్ని సూచిస్తుంది ప్రపంచవ్యాప్తంగా 14



మిలియన్ల కొత్త ఉద్యోగాలను సృష్టిస్తుంది. 2023లో, ప్రపంచవ్యాప్తంగా పునరుత్పాదక ఇంధనం విలువ %వి%1.21 ట్రిలియన్లు 2024 నుండి 2030 వరకు ఏటా 17.2% పెరుగుతుందని అంచనా వేయబడింది. ద్రవ్యోల్బణ తగ్గింపు చట్టం ద్వారా క్లీన్ ఎనర్జీలో పెట్టుబడులు 2022 - 2030, బిలియన్ల కొద్ది డబ్బు సేవ్ చేయగలము. ఈ 2025 ధరిత్రీ దినోత్సవం నాడు, మనందరికీ ఆరోగ్యకరమైన, స్థిరమైన, సమానమైన సంపన్నమైన భవిష్యత్తును నిర్మించడానికి పునరుత్పాదక శక్తిని ఉపయోగించుకోవడానికి కట్టుబడి ఉందాం. సౌర, పవన, జల విద్యుత్, టైడల్ లేదా జియోథర్మల్ ఏదైనా పునరుత్పాదక ఇంధన వనరులకు వేగవంతమైన పరివర్తనకు మద్దతు ఇవ్వండి స్వీకరించండి. ఈ సందర్భంగా అందరిచేత పర్యావరణ పరిరక్షణకు తోడ్పడతానని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు శ్రీనివాస్, రజని, విద్యార్థులు ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యుడు పాలం శ్రీను, జిల్ మల్లేష్, కొండా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ ఫలితాల్లో క్రాంతి జూనియర్ కాలేజ్ విద్యార్థుల ప్రభంజనం ..

- విద్యార్థులకు ప్రత్యేక అభినందనలు తెలియజేసిన విద్యా సంస్థల చైర్మన్ వాసిరెడ్డి సునీత , కరెస్పాండంట్ సంక్రాంతి రవి కుమార్





ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 22/ వైరా (అక్షరంన్యూస్ )
2025 సీనియర్ ఇంటర్ ఫలితాల్లో రాష్ట్ర స్థాయిలో ఎంపీసీ విభాగం లో షేక్. సానియా 989/1000.. షేక్. రియాజ్ 986/1000..బైపీసీ విభాగంలోజి. భాగ్య లక్ష్మి 943/1000..షేక్. నగీనా 920/1000.. సిఈసి విభాగంలో ఎం.గౌతమీ 933/1000..ఎం. శ్రావణి 909/1000హేచ్.ఈ.సి విభాగంలోఎం డి. ఫరీనా 826/1000ప్రథమ సంవత్సరంలో..ఎంపీసీ విభాగంలోషేక్. రూబీనా 442/ 440..ఎం. నాగ స్రవంతి 423/440.. బైపీసీ విభాగంలోతేజ శ్రీ 389/440.. సీఈసి విభాగంలోషేక్. అప్సనా 394.. షేక్. అప్సనా బేగం 389మార్కులు సాధించరని విద్యా సంస్థల డైరెక్టర్ సంక్రాంతి సంయోగిత ఒక ప్రకటనలో తెలిపారు. అనంతరం..విద్యా సంస్థల చైర్మన్ వాసిరెడ్డి సునీత కరెస్పాండంట్ సంక్రా%శీ%తి రవి కుమార్ ప్రత్యేక అభినందనలు తెలిపారు. ప్రిన్సిపాల్ కృష్ణ రావు, లింగ రావు, అధ్యాపకులు వేణు, రాము, చైతన్య, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## విజ్ఞాన్ స్కూల్లో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే వేడుకలు..



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 22/ వైరా (అక్షరంన్యూస్ ) వైరా మండల కేంద్రంలోని విజ్ఞాన్ పబ్లిక్ స్కూల్ లో మంగళవారం గ్రాడ్యుయేషన్ డే ను ఘనంగా నిర్వహించారు. నర్సరీ నుండి 7 వ తరగతి వరకు గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకలలో నర్సరీ నుండి 7 వ తరగతి వరకు గల విద్యార్థులు చాలా ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ జయప్రకాష్ మాట్లాడుతూ పిల్లలకు గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమం ద్వారా మంచి ఉల్లాసాన్ని అందించడానికి ఏర్పాటు చేసినట్టు వివరించారు. ఇందుకు సహకరించిన తల్లిదండ్రులకు ధన్యవాదాలు తెలియజేశారు. పాఠశాలలో గ్రాడ్యుయేషన్ డే వేడుకలు నిర్వహించడం పట్ల విద్యార్థుల హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులు మాట్లాడుతూ ..వేడుకలలో విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. ఇంత చిన్న పిల్లలకి గ్రాడ్యుయేషన్ డే అనేది మేము ఎప్పుడూ చూడలేదు డిగ్రీలు చదువుతేనే గ్రాడ్యుయేట్ పట్టా ఇచ్చేవాళ్ళు. అన్ని విజ్ఞాన్ పబ్లిక్ స్కూల్ పాఠశాల మాత్రం విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ డే ని ఏర్పాటు చేసి వాళ్ళని ప్రోత్సహిస్తున్న పాఠశాల యాజమాన్యానికి అభినందనలు తెలియజేశారు. పిల్లలు ఇంత చిన్న వయసులోనే జనరల్ నాలెడ్జ్ సంబంధించిన విషయాలు నేర్చుకోవడం చాలా అద్భుతంగా ఉంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యజమాన్యం, ఉపాధ్యాయులు,విద్యార్థులు, సిబ్బంది,తదితరులు. పాల్గొన్నారు..

## చంద్రయ్య వ్యవసాయ భూమిని ఆక్రమించాలని చూస్తే ఊరుకునేది లేదు...

**సిపిఎం మండల కార్యదర్శి మహేందర్**



జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్)ఏప్రిల్ 22:
భీమగోని చంద్రయ్యకు చెందిన వ్యవసాయ భూమిని కొందరు ఆక్రమించుకోవాలని ప్రయత్నిస్తున్నారని, ఆక్రమించాలని చూస్తే ఎట్టి పరిస్థితుల్లో ఊరుకునేది లేదని సిపిఎం మండల కార్యదర్శి గంగాపురం మహేందర్ అన్నారు. మండలంలోని ఖిలాషాపూర్ లో ఉన్న భీమగోని చంద్రయ్యకు చెందిన వ్యవసాయ భూమిని సిపిఎం మం డల కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి గంగాపురం మహేందర్ మాట్లాడుతూ మండలంలోని ఖిలాషాపూర్ 207 సర్వే నెంబర్లో భీమగోని చంద్రయ్యకు చెందిన సుమారు 1.20 ఎకరాల వ్యవసాయ భూమిని ఇదే గ్రామానికి చెందిన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ అధికారి చిన్న కోడలు ఆక్రమించు కోవాలని ప్రయత్నించడం ఎంత వరకు సమంజసమని ఆవేదన వ్యక్తం చేశారు. ఎవరు లేని సమయంలో సుమారు 30 మ%శీ%దితో ట్రాక్టర్లలో తెచ్చిన కనీలను, ఎక్స్కవేటర్ ద్వారా నాటించి 1.20 ఎకరాల భూమిని ఆక్రమించుకోవడానికి ప్రయత్నించిందని, భీమగోని చంద్రయ్య సుమారు 50 సంవత్సరాల నుండి ఇదే వ్యవసాయ భూమిని సాగు చేస్తు జీవనోపాధి పొందుతున్నాడని అన్నారు. అహంభావంతో ఆక్రమంగా ఇతరుల భూములను ఆక్రమించుకోవడానికి ప్రయత్నించడం సరైన పద్ధతి కాదని, ఇప్పటికైనా ఆమె తన పద్ధతిని మార్చుకోవాలని, లేని పక్షంలో సిపిఎం ఆధ్వర్యంలో పేదలకు అండగా నిలుస్తూ పెద్ద ఎత్తున అందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో నామాలగిరి, సాగ యాదగిరి, బక్క ఎల్లయ్య, వంగాల ఎల్లేష్, గోపగోని వెంకటేశ్వర్లు, భీమగోని చంద్రయ్య, విజయ, శ్రీధర్. మధుసూదన్ రెడ్డి, ప్రవీణ్, ప్రశాంత్, నవీన్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి కెసిఆర్‌పై వాక్యలు అర్థరహితం

- తెలంగాణ ప్రజల్లో టిఆర్ఎస్ చెరగని ముద్ర
- మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్



పెద్దపల్లి ప్రతినిధి ఏప్రిల్ 22 అక్షరం న్యూస్
తెలంగాణ రాష్ట్ర సాధకుడు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పై ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు అర్థరహితంగా ఉన్నాయని మాజీ మత్రి కొప్పుల ఈశ్వర్ తీవ్రంగా ఖండించారు. టిఆర్ఎస్ పార్టీ అంటేనే తెలంగాణ రాష్ట్ర ప్రజల మనస్సుల్లో చెరగని ముద్ర వేసుకున్న పార్టీ అని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఓ ప్రకటన విడుదల చేశారు.. ఆయన మాటల్లోనేఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడి మాటలు చూస్తే సమాజం సిగ్గుతో తల దించుకునే మాట్లాడం జరిగింది.. కెసిఆర్ పైన అనేక రకాలుగా వ్యంగ్యంగా విమర్శలు చేయడం జరిగింది
ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి యువకుడు ఎన్నారై ఏదైనా మాట్లాడేటప్పుడు కొంచెం జ్ఞానంతో మాట్లాడాలని హితవు పలికారు. బుద్ధి ఉన్నోడు బిఆర్ఎస్ పార్టీకీ ఓటు వేస్తాడా, బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ఒక అజ్ఞాన రహిత మాట్లాడాలని అన్నారు .అసలు ప్రజా క్షేత్రంలో ఏం జరుగుతుందో తలుసా, ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వం గురించి ఏమనుకుంటారో మీకు తెలుసా అని కొప్పుల ఈశ్వర్ ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎంత చీకొడుతు శాపనార్థాలు పెడుతుంటే మీరు బిఆర్ఎస్ పార్టీ పై కెసిఆర్ పై కెటిఆర్ పైన ఈ రకమైన చౌకబారు, చిల్లర మాటలు మాట్లాడం ఆకాశం మీద ఉమ్మి వేసే ప్రయత్నం లాంటిదే అని అన్నారు రజతోత్సవ సభ టిఆర్ఎస్ కా బిఆర్ఎస్ కా అని మాట్లాడావు టిఆర్ఎస్ ఉద్యమ పార్టీ ఇప్పుడు బిఆర్ఎస్ గా మారింది, తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ తెలుసు..!
ఆనాడు ఎంత గొప్పగా తెలంగాణ సాధన లో టిఆర్ఎస్ పార్టీ పాత్ర పోషించిందో తెలంగాణ ప్రజానికానికి తెలుసు..!
టిఆర్ఎస్ పార్టీ అంటేనే తెలంగాణ రాష్ట్ర ప్రజల మనస్సుల్లో చెరగని ముద్ర వేసుకున్న పార్టీ
ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి తెలంగాణ రాక ముందు ఏ పరిస్థితులు ఉన్నాయో నీకు తెలుసా, నీళ్ళు ఉన్నాయా, కరెంటు, వ్యవసాయం సాఫీ సాగిందా, వేల కొలది రైతులు ఆత్మహత్యలు చేసుకున్న విషయం ఏలా మర్చిపోతారు, పాలమూరు, నిజామాబాద్, ఆదిలాబాద్ జిల్లాల నుంచి వేల మంది కార్మికులు ఇతర దేశాలకు వలసలు పోయిన సంఘటన మర్చిపోతారా..?
ఇవన్నీటిని ఫ్రీ చేసిన ప్రభుత్వం కెసిఆర్ ప్రభుత్వం
ఇవన్ని మీ కళ్ళకు కనిపించడం దురదృష్టకరం అని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు.!
ప్రజానాయకులు గా, పార్లమెంటు సభ్యుడు ఉన్న చామల కిరణ్ కుమార్ రెడ్డి గారు మీకే ఇలాంటి విషయాల పట్ల అవగాహన లేకపోవడం చాలా బాధాకరం..!
కెసిఆర్ గారు చరిత్ర ఎందుకు మిగిలిపోవాలి అనడానికి ఒకే సమాధానం, భారత దేశం లో ఎక్కడ లేని రైతు బంధు అమలు పరిచింది కెసిఆర్ గారు, 24 గంటల కరెంటు సరఫరా ను ఫ్రీ గా రైతులకు అందించింది కెసిఆర్ ప్రభుత్వం, కెసిఆర్ కిట్, గురుకుల పాఠశాలు, 2 వేల ఫించన్, వైద్య రంగంలో తీసుకొచ్చిన అనేక రకాల మార్పులు, 20 వేల ఉద్యోగ కల్పన, గ్రామాల్లో జరిగిన అభివృద్ధి కావచ్చు, చెప్పుకుంటు పోతే ఎన్ని కార్యక్రమాలు కెసిఆర్ ప్రభుత్వం లో జరిగాయో, అసలు సోయా ఉండి మాట్లాడుతున్నారా..?తెలంగాణ రాష్ట్రాన్ని సోనియా గాంధీ ఇచ్చిందని మాట్లాడుతున్నారు, సోనియా గాంధీ ఇవ్వడానికి అనేక ఉన్నాయి, ఎన్ని ఉద్యమాలు, ఎన్ని త్యాగాలు, ఎంత మంది బలిదానాలు, ఎంత మంది శవాలపై నడిచి తప్పని పరిస్థితుల్లో తెలంగాణ రాష్ట్రాన్ని ప్రకటించింది,
ఉద్యమాలతో సాధించుకున్న తెలంగాణను సోనియా గాంధీ జేబు లో నుండి తీసి ఇచ్చినట్టుగా మాట్లాడుతున్నారు ఈ రాష్ట్రాన్ని కెసిఆర్ 8 లక్ష కోట్ల అప్పులు చేసిందని మాట్లాడితిరి, హరిష్ రావు గారు శాసన సభ లో క్లియర్ గా తీసుకున్న అప్పుల ఎంత, జరిగిన అభివృద్ధి ఎంత..? ఆస్తులు ఎంత..? వివరించడం జరిగింది, 4 లక్షల 17 కోట్లు అని సభకు సమర్పించిన తర్వాత కూడా ప్రెస్ మీట్ పెట్టి, మళ్లీ అదే పాట పాడుతున్నారు..కెసిఆర్ గారు 10 సంవత్సరాల్లో 4 లక్షల 17 కోట్లు అప్పు అయితే, కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంవత్సరం తిరగకుండానే 1 లక్ష 58 వేల కోట్లు చేసిన ముఖ్యమంత్రిని ఏమనాలో ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ప్రజలకు సమాధానం చెప్పాల్సిన అవసరం ఉంది ఇవన్ని చరిత్ర చెబుతున్న సత్యాలు మీ అవునన్నా కాదన్నా 27 తేదీ జరగబోయే 25 సంవత్సరాల రజతోత్సవ సభ లక్షలాదిగా ప్రజలు తరలివచ్చి విజయవంతం చేస్తారని,కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడే మాటలు పిట్టలదొర మాటలు, మీ చెప్పేటివి అబద్దాల మాటలు,, అబద్దాలు చెప్పి తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిండ్రు ఇంకా అబద్దాలపై జీవిస్తున్నారు
తెలంగాణ రాష్ట్రాన్ని దోచుకుంటున్నది కాంగ్రెస్ ప్రభుత్వం, ఈ పీసీ కి ఆపేసి ఏ మంత్రికి ఆ మంత్రి, ఎమ్మెల్యేకు ఆ ఎమ్మెల్యే టార్గెట్లు పెట్టుకొని దోచుకుంటున్నారు మీరు మాకు నీతులు చెప్పే అటువంటి స్థాయిలో లేరు ప్రజలు మిమ్మల్ని ఈ ప్రభుత్వానికి కనీసమైన గౌరవం లేదు, రానున్న రోజుల్లో ప్రజాక్షేత్రంలో తిరుగులేని పరిస్థితి, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి గారు మీరు యువకులు ఇలాంటి చిల్లర మాటలు మాట్లాడి ఉన్న విలువను తీసుకోవద్దని హెచ్చరించారు.

# తొలిమెట్టు కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయాలి

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- ఎఫ్.ఎల్.ఎన్ కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్



పెద్దపల్లి, ప్రతినిధి ఏప్రిల్-22: అక్షరం న్యూస్
ప్రాథమిక విద్యార్థుల అభ్యాసన సామర్థ్యాలను పెంపొందించడం కోసం రూపొందించిన తొలిమెట్టు కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయాలని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి అన్నారు. మంగళవారం లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో తొలిమెట్టు కార్యక్రమాన్ని నిర్వహించిన ఉపాధ్యాయులకు ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో పాల్గొన్నారు.
ఈ సమావేశంలో లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ,లి 2024-25 విద్యా సంవత్సరంలో తొలి మెట్టు కార్యక్రమం ద్వారా ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఇంగ్లిష్, తెలుగు చదవడం రాయడం, గణితం లో కనీస అభ్యాసన సామర్థ్యం అందించేందుకు ఉపాధ్యాయులు చేసిన కృషి ప్రశంసనీయమని కలెక్టర్ అభినందించారు. ఉపాధ్యాయులు ఇదే స్ఫూర్తితో రాబోయే విద్యా సంవత్సరంలో కూడా మరింత మెరుగ్గా ప్రాథమిక విద్యార్థుల అభ్యాసన సామర్థ్యాలను మెరుగు పరిచేందుకు ప్రత్యేక శ్రద్ధతో కృషి చేయాలని కలెక్టర్ సూచించారు.
తొలిమెట్టు కార్యక్రమం విజయవంతంగా అమలు చేయడంలో కృషిచేసిన ప్రధాన ఉపాధ్యాయులకు, ఉపాధ్యాయులకు కలెక్టర్ అభినందిస్తూ సర్టిఫికెట్ ను పంపిణీ చేశారు. అనంతరం జూన్ నెలలో పదవి విరమణ పొందుతున్న కల్వచర్ల కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు శోభన్ రావు, మల్యాల జ.డ్పి.హెచ్.ఎస్ ప్రధాన ఉపాధ్యాయులు సత్య లక్ష్మి లను కలెక్టర్ సన్మానించారు.
ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి, పాఠశాల అకడమిక్ అధికారి పీఎం షేక్, మండల విద్యాశాఖ అధికారులు, ప్రాథమిక పాఠశాలల ప్రధాన ఉపాధ్యాయులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ లబ్ధిదారులు జాబితాలో గృహలక్ష్మి లబ్ధిదారులకు అవకాశం కల్పించాలి..

- రైతుల సమస్యలు పరిష్కరించాలి..
- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- ఎమ్మెల్సీ తాతా మధు ,సత్తుపల్లి
- మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 22 (అక్షరంన్యూస్)
ఇందిరమ్మ లబ్ధిదారులు జాబితాలో గృహలక్ష్మి లబ్ధిదారులకు అవకాశం కల్పించాలని మంగళవారం ఖమ్మం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ని కలసిన ఎమ్మెల్సీ తాతా మధు ,సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రాజకీయ నాయకులు జోక్యం చేసుకుంటున్నారని, రాజకీయాలకు అతీతంగా కొనుగోలు కేంద్రాలలో రైతులకు సరైన న్యాయం చేకూరేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ను కోరారు..16 ,38 సన్నరకం వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలలో ధాన్యాన్ని సేకరించాలి,కానీ కొనుగోళ్లు కేంద్రాల్లో 16,38 సన్నరకం ధాన్యం కొనుగోలు జరగటం లేదు,ఈ సమస్యను కూడ కలెక్టర్ దృష్టి కు తీసుకు వెళ్లడం జరిగిందన్నారు. వీరితోపాటు పెనుబల్లి మండలం బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కనగాల వెంకటరావు, మాజీ జెడ్పిటిసి సభ్యులు చక్కిరాల మోహన్రావు, మాజీ పెనుబల్లి మండలం ప్రెసిడెంట్ సంఘం ల అధ్యక్షుడు మందడపు అశోక్ కుమార్ ఉన్నారు.

# అత్యుత్తమ ఫలితాలు సాధించిన వైరా ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు

**విద్యార్థులను అభినందించిన..ప్రిన్సిపాల్ ఎల్ నవీన జ్యోతి**

ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 22/ వైరా (అక్షరంన్యూస్ )
2025 మార్చిలో నిర్వహించిన ఇంటర్మీడియట్ వార్షిక పబ్లిక్ పరీక్షల్లో, వైరా ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించినట్లు ప్రిన్సిపాల్ ఎల్ నవీన జ్యోతి తెలిపారు. మంగళవారం హైదరాబాదు లో ఇంటర్ బోర్డు విడుదల చేసిన ఇంటర్ ప్రథమ ద్వితీయ సంవత్సర పరీక్ష ఫలితాలలో ద్వితీయ సంవత్సరం బైపిసి సెకండియర్ విద్యార్థిని మౌనిక 951 మార్కులు సంపాదించిందని, ప్రథమ సంవత్సరంల ఎన్ మణి సంపన్న (హెచ్.ఈ.సి) 491 మార్కులతో అత్యుత్తమ ఫలితాలు సాధించడం జరిగిందని తెలిపారు . ఎంపీసీ సెకండియర్ లో టీ .సోమశేఖర్ 913 ,ఎస్.కె ఫజుల్ల ఎంపీసీ సెకండ్ ఇయర్లో 905, బైపీసీ ద్వితీయ సంవత్సరంలో టీ .మానస 901 మార్కులు, ఎంపీసీ సెకండియర్ లో బి గ్రీష్మా 900 మార్కులు సాధించినట్లు తెలిపారు. అతి సామాన్యమైన విద్యార్థులతో ఈ ఫలితాల సాధించినట్లు తెలిపారు. కళాశాలలో ప్రథమ సంవత్సర విద్యార్థులు 77 మంది పరీక్ష రాయగా 40మంది పాసయ్యారని, ద్వితీయ సంవత్సరంలో 84 మంది పరీక్షలు రాయిగా 44 విద్యార్థులు పరీక్ష పాస్ అయ్యారని తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల టీచింగ్, నాన్ టీచింగ్, సిబ్బంది అందరి తరపున విద్యార్థులందరికీ అభినందనలుప్రిన్సిపాల్ ఎల్. నవీన జ్యోతి తెలియజేశారు.

# రైల్వే స్టేషన్ ఆధునికీకరణ పనులను వేగంగా పూర్తి చేయండి..





- ప్రయాణికులకు అసౌకర్యం కలగకుండా చూసుకోవాలి ..
- సంబంధిత అధికారులు, కాంట్రాక్టర్ కు
- ఖమ్మం ఎంపీ రఘురాంరెడ్డి ఆదేశం ..
- రైల్వే స్టేషన్ లో ఎస్కులేటర్, ఇతర నిర్మాణాల పరిశీలన ..
- స్టేషన్ ఎదుట స్టాల్ లో కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి టీ తాగిన పార్లమెంట్ సభ్యులు రామసహాయం ..

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 22 (అక్షరంన్యూస్)

ఖమ్మం: జిల్లా కేంద్రంలోని రైల్వే స్టేషన్ ఆధునికీకరణ పనులను ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి మంగళవారం పరిశీలించారు. స్టేషన్ లో ఎ్ ల కొత్తగా చేపట్టిన ఎస్కులేటర్ల నిర్మాణ పనుల పురోగతిని.. ఎస్ఎస్ఈ అఖిల్, సీసీఐ ఎండీ.జావిద్, ఇతర రైల్వే అధికారులు మోహన్ కుమార్, అనిల్ కుమార్ తదితరులను అడిగి తెలుసుకున్నారు.

### ఎండాకాలం కదా.. జాప్యం చేయకండి..

గతంలో తాను తనిఖీ చేశానని, మార్చి కల్లా పూర్తి చేస్తామని అప్పుడు మాటిచ్చారని.. ఇంకా ఎందుకు పూర్తి కాలేదని ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి ప్రశ్నించారు. దూర ప్రాంతాలకు వెళ్లే.. ప్రయాణికులు ఇబ్బంది పడకుండా చూసుకోవాలని, అసౌకర్యం కలగనివ్వొద్దని అన్నారు. ఎస్కులేటర్, ఇతర నిర్మాణ పనులను పరిశీలించారు. ఎండాకాలం కావడంతో.. అధిక ఉష్ణోగ్రతలు ఉన్నాయని, స్టేషన్ లోపల నిర్మాణాలతో ప్రయాణికులు వేచి ఉండేందుకు అసౌకర్యం చెందుతుంటారని, జాప్యం లేకుండా.. వేగంగా పనులన్నీ పూర్తి చేయాలని ఆదేశించారు.

### మస్త్.. చాయ్..

రైల్వే స్టేషన్ ఎదుట ఓ టీ స్టాల్ వద్దకు ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి వెళ్లి.. కాంగ్రెస్ పార్టీ నాయకులు, శ్రేణులతో కలిసి చాయ్ తాగారు. చాయ్ అచ్ఛీ హై.. మస్త్.. (టీ.. చాలా బాగుంది..) అంటూ కితాబునిచ్చారు.ఈ కార్యక్రమాల్లో..: కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, పలువురు ప్రజాప్రతినిధులు, ఐఎన్టీయూ సీ నాయకులు, మున్సిపల్ కార్పొరేటర్లు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# విజ్ఞాన్ స్కూల్లో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే వేడుకలు..



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 22 /వైరా (అక్షరంన్యూస్)

వైరా మండల కేంద్రంలోని విజ్ఞాన్ పబ్లిక్ స్కూల్ లో మంగళవారం గ్రాడ్యుయేషన్ డే ను ఘనంగా నిర్వహించారు.నర్సరీ నుండి 7 వ తరగతి వరకు గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఈ వేడుకలలో నర్సరీ నుండి 7 వ తరగతి వరకు గల విద్యార్థులు చాలా ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ జయప్రకాష్ మాట్లాడుతూ పిల్లలకు గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమం ద్వారా మంచి ఉల్లాసాన్ని అందించడానికి ఏర్పాటు చేసినట్టు వివరించారు. ఇందుకు సహకరించిన తల్లిదండ్రులకు ధన్యవాదాలు తెలియజేశారు. పాఠశాలలో గ్రాడ్యుయేషన్ డే వేడుకలు నిర్వహించడం పట్ల విద్యార్థుల హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులు మాట్లాడుతూ ..వేడుకలలో విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు.ఇంత చిన్న పిల్లలకి గ్రాడ్యుయేషన్ డే అనేది మేము ఎప్పుడూ చూడలేదు డిగ్రీలు చదువుతేనే గ్రాడ్యుయేట్ పట్టా ఇచ్చేవాళ్ళు. అన్ని విజ్ఞాన్ పబ్లిక్ స్కూల్ పాఠశాల మాత్రం విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ డే ని ఏర్పాటు చేసి వాళ్ళని ప్రోత్సహిస్తున్న పాఠశాల యాజమాన్యానికి అభినందనలు తెలియజేశారు. పిల్లలు ఇంత చిన్న వయసులోనే జనరల్ నాలెడ్జ్ సంబంధించిన విషయాలు నేర్చుకోవడం చాలా అద్భుతంగా ఉంది అని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల యజమాన్యం, ఉపాధ్యాయులు,విద్యార్థులు, సిబ్బంది,తదితరులు. పాల్గొన్నారు..

# నేడే కంట మహేశ్వర స్వామి ప్రాణ ప్రతిష్ట..





- మహా అన్నదానం..
- హాజరుకానున్న ..వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్
- పలువురు గౌడ సంఘ రాష్ట్ర, జిల్లా నాయకులు

ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 22 (అక్షరంన్యూస్)

శ్రీ బాలాజీ ఎస్టేట్ అధినేత వత్సవాయి రవి స్వగ్రామమైన ఖమ్మం జిల్లా, కొణిజర్ల మండలం, కొండవనమాల గ్రామంలో వారి కుల దైవం

కంట మహేశ్వర స్వామి సురమాంబాదేవి విగ్రహ ప్రతిష్ట నేడు ఉదయం7:54 గంటలకు ప్రాణ ప్రతిస్ట జరగనుందని వత్సవాయి రవి తెలిపారు. ఈ కార్యక్రమానికి స్థానిక వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్



నాయక్ పలువురు గౌడ సంఘ రాష్ట్ర, జిల్లా నాయకులు హాజరుకానున్నట్లు ఆయన తెలిపారు. మహోత్సవాల్లో భాగంగా మంగళవారం ఉదయం ఇంటింటా జలబిందెలు తీయటం జరిగిందాన్నారు. గుడి వద్ద గణపతి పూజ, పుణ్యా వచనం, మండపారాధన, నవగ్రహ పూజ, వాస్తు పూజ, గండ దీపం,గణపతి హెూమం కంఠమహేశ్వర స్వామి సురమాంబ దేవి హెూమం, కుంకుమ పూజ దీపోత్సవం జరిగిందని ఆయన తెలియజేశారు. విగ్రహ ప్రాణ ప్రతిష్ట అనంతరం మధ్యాహ్నం మహా అన్నదాన కార్యక్రమం జరగనుందన్నారు. కావున ఈ మహా అన్నదాన కార్యక్రమానికి అనేకమంది హాజరై దిగ్విజయం చేయాల్సిందిగా కోరారు. . సాయంత్రం గ్రామదేవతల పూజ,బోనాలు తీయడం, స్వామి కథ, స్వామి వారి కళ్యాణం జరగనుందని ఆయన తెలియజేశారు. స్వామివారి కల్యాణంతో ప్రాణప్రతిష్ట తంతూ ముగుస్తుందని తెలిపారు.

# భూభారతి పథకం ద్వారా భూ సమస్యల పరిష్కారమే ప్రభుత్వ లక్ష్యం...

**శాసనసభ్యులు వైద్యులు భూక్య మురళి నాయక్.**



మహబూబాబాద్ బ్యూరో అక్షరం న్యూస్ ఏప్రిల్ 22.

భూభారతి పథకం ద్వారా అపరిస్కృతముగా ఉన్న భూ సమస్యల పరిష్కారమే ప్రభుత్వ లక్ష్యమని శాసనసభ్యులు వైద్యులు భూక్య మురళి నాయక్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి - చట్టం 25, అవగాహన సదస్సు మంగళవారం నియోజకవర్గంలోని భూపతిపేట గ్రామ రైతువేదిక లో శాసనసభ్యులు వైద్యులు భూక్య మురళీ నాయక్, జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.వీరబ్రహ్మంచారి, రెవెన్యూ డివిజనల్ అధికారి కృష్ణవేణి తెలంగాణ గీతం ఆలపించి, పిపిటి, చదివి వినిపించి రైతులకు భూ భారతి కొత్త ఆర్ఓఆర్ చట్టం - 2025 పై అవహన కల్పించారు.

ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ... గత ధరణి పోర్టల్ ద్వారా తాను కూడా స్వయంగా నష్టపోయానని, మన ప్రభుత్వం సామాన్య రైతులకు, ప్రజలకు న్యాయం జరిగే విధంగా ఉండేందుకు ముఖ్యమంత్రి ఈ భూభారతి నూతన రెవెన్యూ చట్టం ప్రవేశపెట్టడం జరిగిందని తెలిపారు. తద్వారా ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుందని ఆయన అన్నారు.గూడూరు మండల పరిధిలోని సీతానాగారం భూ సమస్యల పరిష్కారం నిమిత్తం అవసరమైతే ముఖ్యమంత్రితో స్వయంగా మాట్లాడతానని ఈ నూతన చట్టం ద్వారా వారికి పక్కాగా న్యాయం జరుగుతుందని అన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి రైతులకు, మహిళలకు, యువతకు అన్ని వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేస్తుందన్నారు.ధరణి సమయంలో రెవెన్యూ అధికారులు సామాన్య ప్రజలకు రైతులకు న్యాయం చేయలేక పోయారని ప్రస్తుతం ప్రవేశపెట్టిన ఈ చట్టం ద్వారా అప్పిళ్లు, దరఖాస్తుల స్థితిగతులు వేగంగా సేవలు అందుతాయన్నారు. ఈ సదస్సులో వ్యవసాయ శాఖ అధికారిని విజయనిర్మల, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నరేష్ రెడ్డి, ఏడిఏ శ్రీనివాస్, స్థానిక తహసిల్దార్ ఎంపిడిఓ వీరస్వామి, సంబంధిత అధికారులు, జిల్లా నాయకులు, మండల నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, రైతులు, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఇంటర్మీడియట్ ఫలితాల్లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను అభినందించిన కేశ్వపురం గ్రామ తాజా మాజీ సర్పంచ్ వనిగండ్ల అలేఖ్య అశోక్

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 22 /తల్లాడ (అక్షరంన్యూస్)

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విడుదలై చేసినటువంటి ఇంటర్మీడియట్ ప్రథమ ద్వితీయ సంవత్సరాల ఫలితాల్లో కేశవాపురం గ్రామం నుండి అత్యధిక మార్కులు సాధించినటువంటి 461/470మాదిరాజు దీప్తి శ్రీ, తల్లిదండ్రులు నాగరాణి వెంకటేశ్వర్లు విద్యార్థులను కేశ్వపురం గ్రామ తాజా మాజీ సర్పంచ్వనిగండ్ల అలేఖ్య అశోక్. అభినందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రవేశపెట్టిన తెలంగాణ గురుకులమైనార్టీ కళాశాల ఖమ్మం లో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ఫలితాల్లో అత్యధిక మార్కులు సాధించడం జరిగిందన్నారు.అదేవిధంగా సాద%శీ% అనుష్క 448/470తడికమల్ల సుస్మిత 417/470కోల లక్ష్మి నరసింహారావు 454/470అడపాల నాగ జస్వంత్ ద్వితీయ సంవత్సరంలో ఉత్తీర్ణులవడం జరిగింది . వీరందరూ భవిష్యత్తులో మంచి చదువులు చదువుకొని మంచి కొలువలు సాధించాలని మా మనస్ఫూర్తిగా కోరుకుంటూ వారికి ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలియజేశారు



# మాదిగల పెద్దన్న సిఎం రేవంత్ రెడ్డి ..

**మాదిగలకు 9% రిజర్వేషన్ కల్పించినందుకు సిఎం రేవంత్ రెడ్డి ధన్యావాదాలు తెలిపిన..మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ పిడమర్తి రవి**

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 22 /వైరా (అక్షరంన్యూస్ )

మాదిగల పెద్దన్న సిఎం రేవంత్ రెడ్డి మాదిగలకు 9% రిజర్వేషన్ కల్పించినందుకు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ధన్యవాదాలు తెలుపుతూ మంగళవారం వైరా నియోజకవర్గంలో మోదుగు నాగరాజు ఆధ్వర్యంలో మాదిగలకు 9% రిజర్వేషన్ కల్పించినందుకు రాష్ట్రవ్యాప్తంగా సంబరాలు జరుపుతూ వైరా నియోజకవర్గంలో స్వీట్లు

పంపిణీ కార్యక్రమానికి మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ పిడమర్తి రవి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాదిగ ల పక్షాన సిఎం రేవంత్ రెడ్డి కిధన్యవాదములు తెలిపారు.



ఈ కార్యక్రమంలో వక్కలగడ్డ చంద్రశేఖర్ మాదిగ రాజకీయ వేదిక అధ్యక్షులు మీసాల మహేష్ మోదుగు రవి రఘు పాల్గొన్నారు .

# భూభారతి పై అవగాహన సదస్సు... తాసిల్దార్ సునీత



ఓదెల,/ పెద్దపల్లి ఏప్రిల్ 22(అక్షరం న్యూస్ ) ఓదెల మండలం ప్రజలకు రైతులకు భూభారతి పై అవగాహన కార్యక్రమానికి జిల్లా పాలనాధికారి కోయ శ్రీహర్ష ఆధ్వర్యంలో రైతులకు ప్రజలకు అవగాహన కార్యక్రమం ఓదెల మండల రైతు వేదికలో నిర్వహించడం జరుగుతుందని గురువారం ఉదయం 10 గంటలకు నిర్వహించడం జరుగుతుందని ప్రజలు రైతులు అధిక సంఖ్యలో పాల్గొని భూభారతి అవగాహన సదస్సులో పాల్గొనాలని తాసిల్దార్ జె సునీత తెలిపారు.

## బీఆర్ఎస్ బహిరంగ సభను విజయవంతం చేయండి ఎంపీ వద్దిరాజు రవిచంద్ర పిలుపు...



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 22 (అక్షరంన్యూస్)

వరంగల్ లో ఈ నెల 27న జరుగనున్న బీఆర్ఎస్ బహిరంగ సభ కు కార్యకర్తలు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర పిలుపునిచ్చారు.ఖమ్మం లోనీ భూరానపురం నందు గల 51వ డివిజన్ లో అయిన కార్యకర్తల సమావేశం లో పాల్గొని ప్రసంగించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో చేసిన వాగ్దానాలను అన్నిటిలో విఫలం అయ్యిందని అయిన పేర్కొన్నారు. కాంగ్రెస్ ను గెల్పించిన ప్రజలే నేడు మోసపోయామని పెరుకుంటున్నారని, ఈ ప్రభుత్వం నీ గదే దీచేంతవరకు ఉద్యమించాలని పిలుపునిచ్చారు.వరంగల్ లో జరుగనున్న బహిరంగ సభ కు అధిక సంఖ్యలో తరలి వచ్చి సభ నీ విజయవంతం చేయాలని కోరారు బీఆర్ఎస్ జిల్లా నాయకులు శీలం శెట్టి వీరబద్రం 51వ డివిజన్ కార్పొరేటర్ శిలంశెట్టి రమాదేవి, బి ఆర్ స్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పేకాట స్థావరంపై పోలీసుల దాడి...

**రూ.30 వేలు స్వాదినం.. తొమ్మిది మంది అరెస్ట్.**



హుస్నాబాద్ /సిద్దిపేట ఏప్రిల్ 22(అక్షరం న్యూస్ )

హుస్నాబాద్ పట్టణ కేంద్రంలోని 4వ వార్డులో ఒక ఇంటిపై కొంత మంది పేకాట ఆడుతున్నారనే విశ్వసనీయ సమాచారం మేరకు హుస్నాబాద్ ఎస్ఐ తోట మహేష్ ఆధ్వర్యంలో మంగళవారం సాయంత్రం ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. అయితే పోలీసులు నిర్వహించిన తనిఖీలలో పేకాట ఆడుతూ 9 మంది పట్టువడగా వారిని అరెస్టు చేశారు. అరెస్టు అయిన వారి వద్ద నుండి రూ 30వేలు స్వాదీనం చేసుకున్నట్లు ఎస్ఐ తెలిపారు. ఎస్ఐ మహేష్ మాట్లాడుతూ మండలంలో ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడినా చూస్తూ ఊరుకోబోమని వారు ఎంతటి వారైనా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇలాంటి కార్యక్రమాలకు ఎవరు పాల్పడినా, పాల్పడినట్లు తెలిసిన వారు 100 లేదా 8712667352 నంబర్లను సంప్రదించాలన్నారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు.

## మిషన్ భగీరథ అధికారులతో సమావేశంలో పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ ఎప్రిల్ 22/ అక్షరం న్యూస్ : భద్రాచలం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మిషన్ భగీరథ గ్రిడ్ అధికారులతో సమావేశంలో పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు సమ్మర్ గ్రాంట్ నిధుల క్రింద మూడు మండలాలకు భద్రాచలం 72 లక్షలు,దుమ్ముగూడెం మండలం 1.23 లక్షలు,చర్ల మండలం 69.5 లక్షలు మొత్తం కలిపి 264.50 లక్షల రూపాయల నిధులు మంజూరు చేశారు. మరమ్మత్తు పనులు ఏదైనా ఉంటే వెంటనే పరిష్కారం చేసి ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా సాగునీటి సరఫరా చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజా ప్రతినిధులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన సంక్షేమ గురుకుల కళాశాలలో ఇంటర్మీడియట్ ఫలితాలలో 76.87 పర్సంటేజ్ సాధించిందని తెలిపిన ఐటిడిఏ పిఓ



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ ఎప్రిల్ 22/ అక్షరం న్యూస్ : గిరిజన సంక్షేమ గురుకుల కళాశాలలో 2024- 25 విద్యా సంవత్సరంలో ఇంటర్మీ డియట్ మొదటి సంవత్సరం,రెండవ సంవత్సరం విద్యార్థిని, విద్యార్థుల యొక్క పరీక్షా ఫలితాలు విడుదల అయ్యాయని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ మంగళ వారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో బాలికలు 808 మంది పరీక్షలు రాయగా 621 బాలికలు పాసయ్యారని, 187 మంది ఫెయిలయ్యారని, 76.87 పర్సంటేజ్ రావడం జరిగిందని, గత సంవత్సరం బాలికలు 74.65శాతం పాస్ అయ్యారని, ఈ సంవత్సరం బాలురు 511 మంది పరీక్ష రాయగా 327 మంది పాసయ్యారని, 184 మంది ఫెయిలయ్యారని 63.99 పర్సంటేజ్ వచ్చిందని, గత సంవత్సరం 63.46 శాతం ఉందని, ఓవరాల్ గా 1319 పరీక్షలు రాయగా 948 మంది బాల బాలికలు పాసయ్యారని 371 మంది ఫెయిలయ్యారని, 71.87% వచ్చిందని అన్నారు. ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో ఖమ్మం రీజియన్ లో టాపర్స్ సి ఓ ఈ బాలికలు భద్రాచలం దివ్య ఎంపీసీ 463 మార్కులు. సి ఓ ఈ దమ్మపేట జయ అఖిల్ ఎంపీసీ 462 మార్కులు, ఎస్ ఓ ఈ ఖమ్మం బాలురు జస్వంత్ ఎంపీసీ 462, చరణ్ బైపిసి 427, యశ్వంత్ బైపిసి 427, తరుణ్ బైపిసి 427, సి ఓ ఈ భద్రాచలం పి. దివ్య బైపిసి 426. యు ఆర్ జె సి బాలికలు సుదిమల్ల పి శివ జ్యోతిక సిఇసి మార్కులు, టీ వెన్నెల హెచ్ సి 494 మార్కులు వచ్చాయని అన్నారు. ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరములో బాలికలు 757 మంది పరీక్షలు రాయగా 645 మంది పాసయ్యారని, 112 మంది పేలయ్యారని 85. 20 పర్సంటేజ్ వచ్చిందని, గత సంవత్సరం 84.45 పర్సంటేజ్ ఉందని, బాలురు 480 మంది పరీక్షలు రాయగా 370 మంది పాస్ అయ్యారని 110 మంది ఫెయిలయ్యారని 77.08 పర్సంటేజ్ వచ్చిందని, గత సంవత్సరం 81. 26 శాతంగా ఉందని, ఓరాలుగా 1237 మంది బాలబాలికలు పరీక్షలు రాయగా 1015 మంది పాసయ్యారని 222 మంది ఫెయిలయ్యారని 82.05 రిజల్ట్ వచ్చిందని అన్నారు. ఖమ్మం రీజియన్ టాపర్స్ గా సి ఓ ఈ బాలురు కె ఎస్ డి సైట్ సంతోష్ ఎంపీసీ 986 మార్కులు. యు ఆర్ జె సి బాలికలు సుదిమల్ల ప్రవీణ ఎంపీసీ 984 మార్కులు,సి ఓ ఈ బాలురు దమ్మపేట ఉదయ్ ఎంపీసీ 984 మార్కులు, యు ఆర్ జె సి బాలికలు వైరా లేఖన బైపిసి 984 మార్కులు, సి ఓ ఈ బాలురు కె ఎస్ డి సైట్ శివ బైపిసి 974 మార్కులు, యు ఆర్ జె సి బాలికలు అన్నపురెడ్డిపల్లి శ్రీనిధి సిఇసి 979 మార్కులతో ఉత్తీర్ణులు అయ్యారని ఖమ్మం రీజియన్ గురుకులం సమన్వయ అధికారి నాగార్జున రావు అన్నారు.

## తెలంగాణ గురుకుల కళాశాల విద్యార్థినిలను అభినందించిన వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్

- రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించిన గురుకుల కళాశాల విధ్యార్థినిలు..
- శాలువతో సత్కరించి,స్విట్ తినిపించి, శుభాకాంక్షలు తెలిపిన వైరా ఎమ్మెల్యే
- కళాశాల 97% పాస్ పర్సంటేజ్ రావడం పట్ల హర్శిస్తూ ప్రిన్సిపాల్,లెక్చరర్స్ ని అభినందించిన ఎమ్మెల్యే రాందాస్ నాయక్





ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 22/ వైరా (అక్షరంన్యూస్)

తెలంగాణ రాష్టం ఇంటర్ ఫలితాలో భాగంగా వైరా తెలంగాణ గురుకుల కళాశాలకు చెందిన విధ్యార్థినిలు రాష్టస్థాయి ర్యాంకులు సాధించిన బైఐపిసి 2 ఇయర్ విభాగం బి గౌతమి 983/ 1000, ఎంపీసీ 2ఇయర్ విభాగం ఎ స్వాతి 987/1000, ఎంపీసీ 1ఇయర్ విభాగం ఎం శ్రవంతి 437/440, ఈ సాత్విక 436/ 440, ఎంపీసీ 1ఇయర్ విభాగం ఎస్ సంజన 466/470, ఎస్కే ఖరీష 465/470 విద్యార్థినిలు నేడు క్యాంప్ కార్యాలయం నందు కాలేజ్ ప్రిన్సిపాల్, లెక్చరర్స్ తో కలిసి కలువగా విద్యార్డినిలను శాలువతో సత్కరించి, స్విట్ తినిపించి,శుభాకాంక్షలు తెలియచేసి,భవిష్యత్ కాలంలో ఉన్నత స్థానాలకు చేరాలని,తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావలని వైరా మాళోత్ రాందాస్ నాయక్ ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో కాలేజ్ ప్రిన్సిపాల్, బి రమా ,లెక్చరర్స్ సంధ్య, స్వప్నా, శ్వేత ,కొటేశ్వరరావు, సతీష్, కాంగ్రెస్ శ్రేణులు తదితరులు పాల్గోన్నారు.

## విద్యార్థులు అనుకున్నది సాధించాలంటే చదువు ఒక్కటే మార్గం

**ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి. బి. రాహుల్**



భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం/ ఏప్రిల్ 22/ అక్షరం న్యూస్ : ప్రతి విద్యార్థిని ఏకాగ్రత కోల్పోకుండా తోటి స్నేహితులను మంచివారితో స్నేహం చేసుకొని చదువు పట్ల మక్కువ చూపించి తాను అనుకున్నది సాధించేవరకు ప్రయత్నం చేస్తూనే ఉండి భవిష్యత్తులో పై చదువులు చదివి జీవితాన్ని సార్ధకత చేసుకోవాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి. బి. రాహుల్ అన్నారు. మంగళవారం నాడు తన ఛాంబర్ లో అశ్వరావుపేట మండలం వేదాంతపురం గ్రామానికి చెందిన వాసం గాయత్రి భద్రాచలంలోని (టి టి డబ్ల్యూ ఆర్ ఎస్ మరియు జూనియర్ కళాశాల) లో ఐదవ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు చదివి, బీటెక్ గేట్ ఎంట్రెన్స్ రాసి 32 మార్కులతో ఉత్తీర్ణత పొంది, 8300 ర్యాంకు రావడంతో బీటెక్ ( ఏ ఐ మరియు యమ్ యల్ ) సీట్ రావడం జరిగిందని, ప్రస్తుతం ఆ విద్యార్థిని గోకరాజు రంగరాజు ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ హైదరాబాదు నందు ఎలక్ట్రానిక్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ మొదటి సంవత్సరం చదువుతున్నాదని, ఐటీడీఏ రిలీఫ్ ఫండ్ నుండి 54,500/-రూపాయలు విలువగల ల్యాప్టాప్ ను అందించడం జరిగిందని ఆయన అన్నారు. ఎలక్ట్రానిక్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ కోర్సులో అత్యుత్తమ మార్కులతో పాసై మంచి పేరు తేవాలని, మంచి ర్యాంకు సాధించిన ఆమెకు సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్ మరియు తల్లి లలిత సమక్షంలో ల్యాప్టాప్ ను అంది ంచి, ఈ విద్యార్థినీ పై చదువులు చదవడానికి గిరిజన సంక్షేమ శాఖ ద్వారా ఆర్థిక సాయం అందించడానికి కృషి చేస్తానని ఆయన అన్నారు. అత్యుత్తమ ర్యాంకుతో హైదరాబాద్ లో సీటు రావడానికి కృషిచేసిన తల్లిదండ్రులకు, కళాశాల ప్రిన్సిపాల్ లకు, అధ్యాపకులకు, మరియు విద్యార్థినికి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, విద్యార్థిని తల్లి లలిత తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు




భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ ఎప్రిల్ 22 /అక్షరం న్యూస్ : ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 49 కుటుంబాలకు కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమం సందర్భంగా ముఖ్యఅతిథిగా విచ్చేసిన స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు మండలంలోని 49 కుటుంబాలకు కళ్యాణ లక్ష్మి చెక్కులను మండల అధికారులు మరియు మండల నాయకులు సమన్వయంతో లబ్ధిదారులకు స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు చేతుల మీదుగా అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజా ప్రతినిధులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు...

## క్రికెట్ లో గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రధానం - డాక్టర్ లోకేష్, షేక్ అజీమ్





భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ ఏప్రిల్ 22/ అక్షరం న్యూస్ : క్రికెట్ లో అద్భుత ప్రతిభను చూపిస్తున్న భద్రాచలం క్రీడాకారులు జాతీయస్థాయిలో ఆడి భద్రాచలానికి గుర్తింపు తీసుకురావాలని ప్రముఖ వైద్య నిపుణులు డాక్టర్ లోకేష్ తెలుగుదేశం పార్టీ నాయకులు షేక్ అజీమ్ లు కోరారు. మంగళవారం బి సి ఎం బెస్ట్ క్రికెట్ అకాడమీ ఆధ్వర్యంలో మూడు రోజులపాటు నిర్వహించిన క్రికెట్ పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతుల ప్రధాన కార్యక్రమం అట్టహాసంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన డాక్టర్ లోకేష్ షేక్ అజిమ్లు మాట్లాడుతూ బెస్ట్ క్రికెట్ అకాడమీ లో చిన్నారుల నుండి యువకుల వరకు అద్భుతమైన తర్ఫీదు ఇస్తున్నారని కొనియాడారు. అకాడమీలో శిక్షణ పొందిన క్రీడాకారులు అండర్ 14 అండర్ 18 విభాగాలలో రాణించి సత్తా చాటుతున్నారని అన్నారు. ఏజెన్సీ ప్రాంతమైన భద్రాచలంలో అద్భుతమైన క్రీడాకారులు ఉన్నారని వారికి కావలసిన సహకారం అందిస్తే దేశంలోనే భద్రాచలం పేరు వినపడేలా రాణిస్తారని అన్నారు. ఈ మైదానంలోనే క్రికెట్ వాన వాలు నేర్చుకున్న త్రిష జాతీయస్థాయిలో ప్రతిభను చూపించి భద్రాచలం కీర్తి ప్రతిష్టలను ప్రపంచం మొత్తం వినబడేలా చేసిందని గుర్తు చేశారు. భవిష్యత్తులో బెస్ట్ క్రికెట్ అకాడమీ నుండి కూడా క్రీడాకారులు దేశవాళీ క్రికెట్లో అర్హత పొందుతారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అకాడమీ కోచ్ తేజ తో పాటు క్రీడాకారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రపంచ ధరిత్రి దినోత్సవం సందర్భంగా మొక్కలు నాటిన గ్రీన్ భద్రాద్రి సభ్యులు

భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ ఏప్రిల్ 22/ అక్షరం న్యూస్ : ప్రపంచ ధరిత్రి దినోత్సవం సందర్భంగా గ్రీన్ భద్రాద్రి సభ్యులు భద్రాచలం జీవన్ హస్పిటల్ మరియు శ్రీ అభయాంజనేయ స్వామి పార్క్ ముందు కుండీలలో పై కస్ పాండా గోల్డ్ మొక్కలు నాటటం జరిగింది. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ మానవ మనుగడకు ఆధారమైన పుడమి ఋణం ఎన్ని జన్మలెత్తినా తీర్చుకోలేనిదని, విరివిగా మొక్కలు నాటటం, ప్లాస్టిక్ నిషేధం, ఇంటికో ఇంకుడు గుంట వంటి కార్యక్రమాలు ప్రతి ఒక్కరు తమ విధిగా చేపట్టాలని, అప్పుడే వాతావరణ అసమతుల్యత సమస్య నుండి బయటపడతామాని, మనం మనకి, భవిష్యత్తు తరం వారికి ఇచ్చే విలువైన సంపద ఇదే అని, గ్రీన్ భద్రాద్రి నిరంతరం ఇదే లక్ష్యం తో ముందుకు వెళ్తుందని, ప్రతి ఒక్కరు కూడా ఇదే స్ఫూర్తితో ముందుకు రావాలని పిలుపునిచ్చారు. తదుపరి




సభ్యులచేత ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమంలో గ్రీన్ భద్రాద్రి ట్రస్ట్ అధ్యక్షులు లయన్ యేగి సూర్య నారాయణ, గౌరవ అధ్యక్షులు పర్యావరణ ప్రేమికుడు హరితమిత్ర లయన్ డా.గోళ్ళ భూపతిరావు, పాస్ట్ ప్రెసిడెంట్ కామిశెట్టి కృష్ణార్జునరావు, చల్లగుళ్ళ నాగేశ్వరావు, డా. కృష్ణ ప్రసాద్, డా. స్పందన, యల్. వెంకటేశ్వర్లు, డి ఆర్ ఓ శోభన్, రాణి మరియు జీవన్ హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు .

# లిటిల్ ఫ్లవర్స్ విద్యాసంస్థలలో సంచలన ఫలితాలు

### ఇంటర్మీడియట్ ఫలితాలలో చరిత్ర సృష్టించిన లిటిల్ ఫ్లవర్స్ విద్యార్థులు.




భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ ఎప్రిల్ 22/ అక్షరం న్యూస్ : పట్టణంలోని లిటిల్ ఫ్లవర్స్ విద్యా సంస్థలలో సంచలన ఫలితాలు నమోదయ్యాయి ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలలో లిటిల్ లవర్స్ విద్యార్థినీ విద్యార్థులు చరిత్ర సృష్టించి ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని కనివిని ఎరుగని మార్కులను సాధించారు. మంగళవారం ఇంటర్మీడియట్ బోర్డు ప్రకటించిన పరీక్ష ఫలితాలలో ఎంపీసీ విభాగంలో ఎండి తబస్సుమ్ 993/1000 జి జ్యోత్న ప్రియ 993/1000 కొవ్వూరి జాహ్నవి ప్రియ 991/1000 మార్కులు సాధించి చరిత్ర సృష్టించగా బి మోక్షిత 990/1000 అదేవిధంగా బైపీసీ విభాగంలో బి గ్లోరీ 992 /1000 మార్కులతో సంచలనాలను సృష్టించగా మొదటి సంవత్సరం ఫలితాలలో సైతం లిటిల్ ఫ్లవర్స్ విద్యార్థులైన భువన్ శ్రీ 468/470 ఎంపీసీ విభాగంలో రాష్ట్రస్థాయి ర్యాంకును కైవసం చేసుకోగా బైపీసీ విద్యార్థిని అయిన బిట్ల హాసిని 438/440 మార్కులతో రాష్ట్రస్థాయి మొదటి ర్యాంకును కైవసం చేసుకున్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కనివిని ఎరగని స్థాయిలో మార్కులు సాధించిన లిటిల్ ఫ్లవర్స్ విద్యా సంస్థలను పలువురు విద్యావేత్తలు మేధావులు అభినందిస్తున్నారు.

### ఉత్తమ విద్యా బోధన వ్యక్తిగత శ్రద్ధతోనే మంచి ఫలితాలు సాధ్యం.విద్యాసంస్థల డైరెక్టర్లు మాగంటి ప్రసాద్ బాబు రమేష్ బాబు.

అనుభవం కలిగిన ఉత్తమ ఉపాధ్యాయులతో విద్యాబోధనను అందించడమే కాకుండా ప్రతి విద్యార్థి పై వ్యక్తిగత శ్రద్ధ చూపడం వల్లనే రాష్ట్రంలోనే అత్యుత్తమ ఫలితాలను లిటిల్ ఫ్లవర్స్ విద్యాసంస్థల విద్యార్థులు సాధించగలిగారని ఆ సంస్థల డైరెక్టర్లు అయిన మాగంటి శ్రీనివాస వరప్రసాద్ మాగంటి రమేష్ బాబు లు స్పష్టం చేశారు. ఉత్తమ ఫలితాలను సాధించిన సందర్భంగా కళాశాల ఆవరణలో నిర్వహించిన అభినందన సభలో వారు మాట్లాడుతూ. గత నలభై ఏళ్ల నుండి ఏజెన్సీ ప్రాంతమైన భద్రాచలంలో కార్పొరేట్ స్థాయి విద్యను అందించాలన్న లక్ష్యంతో సాధారణ ఫీజులతో అత్యుత్తమ విద్యను అందించగలుగుతున్నామని అన్నారు. మారుతున్న టెక్నాలజీని అందిపుచ్చుకుంటూనే శాస్త్రీయమైన పద్ధతిలో ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధను చూపుతూ వారిలోని పరీక్ష భయాన్ని పోగొట్టేందుకు ప్రణాళిక బద్ధంగా రోజువారి పరీక్ష విధానాన్ని అవలంబిస్తూ వెనక పడుతున్న విద్యార్థులపై ప్రత్యేక దృష్టిని సారిస్తూ వారికి అర్థమయ్యే రీతిలో విద్య బోధనను అందించడమే లిటిల్ ఫ్లవర్ విద్యా సంస్థల యొక్క ప్రత్యేకత అని వారు స్పష్టం చేశారు. విశాలమైన తరగతి గదులు ఆహ్లాద కరమైన వాతావరణంలో ప్రత్యేక స్టడీ అవర్స్ నిర్వహిస్తూ విద్యార్థులకు వచ్చే సందేహాలను ఎప్పటికప్పుడు నివృతి చేస్తూ విద్యాబోధన అందించడం వల్లనే ప్రతి సంవత్సరం ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని లిటిల్ ఫ్లవర్స్ విద్యార్థులు అగ్రస్థానంలో నిలుస్తున్నారు అని అన్నారు. ఈ ఫలితాలతో తమపై బాధ్యత మరింత పెరిగిందని భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించేందుకు ఉపాధ్యాయులు సిబ్బంది విద్యార్థుల తల్లిదండ్రులు తో కలిసి సమిష్టిగా కృషి చేస్తామని ఈ సందర్భంగా ప్రసాద్ బాబు రమేష్ బాబులు హామీ ఇచ్చారు. అనంతరం ర్యాంకులు సాధించిన విద్యార్థిని విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులను శాలువాలతో సత్కరించి జ్ఞాపికలను అందించారు. అదేవిధంగా ఇంతటి విజయానికి కృషిచేసిన కళాశాల అధ్యాపక బృందాన్ని శాలువాలతో సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు బషీరుద్దీన్, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

## మానవ చరిత్రలో మొట్టమొదటి సోషలిస్టు రాజ్యాన్ని స్థాపించింది లెనిన్..

### ఎన్ వి రాకేష్ మాస్ లైన్ ఖమ్మం డివిజన్ కార్యదర్శి వర్గ సభ్యులు...



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 22( అక్షరంన్యూస్)

రష్యా దేశంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను సంపూర్ణంగా అధ్యయనం చేస్తూ నాటి పీడించబడుతున్న ప్రజల విముక్తి కోసం జార్ చక్రవర్తికి వ్యతిరేకంగా రష్యా కమ్యూనిస్టు పార్టీని స్థాపించి 1917లో విప్లవాన్ని తీసుకొచ్చిన మహా గొప్ప వ్యక్తి లెనిన్ అని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఖమ్మం డివిజన్ కార్యదర్శి వర్గ సభ్యులు ఎన్ వి రాకేష్ అన్నారు. మంగళవారం లెనిన్ 155వ జయంతి సందర్భంగా మండల కేంద్రంలో లెనిన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎన్.వి రాకేష్ మాట్లాడుతూ లెనిన్ చిన్నతనం నుండి నిరంతర అధ్యయనం చేస్తూ అపార మేద శక్తిని సంపాదించి కమ్యూనిస్టు సిద్ధాంతకర్తలైనా మార్క్స్, ఏంగేల్స్ రచనలను ప్రభావితంగా రష్యా సామాజిక పరిస్థితులకు అనుగుణంగా అభివృద్ధి చేసి ప్రజలను విప్లవానికి సిద్ధం చేశారని వారు కొనియాడారు. నాడు పట్టిపీడిస్తున్న పెట్టుబడి దారి ఆర్థిక దోపిడి బండారాలను తెంచి రష్యాకు స్వేచ్ఛను తీసుకువచ్చిన మహనీయుడని అన్నారు. భూ ప్రపంచం లోనే మొట్టమొదటిసారిగా మానవజాతి చరిత్రలో సోషలిస్టు రాజ్యాన్ని ఆచరణ ద్వారా సుసాధ్యం చేసిన మహనీయుడు అని అన్నారు. అతివాద, మితవాద పందాలను పూర్తిగా తిరస్కరిస్తూ నిజమైన విప్లవ కమ్యూనిస్టు వైపు నడుస్తూ భూతల స్వర్గాన్ని రష్యాలో నెలకొల్పాలని, అలాంటి మార్గంలో భారత దేశ ప్రజలు ముందుకు పోవాలని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మాస్ లైన్ నాయకులు ప్రభాకర్ దిలీప్ బెన్నీ సోనీ నాగమణి వెంకటేశ్వర్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

## సంపూర్ణ ఆరోగ్యమే పోషణ పక్షోత్సవాల లక్ష్యం



జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరంన్యూస్) ఏప్రిల్ 22: చిన్నారుల సంపూర్ణ ఆరోగ్య రక్షణకు దోహదపడే పోషక విలువలు కలిగినపౌష్టికాహారం అందించడమే పోషణ పక్షోత్సవాల లక్ష్యమని మెడికల్ ఆఫీసర్ స్రవంతి అన్నారు. శిశుసంక్షేమ శాఖ ఆధ్వర్యం లో పోషణ పక్షం-2025-పోషణ్ అభియాన్ పేరిట చిన్నారులు, బాలింతలు, గర్భిణుల ఆరోగ్య సంరక్షణే లక్ష్యంగా చేపట్టిన పోషణ పక్షోత్సవాల సంబరాలతో పాటు ఫ్రీ స్కూల్ డేను మండలంలోని కంచనపల్లి,రఘునాథపల్లి అంగన్వాడీ కేంద్రాలలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మెడికల్ ఆఫీసర్ స్రవంతి మాట్లాడుతూ చిన్నారులతో పాటు గర్భిణులు, బాలింతల ఆరోగ్య రక్షణ కోసం పోషణ పకోత్సవాల కార్యక్రమంలో భాగంగా పోషక విలువలతో కూడిన ఆహారా న్ని తీసుకోవాల్సిన అవశ్యకత గురించి వివరిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు మమత, కవిత, రాజమణి, లావణ్య, ఏఎన్ఎం సంధ్యారాణి. ఆశ వర్కర్లు అనిత, రజిత తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన టిజీ ఐడిసీ చైర్మన్ మువ్వా విజయబాబు



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 22 (అక్షరంన్యూస్)

భద్రాద్రి కొత్తగూడెం: ఇటీవల ఎర్రగుంట గ్రామంలో బోయినపల్లి శ్రీనివాస రావు కవిత దంపతుల కుమారుని వివాహ వేడుక జరగగా, వారి ఆహ్వానం మేరకు వారి ఇంటికి విచ్చేసి నూతన వధూవరులను ఆశీర్వదించిన టిజీ ఐడిసీ చైర్మన్ మువ్వా విజయబాబు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పొంగులేటి, మువ్వా అభిమానులు పాల్గొన్నారు.

## 27న వరంగల్ బహిరంగ సభకు తరలి రండి

### రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రజలకు పిలుపునిచ్చిన మాజీ పార్లమెంట్ సభ్యుడు బోయిన్పల్లి వినోద్ కుమార్




రాజన్న సిరిసిల్ల/ జిల్లా స్టాపర్/ ఏప్రిల్ 22 (అక్షరం న్యూస్): ఏప్రిల్ 27 న వరంగల్ లో జరిగే భారత రాష్ట్ర సమితి రజతోత్సవ భారీ బహిరంగ సభకు తరలి రావాలని మాజీ పార్లమెంటు సభ్యులు బోయిన్పల్లి వినోద్ కుమార్ రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సిరిసిల్ల తెలంగాణ భవనంలో విలేకరుల సమావేశంలో వినోద్ కుమార్ మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కొరకు బిఆర్ఎస్ పార్టీ ఏర్పడి 25 సంవత్సరం కావస్తున్న సందర్భంగా భారత రాష్ట్ర సమితి రజతోత్సవ బహిరంగ సభ వరంగల్ లో ఈనెల 27న పార్టీ వ్యవస్థాపకులు కల్వకుంట్ల చంద్రశేఖర రావు చొరవతో పెద్ద ఎత్తున బహిరంగ సభ ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ఈ బహిరంగ సభకు గ్రామాల వారిగా మండలాల వారీగా నియోజకవర్గాల వారిగా ప్రజలు, కర్షకులు, కార్మికులు, రైతులు, కళాకారులు, మేధావులు, మహిళలు, యువకులు పెద్ద ఎత్తున తరలి రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య, వేములవాడ నియోజకవర్గం ఇంచార్జ్ చల్మెడ లక్ష్మీ నరసింహారావు, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ నేలకొండ అరుణ రాఘవరెడ్డి, సిరిసిల్ల పట్టణ అధ్యక్షులు జిందం చక్రపాణి, మాజీ మున్సిపల్ చైర్మన్ జిందం కళ, గూడూరి ప్రవీణ్, మాజీ గ్రంథాలయ చైర్మన్ ఆకునూరి శంకరయ్య, సిరిసిల్ల పట్టణ మాజీ కౌన్సిలర్లు, మండలాల అధ్యక్షులు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద వివాహ కుటుంబానికి సహాయం అందించిన మాజీ "కౌన్సిలర్"



రాజన్న సిరిసిల్ల/ జిల్లా స్టాపర్/ ఏప్రిల్ 22 (అక్షరం న్యూస్): రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్లపల్లి మండలం మండేపల్లి గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన నక్క విజయ కీర్తిశేషులు శంకర్ గార్ల కూతురు ప్రేమల హర్షిత్ పాల్ వారి వివాహం సందర్భంగా సిరిసిల్ల పట్టణం 36 వ వార్డు మాజీ కౌన్సిలర్ కల్లూరి రాజు 50 కిలోల బియ్యం ఉచితంగా అందించి నూతన వధువును ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వధువు బంధువులు హర్షం వ్యక్తం చేస్తూ మాజీ కౌన్సిలర్ కల్లూరి రాజు కు కృతజ్ఞతలు తెలిపారు. గడ్డం వెంకటేష్, ఎర్రం మల్లయ్య, కొక్కుల నర్సయ్య, చారీ మున్సిపల్ సిబ్బంది వధువు బంధువులు పాల్గొన్నారు.

## విద్యార్థిని అభినందించినటిజీ ఐడిసీ చైర్మన్ మువ్వా విజయబాబు



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 22 (అక్షరంన్యూస్)

సత్తుపల్లి: మువ్వా అభిమాని రాజేష్ కూతురు సీనియర్ ఇంటర్ పరీక్షా ఫలితాల్లో బైపీసీ విభాగం లో 969 మార్కులతో ప్రతిభ కనపరచడం తో టిజీ ఐడిసీ చైర్మన్ మువ్వా విజయబాబు కేక్ కట్ చేపించి, శుభాకాంక్షలు తెలిపి, ఆనందం వెక్తం చేసి, భవిషత్తులో



మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, పొంగులేటి, మువ్వా అభిమానులు పాల్గొన్నారు.

## చరిత ను పరామర్శించిన డిసి హెచ్ యస్ కెసగాని రాజశేఖర్ గౌడ్



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 22( అక్షరంన్యూస్)

ఇటీవల అనారోగ్యానికి గురై ఖమ్మంలోని జిల్లా ప్రధాన ప్రభుత్వ ఆసుపత్రి లో చికిత్స పొందుతున్న వైరా మండలం ఖనాపురం గ్రామానికి చెందిన బాలిక మడుపల్లి చరితను జిల్లా ప్రభుత్వ ఆసుపత్రుల సమన్వయ అధికారి కేసగాని రాజశేఖర్ గౌడ్ మంగళవారం పరామర్శిం చారు.ప్రాణాపాయ స్థితిలో తమ బాలిక పరిస్థితిని అర్థం చేసుకొని సకాలంలో స్పందించి తమ కుమార్తేను ప్రాణాపాయం నుండి కాపాడిన ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది కి,డా.రాజశేఖర్ గౌడ్ కు బాలిక తల్లి తండ్రులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఈడా వెంకట్రావు,కెసగాని నరసింహరావు,కుక్కల నాగేశ్వరరావు గౌడ్,నరేష్ తదితరులున్నారు.

## స్నేహితుని కుటుంబానికి ఆర్థిక చేయూత

జఫర్ గడ్,ఏప్రిల్22,అక్షరం న్యూస్: జఫర్గడ్ మండల కేంద్రానికి చెందిన రోడ్డ అశోక్ గత కొన్ని రోజుల క్రితం ప్రమాదవశాత్తు తుంటి విరగడం జరిగి గార్డెన్ హాస్పిటల్ లో తుంటి ఆపరేషన్ జరిగిన విషయం తెలుసుకొన్న అశోక్ టెన్త్ క్లాస్ మెట్ ఫ్రెండ్స్ 23వేల రూపాయల ఆర్థిక సహాయంతో పాటు రెండు నెలలకు సరిపడా కిరాణ సామాన్లు,ఒక క్వింటాన్ బియ్యం మరియు ఎయిర్ కూలర్,పరుపు,రెండు తల దిండులు వితరణ చేయడం జరిగింది.అదే విధంగా తన తోటి స్నేహితుని కుటుంబానికి ధైర్యం,భరోసా ఇవ్వడం జరిగి%శీ%దని అశోక్ టెన్త్ క్లాసుమేట్స్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కాట సుధాకర్,పట్టపురి విజయ్ గౌడ్,బండ్ల కరుణాకర్,మాడ రాజు శ్రీనివాస్,పట్టూరి కృష్ణ,పొడిచేటి వెంకన్న సముద్రాల సత్యనారాయణ, యండి ఫరూక్,జి వినోద్ శర్మ,బాల స్వామి యం.డి ముక్తార్,గిరగాని యాదగిరి యన్ ప్రవీణ్,యం.డి మహబూబ్ పాష కుల్లా కర్ణాకర్,రాజిరెడ్డి,అప్సర్,పి సోమన్న,శ్రీకర్,గుర్రం సురేష్, సముద్రాల రాజు,చంద్ర శేఖర్ రెడ్డి,సిహెచ్ ప్రసూన,లలిత, రాజమణి,కవిత,భాగ్య లక్ష్మి, రాజేశ్వరి,సునీత లు ఆర్థిక సహాయం చేసిన క్లాసుమేట్ అందరికీ ఈ సందర్భంగా అశోక్ కుటుంబ సభ్యులు



కృతజ్ఞతలు తెలియజేశారు.

## స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సెలబ్రేషన్స్




పెద్దపల్లి రూరల్ ఏప్రిల్ 22 అక్షరం న్యూస్

పెద్దపల్లి మండలం కాసులపల్లి గ్రామంలోని ట్రినిటీ స్కూల్ లో స్పోర్ట్స్ అండ్ కల్చర్ సెలబ్రేషన్ కార్యక్రమ%శీ% నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో అడప బాపురెడ్డి ప్రిన్సిపల్, బీఈడీ ఇంచార్జ్ బుర్ర తిరుపతి, ఇన్చార్జి యం.భూదేవి, పోషకులు మల్లేష్, పాల్గొనగా అతిథులు మాట్లాడుతూ చిన్నారి బాల బాలికలు చదువుపై శ్రద్ధ చూపి, క్రమశిక్షణ కలిగి ఉండి గురువులకు పోషకులకు గౌరవమిస్తూ మంచి విద్యార్థులుగా ఎదగాలని కోరారు. వేసవి సెలవులలో ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ ఇండోర్ గేమ్స్, బుక్స్ చదువుతూ సమయం వృధా చేయకుండా నైపుణ్యాలు పెంపొందించుకోవాలని కోరారు. విద్యార్థులు ప్రదర్శించిన, నృత్యాలు, స్కిట్లు, దేశభక్తి గీతాలు, అందరిని ఆనందపరిచాయి. ఈ కార్యక్రమంలో అవినాష్ వాక్యానము చేయగా, జూనియర్ యాంకర్లుగా వినయ్ కుమార్ విష్ణు సాయి రెడ్డి, శరత్ కుమార్ ఆకట్టుకున్నారు, టీచర్స్ సమ్మయ్య, మౌనిక, డి. బాపు, గీత, సౌందర్య, సువార్త, మంగ. పోషకులు, విద్యార్థులు, చాత్రో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొని విజయవంతం చేశారు

## నూతన వధూవరులను ఆశీర్వదించిన టిజీ ఐడిసీ చైర్మన్ మువ్వా విజయబాబు





ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 22 (అక్షరంన్యూస్)

సత్తుపల్లి: మండల పరిధిలోని కిష్టారం గ్రామానికి చెందిన ఉడతనేని రవి వరలక్ష్మి దంపతుల కుమారుని వివాహం ఇటీవల జరగగా, వారి ఆహ్వానం మేరకు మంగళవారం జరుగుతున్న రిసెప్షన్ లో పాల్గొని నూతన వధూవరులను అక్షింతలు వేసి టిజీ ఐడిసీ చైర్మన్ మువ్వా విజయబాబు ఆశీర్వదించారు. . ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పొంగులేటి, మువ్వా అభిమానులు పాల్గొన్నారు.

## ఇంటర్ ఫలితాలలో సత్తా చాటిన ఎస్ఆర్ విద్యార్థినులు :

- **బై.పి.సి విభాగంలో నేహా ఫిర్దోస్ 990, ఎండి ముష్కన్ 987, సాత్విక 984, భవాని 980, చైతన్య నందిని 979 మార్కులు...**
- **ఎంపీసీ విభాగం లో ఏ.రవ్వ 990, కోమల్ 990, కొట్టి నికిత 987 ,మనోశ్రీ 984, మోహిత ప్రదీప్తి 979, మార్కులు....**

**-400 పైగా మార్కులు సాధించిన 40 మంది విద్యార్థినులు..**

**- విద్యార్థినులను విద్యాసంస్థల చైర్మన్ వారదారెడ్డి, డైరెక్టర్ సంతోష్ రెడ్డి, సీఈఓ సురేందర్ రెడ్డి, డీజిఎం గోవర్ధన్ రెడ్డి,%x% వై.సతీష్, ప్రిన్సిపల్ అశోక్, అధ్యాపకులు...**




భద్రాద్రి కొత్త గూడెం జిల్లా/ ఏప్రిల్ 22 /అక్షరం న్యూస్ :

తెలంగాణ ప్రభుత్వం విడుదల చేసిన ఇంటర్మీడియట్ ఫలితాల్లో జిల్లాలోని ఎస్సార్ బాలికల కళాశాల విద్యార్థులు సత్తా చాటారు. బైపిసి విభాగంలో నేహా ఫిర్దోస్ 990, ఎండి ముష్కన్ 987, సాత్విక 984, భవాని 980, చైతన్య నందిని 979 మార్కులు, అలాగే ద్వితీయ సంవత్సరం ఎంపీసీ విభాగం లో రవ్వ లిఖిత 1000 మార్కులకు గాను 990 మార్కులు, కోమల్ 990, కొట్టి నికిత 987 ,మనుశ్రీ 984, మోహిత 982, ప్రదీప్తి 979 మార్కులు , మొదటి సంవత్సరం ఎంపీసీ విభాగంలో చరణ్య 465, ఫ్లోరెన్స్ 464, తోట అనూష, 463, సాన్విత 463, శ్రీలేఖ 461, తన్మైశ్రీ 460, భవ్య 460,శర్వాణి 460, బైపీసీ విభాగం నుండి అస్మ ఫాతిమా 437, సింధు భార్గవి 436, అయేషా జబీన్ 436, లక్ష్మీ శరణ్య 436, అక్షిత 435, బాలవర్ష 432, కనకం లహరి 429, ఆన్సర్ అస్మిన్ 427,చందాల జోషిక 426,చంద్రకళ 420, లక్ష్మీ ప్రసన్న 419 మార్కులు సాధించారు. అలాగే 40 మంది విద్యార్థులు 400 పైగా మార్కులు సాధించి కళాశాలకు మంచి పేరు తిసుకోచారన్నారు. విద్యార్థుల అత్యుత్తమ ఫలితాలను అభినందిస్తూ ఎస్ఆర్ విద్యాసంస్థల చైర్మన్ వారదారెడ్డి, డైరెక్టర్ సంతోష్ రెడ్డి, సీఈఓ సురేందర్ రెడ్డి, డీజిఎం గోవర్ధన్ రెడ్డి, %x% వై.సతీష్, ప్రిన్సిపల్ అశోక్, అధ్యాపకులు శ్రీనివాస్, కరుణాకర్, గోపాలకృష్ణ, నర్సారెడ్డి,మాధవరెడ్డి, రవి, యాకూబ్ పాషా,హుస్సేన్, పరంజ్యోతి రాజు , శ్యామ్, బాలు, నాన్ టీచింగ్ సిబ్బంది రమేష్, షకీల్, స్రవంతి, పాల్గొన్నారు.

## కేసీఆర్ సారథ్యంలోనే రాష్ట్ర అభివృద్ధి

**మాజీ మున్సిపల్ చైర్మన్ ప్రేమలతా రెడ్డి**



జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ) ఏప్రిల్ 22:

చరిత్రలో నిలిచి పోయేలా బీఆర్ఎస్ రజతోత్సవ సభను నిర్వహిస్తున్నట్లు బిఆర్ఎస్ జిల్లా నాయకులు గాడిపెల్లి ప్రేమలతా రెడ్డి, అన్నారు. మంగళవారం మండలకేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలోనే రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో భివృద్ధి చేశాడని అన్నారు. మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, సాగు నీటి ప్రాజెక్టులు, నూతన జిల్లాల ఏర్పాటు, నూతన కలెక్టరేట్ భవనాల నిర్మా ణం, రుణమాఫీ, రైతు బంధు, కల్యాణ లక్ష్మి, కేసీఆర్ కిట్టు లాంటి పథకాలను ప్రవేశపెట్టి అమలు చేశాడని చెప్పారు. ఎన్నికల ముందు అమలుకాని హామీలు ఇచ్చి అధికారంలోకి రాగానే హామీలను విస్మరించి, ప్రజా సంక్షేమాన్ని పూర్తిగా కాంగ్రెస్ విస్మరించిందని అన్నా రు. ఆరు గ్యారంటీలు, 420 హామీలు అమలు చేసే వరకు బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలోపోరాటం చేయనున్నట్లు చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యలను ఎండగడుతూ, గులాబీ సైనికులు ప్రతి గడప గడప కు వివరించాలని పిలుపు నిచ్చారు. ఈనెల 27న వరంగల్ లోని ఎల్కతుర్తిలో నిర్వహించే బీఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని కోరారు. మండలం నుండి 5వేలకు పైగా జనాలు సభకు తరలివెళ్తున్నట్లు చెప్పారు. ఈసమావేశంలో బిఆర్ఎస్ నియోజకవర్గం నాయకులు, మాజీ ఎంపీపీ వై. కుమార్ గౌడ్, ఆకుల కుమార్,మండల కోఆర్డినేటర్, మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ ముసిపట్ల విజయ్, మార్కెట్ మాజీ డైరెక్టర్ నూనెముంత యాకస్వామి గౌడ్, నాయకులు గూడ కిరణ్, బండి కుమార్, కుర్ర కమలాకర్ గౌడ్, మండల యూత్ అధ్యక్షులు దుబ్బాక హరీష్ గౌడ్, ఎడ్ల బాలరాజు, రాజేందర్ నాయక్, సీనద్రి, బాల్నే పర్శరాములు, ముప్పిడి సాంబ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ ఫస్టియర్ ఫలితాల్లో కస్తూర్బా పాఠశాల విద్యార్థుల ప్రభంజనం



ఓదెల/ పెద్దపల్లి ఏప్రిల్ 22(అక్షరం న్యూస్)

ఓదెలమండలంలోని కస్తూర్బా పాఠశాలలో ఇంటర్మీడియట్ ఫలితాలలో కస్తూర్బా పాఠశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు కస్తూర్బా పాఠశాల కి మన్నె తెచ్చిన విద్యార్థులు ఇంటర్మీడియట్ ఫస్ట్ ఇయర్ ఎంపీసీలో 21కి 21 సాధించారు ఫస్ట్ ఇయర్ బైపిసి ఐదుగురికి నలుగురు విజయం సాధించారు సెకండ్ ఇయర్ ఎంపీసీ ఒకటికి ఒకటి విజయం సాధించారు సెకండ్ ఇయర్ బైపిసి ఐదుగురికి ఐదుగురు విజయం. సాధించారు విజయం సాధించిన విద్యార్థుల వివరాలు ఫస్ట్ ఇయర్ ఎంపీసీ బి నవ్య 470 కి 426 మార్కులు సాధించారు. ఏ స్ఫూర్తి 470కి 420 మార్కులు సాధించారు డి వైశాలి 470 కి 419 మార్కులు సాధించారు

కే రిషిత 470 కి 418 మార్కులు సాధించారు కె సాత్విని 470 కి 411 మార్కులు సాధించారు కే పావని 470 కి 410 మార్కులు సాంచారు అదేవిధంగా సెకండియర్ ఎంపీసీ విద్యార్థులు సాధించిన మార్కులు యు ఐశ్వర్య 1000కి 680 మార్కులు సాధించారు సెకండ్ ఇయర్ బైపిసి టి అక్షయ 1000 కి 819 మార్కులు సాధించారు మొత్తం పాఠశాల విద్యార్థులు ఫస్ట్ ఇయర్ మార్కుల్లో 96.1%

సెకండ్ ఇయర్ 100%కస్తూర్బా విద్యార్థులు పాస్ పర్సంటేజ్ 96.8% సాధించి నా ఘనత మా పాఠశాలకే చెందిందని పాఠశాల ఎస్ ఓ జ్యోతి ఆనందం వ్యక్తం చేస్తూ ప్రతి విద్యార్థికి శుభాకాంక్షలు తెలియజేశారు కస్తూర్బా పాఠశాలలో అన్ని అంగులతో మంచి బోధన మంచి విద్య మంచి వాతావరణం మంచి భోజనం మంచి ఆటలు మంచి పాటలు అన్ని వసతులు ఉన్నాయని అందుకే ప్రతి విద్యార్థి మార్కుల్లో మంచి ర్యాంకులు సాధించడం జరిగిందని సంతోషం వ్యక్తం చేశారు విద్యార్థులందరికీ ఉపాధ్యాయ తరఫున ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు శుభాకాంక్షలు తెలియజేశారు

## ఇంటర్ ఫలితాలలో కె.ఎస్.ఎం. విద్యార్థుల విజయభేరి...

- **విద్యార్థులను అభినందించిన..ఎంఈఓ దామోదర్ ప్రసాద్**
- **ఎస్.ఎం విద్యాసంస్థల కరస్పాండెంట్ కోటగిరి. ప్రవీణ్**




ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 22 /తల్లాడ (అక్షరంన్యూస్)

తల్లాడ స్థానిక కె.ఎస్.ఎం జూనియర్ కళాశాల విద్యార్థులు మంగళవారం విడుదలైన ఇంటర్ ఫలితాలలో విజయఢంకా మ్రోగించి రాష్ట్రస్థాయి మార్కులతో పాటు,మండల స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఎం.పీ.సీ .విభాగంలో కె. పూజిత మల్లారం 993 మార్కులు, ఎం.డి రజిమున్ బేగం మల్లారం 991 మార్కులు , కె.శరణ్య మల్లారం 990 మార్కులు,

బై.పీ.సీ విభాగంలో ఎం. జ్యోతి 942 మార్కులు కె. ఏంజెల్ 925 మార్కులు సాధించారు.ప్రథమ సంవత్సరం ఎం.పీ.సీ విభాగంలో టి . ప్రణవి తల్లాడ 465 మార్కులు ,జి. శిరీష మల్లారం 459 మార్కులు ,టి .రేవతి ,జే. హన్సిక 458 మార్కులు ,బై.పీ.సీ విభాగంలో టీ .నీలిమ తల్లాడ 431 మార్కులు, సి.ఈ.సి విభాగంలో %నా%.రిజ్వాన 432 మార్కులు సాధించారు. గత కొన్ని సంవత్సరాలుగా విజయపరంపర కొనసాగిస్తూ తల్లాడ మండల స్థాయిలో ముందంజలో నిలుస్తున్న కె.ఎస్.ఎం జూనియర్ కళాశాల విద్యార్థులను, ఉపాధ్యాయులను మండల విద్యాశాఖ అధికారి ఎన్. దామోదర్ ప్రసాద్ , జెడ్ పి ఎస్ ఎస నూతనకల్ ప్రధానోపాధ్యాయులు ఏ. రమేష్ అభినందించారు. ఇంతటి ఘనత సాధించిన విద్యార్థులను కె . ఎస్.ఎం విద్యాసంస్థల కరస్పాండెంట్ కోటగిరి. ప్రవీణ్ , డైరెక్టర్ కోటగిరి. శ్రావణి ,ప్రిన్సిపల్ తాళ్లూరి .రామారావు ఏ.వో.యాచమనేని .శశాంక్ తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు అభినందించారు.

## రాష్ట్ర స్థాయిలో ర్యాంక్ సాధించిన గందె వర్ష

జఫర్ గడ్,ఏప్రిల్ 22,అక్షరం న్యూస్: ఇంటర్ ఫలితాల్లో జఫర్ గడ్ మండల కేంద్రమైన జఫర్ గడ్ కు చెందిన గందె వర్ష ఇంటర్ ప్రథమ సంవత్సరం ఎంపీసీ విభాగంలో 470 మార్కులకు గాను 468 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో ర్యాంక్ ను సాధించడం జరిగింది.జఫర్గడ్ వడ్డేగూడెం గ్రామానికి చెందిన గందె సోమన్న - మమత కుమార్తె అయిన వర్ష హన్మకొండలోని ఒక ప్రయివేట్ కళాశాలలో ఇంటర్ చదువుతుంది.కాగా తమ గ్రామానికి చెందిన వర్ష ఇంటర్ లో రాష్ట్ర స్థాయిలో ర్యాంక్ సాధించడంపై గ్రామస్థులు, ఆర్యవైశ్య సంఘం సభ్యులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## భూభారతి రైతులకు శ్రీరామరక్ష..

- **ప్రజల సూచనలతో అవసరమైతే భూభారతిలో మార్పులు..**
- **రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 22 (అక్షరంన్యూస్)

హైదరాబాద్ / వలిగొండ :- రాష్ట్రంలో భూభారతి చట్టాన్ని ప్రయోగాత్మకంగా పరిశీలించి ప్రజల నుంచి వచ్చే సూచనలు సలహాలను పరిగణనలోకి తీసుకొని అవసరమైతే మార్పులు చేస్తామని, ఈ చట్టాన్ని భూయజమానులకు మరింత చేరువ చేస్తామని రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటించారు. ప్రజల మీద ఈ చట్టాన్నిబలవంతంగా రుద్దబోమని వారి సూచనల మేరకు ఆమోదయోగ్యంగా తీర్చిదిద్దుతామని అందుకే ఈ సదస్సులు నిర్వహిస్తున్నామని తెలిపారు. భూ భారతి- 2025 చట్టంపై నిర్వహిస్తున్న అవగాహన సదస్సులలో భాగంగా మంగళవారం యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో మంత్రి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మంత్రి గారు మాట్లాడుతూ ఈ చట్టం చేసేముందు రైతుల కష్టం గురించి ఆలోచించి ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేశామన్నారు. ఆ కమిటీ సూచనలను పరిగణన లోకి తీసుకొని రైతులుకు శ్రీరామరక్షలా నిలిచే భూభారతి - 2025 చట్టాన్ని రూపొందించామని తెలిపారు. గతంలో నాలుగు గోడల మధ్య స్వార్థపూరితంగా తయారుచేసిన ధరణి చట్టానికి మూడేళ్లు గడిచినా నియమనిబంధనలు రూపొందించలేదు. నాడు దొరవారి నోటి నుంచి వచ్చే మాటలే నియమాలు, నిబంధనలుగా చలామణి అయ్యాయి. ఫలితంగా ప్రజలకు కష్టాలు తప్పలేదు. రాష్ట్రవ్యాప్తంగా నాలుగు మండలాల్లో తొలివిడత ప్రయోగాత్మకంగా అమలు చేసి అన్ని వివరాలు, దరఖాస్తులు సేకరిస్తాం. జూన్ 2 నాటికి వీలైనన్ని సమస్యలు పరిష్కరించి , అర్హులైన వారికి అందుబాటులో ఉన్న ప్రభుత్వ భూములను పట్టాలుగా అందజేస్తాం భూయజమానులకు న్యాయం జరిగేలా తహశీల్దార్ మొదలు కొని సిసిఎల్ఏ వరకు ఐదంచెల వ్యవస్థను అందుబాటులోకి తెస్తున్నాం. సిసిఎల్ఏ వద్ద కూడా న్యాయం జరగలేదని భావిస్తే ట్రిబ్యునల్‌ను ఆశ్రయించవచ్చు. ఈమేరకు రాష్ట్రవ్యాప్తంగా అవసరమైనన్ని ట్రిబ్యునల్స్ ఏర్పాటు చేస్తాం. అంతేకాకుండా మీ ఫిర్యాదులను అవసరమైతే ఇంటినుంచి అధికారులకు పంపేలా పోర్టల్‌లో అవకాశం ఉంది. ఫిర్యాదులపై రెవెన్యూ శాఖ కార్యదర్శికి, మంత్రిగా నాకు కనిపించేలా పోర్టల్‌ను రూపొందించాం. రాష్ట్రంలో వచ్చేనెల 10వ తేదీకల్లా రెవెన్యూ , గ్రామపరిపాలనాధికారులు మీకు పూర్తిగా అందుబాటులో ఉండేలా చర్యలు చేపడుతున్నాం. తప్పుచేసే అధికారులపై చర్యలకు వెనుకాడబోం. గతంలో రైతు బందు కోసం గులాబీ రంగు కార్యకర్తలకు భూమి లేకపోయినా పట్టాదారు పాసుపుస్తకాలు ఇచ్చారు. సక్రమంకాని అటువంటి అక్రమాలపై చర్యలు తప్పవు. రైతులకు మరిన్ని సేవలు అందేలా రెవెన్యూ వ్యవస్థ పనిచేయాలని ఏ పార్టీ కార్యకర్త అనే పక్షపాతం లేకుండా ఇందిరమ్మ రాజ్యంలో పేదలకు చట్టం ఒక చుట్టంలా ఉపయోగపడేలా చూడాలని మంత్రి పొంగులేటి కోరారు.

## రాగం పేటలో పశువులకు గాలికుంటు వ్యాధి టీకాలు




చొప్పదండి/ కరీంనగర్, ఏప్రిల్ 22 (అక్షరం న్యూస్)

చొప్పదండి మండలం రాగంపేట గ్రామంలో పశువైద్యాధికారి సడిగే రామకృష్ణ ఆధ్వర్యంలో ఆవులు, గేదెలు, దూడలకు గాలికుంటు వ్యాధి నివారణ కొరకు టీకాలు వేశారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బంది పశు పోషకులకు పశువుల వ్యాధులపై పలు సూచనలు చేశారు. 108 పశువులకు ఈ శిబిరంలో టీకాలు వేసినట్లు డాక్టర్ రామకృష్ణ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పశు వైద్య సిబ్బంది లక్ష్మీ, గోపాల మిత్ర శ్రీనివాస్,పశుమిత్ర స్వప్న ,నవీన్ పశువులకు చికిత్స అందజేశారు. కార్యక్రమంలో చొప్పదండి ఎంపిటిసి ఫోరం మాజీ అధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి, రైతులు మామిడి కనకయ్య, గోపు జనార్ధన్ రెడ్డి,బసరవేణి రాజయ్య, గంగయ్య తదితరులు పాల్గొని తమ పశువులకు టీకాలు వేయించారు.

## ఎన్టీఆర్, ప్రశాంత్ నీల్ మూవీ

**డైరెక్టర్‌గా బాగానే డిమాండ్ చేస్తున్న నీల్**



దేవర' లాంటి ఒక బ్లాక్‌బస్టర్ హిట్ తర్వాత జూనియర్ ఎన్టీఆర్.. ప్రశాంత్ నీల్ డైరెక్షన్‌లో ఓసినిమా తెరకెక్కుతన్న విషయం తెలిసిందే. మైత్రి మూవీ మేకర్స్ సంస్థ నిర్మిస్తున్న ఈ సినిమాకు 'డ్రాగన్' అనే టైటిల్ పరిశీలిస్తున్నారు. ఇక ఎన్టీఆర్ లేకుండానే ప్రశాంత్ నీల్ రామోజీ ఫిల్మ్ సిటీలో ఒక షెడ్యూల్ పూర్తి చేశాడు. ఇప్పుడు తదుపరి షెడ్యూల్‌లో జూనియర్ ఎన్టీఆర్ కూడా జాయిన్ అయ్యాడు. ప్రస్తుతం మంగళూరులో ఈ సినిమాకు సంబంధించిన షూటింగ్ జరుగుతోంది. సినిమాకు అత్యంత కీలకమైన ఈ షెడ్యూల్‌లో ఒక యాక్షన్ ఎపిసోడ్ షూట్ చేయబోతున్నారు. మరో ఆసక్తికరమైన విషయం ఏమిటంటే.. ఈ సినిమాకు ఎన్టీఆర్‌తో పాటు- ప్రశాంత్ నీల్ కూడా భారీ ఎత్తున రెమ్యూనరేషన్ అందుకోబోతున్నారు. హోంబాలే బ్యానర్ నుంచి బయటకు వచ్చి ప్రశాంత్ నీల్ చేస్తున్న మొదటి సినిమా కావడంతో కాస్త గట్టిగానే రెమ్యూనరేషన్ డిమాండ్ చేశాడని టాక్. దానికి మైత్రి మూవీ మేకర్స్ కూడా ఒప్పుకుంది. ఒక పక్క మైత్రి మూవీ మేకర్స్ నిర్మాణ సంస్థగా వ్యవహరిస్తుండగా, హీరో తరఫున ఎన్టీఆర్ ఆర్ట్స్ కూడా సహ-నిర్మాణ సంస్థగా వ్యవహరిస్తుంది. సరిగ్గా ఇదే సమయంలో ఒక టాప్ బాలీవుడ్ ప్రొడక్షన్ హౌస్ అయిన టీసిరీస్ కూడా ఈ ప్రాజెక్టులో వైల్డ్ కార్డ్ ఎంట్రీ ఇచ్చింది. బాలీవుడ్ వర్గాల్లో జరుగుతున్న ప్రచారం మేరకు, ఈ సినిమాలో టీసిరీస్ సంస్థ పెట్టుబడులు పెట్టినందుకు గానూ, నాన్-థియేట్రికల్ రైట్స్ దక్కించుకో బోతున్నట్లు తెలుస్తోంది. కొన్ని ప్రాజెక్టుల నుంచి మైత్రి మూవీ మేకర్స్‌తో పాటు- టీసిరీస్ కలిసి పనిచేస్తుంది. ఈ నేపథ్యంలోనే ఈ సినిమాలో వైల్డ్ కార్డ్ ఎంట్రీ- ఇచ్చినట్లు- తెలుస్తోంది.

## రావుబహద్దూర్‌గా వస్తోన్న సత్యదేవ్



యంగ్ హీరో సత్యదేవ్ గురించి పరిచయం అక్కర్లేదు. క్యారెక్టర్ అర్టిస్ట్‌గా ఎంట్రీ ఇచ్చి ప్రజంట్ హీరోగా మంచి మంచి కథలు ఎంచుకుంటున్నారు సత్యదేవ్. 'బ్రోచేవారెవరురా', 'ఇస్మార్ట్ శంకర్' , 'సరిలేరు నీకెవ్వరు' వంటి బ్లాక్ బస్టర్ మూవీస్‌తో గుర్తింపు పొంది.. తర్వాత 'బ్లఫ్ మాస్టర్' మూవీ తో హీరోగా మారిన సత్యదేవ్ 'ఉమా మహేశ్వర ఉగ్ర రూపస్య', మూవీ లో అద్భుతంగా పెర్ఫార్మ్ చేసి ప్రేక్షకుల నుంచి ప్రశంసలు అందుకున్నారు. తర్వాత 'గుర్తుందా శీతాకాలం', 'తిమ్మరుసు', 'గాడ్సే' వంటి మూవీస్ లో నటించి మంచి గుర్తింపు సంపాదించుకున్నాడు. చివరగా 'జీబ్రా' మూవీతో అలరించిన సత్య ప్రజంట్ మరో ప్రాజెక్ట్ తో రాబోతున్నాడు. కేరాఫ్ కంచరపాలెం', 'ఉమామహేశ్వర ఉగ్రరూపశ్య' సినిమాతో ఆకట్టుకొన్న దర్శకుడు వెంకటేష్ మహాతో మూవీ చేస్తున్నాడు ఈ యంగ్ హీరో. అయితే తాజాగా మూవీ టీం ఈ ప్రాజెక్ట్‌కి 'రావు బహదూర్' అనే టైటిల్‌ని ఖరారు చేశారు. అయితే ఈ మూవీలో సత్యదేవ్ గెటప్, క్యారెక్టరైజేషన్ మునుపెన్నడు చూడని విధంగా విచిత్రంగా ఉంటుందని తెలుస్తోంది. దాదాపు రూ.25 కోట్లతో ఈ సినిమా రూపొందిస్తున్నారు. సత్యదేవ్‌పై ఇంత పెట్టుబడి పెట్టడం అంటే చిన్న విషయం కాదు. కథని నమ్మి నిర్మాతలు చేస్తున్న రిస్క్ అనుకోవాలి. సత్యదేవ్ టాలెంటెడ్ యాక్టర్ ఇందులో అనుమానం లేదు. తనకో కమర్షియల్ హిట్ అవసరం.. అందుకే నిర్మాత రిస్క్ చేస్తున్నట్లు-న్నారు.

# ఆస్కార్ నిబంధనల్లో మార్పులు

**ఎఐ చిత్రాలకుకూడా అవార్డుల్లో చోటు**



సరికొత్త నిబంధనలతో వచ్చేయేడు ఆస్కార్ వేడుక జరగనుంది. చిత్రాల ఎంపికలోనూ మార్పులు, చేర్పులు చోటు చేసుకోబుతున్నాయి. సినీ పరిశ్రమ ఎంతో ప్రతిష్ఠాత్మకంగా భావించే ఆస్కార్ అవార్డుల వేడుక వివరాలు తాజాగా అకాడమీ వెల్లడించింది. 98వ ఆస్కార్ అవార్డుల వేడుక 2026 మార్చి 15న జరగనున్నట్లు తెలిపింది, అలాగే ఈసారి కొన్ని కొత్త నిబంధనలను ప్రవేశ పెట్టింది. ఆస్కార్ కోసం పోటీ పడనున్న చిత్రాల జాబితాను 2026 జనవరి 22న ప్రకటించనున్నట్లు- అకాడమీ ఆఫ్ మోషన్ పిక్చర్స్ ఆర్ట్స్ అండ్ సైన్సెస్ వెల్లడించింది. కొన్ని కేటగిరీల్లో ఓటింగ్ విధానంలో మార్పులు చేసినట్లు తెలిపింది. నామినేట్ చేసిన ప్రతి చిత్రాన్ని అకాడమీ సభ్యులు కచ్చితంగా వీక్షించాలని పేర్కొంది. అలాగే అచీవ్‌మెంట్ ఇన్ కాస్టింగ్ అనే కేటగిరీని ప్రవేశపెట్టినట్లు తెలిపింది. ఈ కేటగిరీకి రెండు దశల్లో ఓటింగ్ పక్రియ ఉండనున్నట్లు వెల్లడించింది. ఫైనల్ ఓటింగ్ ముందు కాస్టింగ్ డైరెక్టర్లకు కొన్ని రౌండ్ల టెస్టింగ్ ఉంటుందని వెల్లడించింది. చిత్ర పరిశ్రమలో పెరుగుతోన్న టెక్నాలజీని దృష్టిలోపెట్టుకున్న అకాడమీ.. ఈసారి ఏఐ ఉపయోగించి తీసిన చిత్రాలను కూడా పరిగణనలోకి తీసుకోనున్నట్లు వెల్లడించింది. అయితే ఇది ఇతర చిత్రాలపై ప్రభావం చూపదని పేర్కొంది. ఏఐ చిత్రాల కంటే మామూలు వాటికే ఎక్కువ ప్రాధాన్యం ఉంటు-ందని అకాడమీ తెలిపింది. మానవ మేధస్సుకే తొలిప్రాధాన్యం ఉంటు-ందని వెల్లడించింది. లాస్ ఏంజెలెస్‌లోని డాల్బీ థియేటర్‌లో ఈ 98వ ఆస్కార్ వేడుక జరగనుంది. 2025 జనవరి నుంచి డిసెంబర్ వరకు విడుదలైన చిత్రాలు పోటీ-పడనున్నాయి. అయితే మ్యూజిక్ కేటగిరీలో మాత్రం తుది గడువు 2025 అక్టోబర్ 15గా నిర్ణయించింది.

# లీడింగ్ క్రికెటర్లు'గా బుమ్రా, స్మృతి మంధాన






**మరో అరుదైన ఘనత సాధించిన క్రికెటర్లు**

ప్రపంచంలోనే మేటి క్రికెటర్లలో ఒకడైన టీమ్?ఇండియా స్టార్? పేసర్ జస్?ప్రీత్? బుమ్రా మరో అరుదైన ఘనత సాధించాడు. 'విస్డెన్? లీడింగ్? క్రికెటర్స్? ఇన్? ది వరల్డ్?' లిస్ట్?లో? చోటు సంపాదించాడు. బుమ్రాతో పాటు మహిళా క్రికెటర్? స్మృతి మంధాన కూడా ఈ జాబితాలో చోటు సంపాదించింది. ఈ మేరకు విస్డెన్ క్రికెటర్స్? అల్మనాక్? 2024 ఎడిషన్? మంగళవారం విడుదలైంది.విస్డెన్ క్రికెటర్స్? అల్మనాక్?ను, విస్డెన్? అని కూడా అంటారు. దీన్ని క్రికెట్ బైబిల్? అని కూడా పిలుస్తారు. ఇది ప్రతి ఏడాది యూనైటెడ్? కింగ్?డమ్?లో ప్రచురితమయ్యే ఒక క్రికెట్ రిఫరెన్స్? బుక్?. 2013 నుంచి 2018 వరకు విస్డెన్? ఇండియన్ ఎడిషన్? కూడా ప్రచురితమయ్యేది. సురేశ్? మీనన్ ఎడిటర్?గా వ్యవహరించేవారు. అయితే 2019, 2020కి గానూ ఒకటే ఎడిషన్? పబ్లిష్? చేసి- అనంతరం నిలిపివేశారు. ఇక 1998 నుంచి 2005 వరకు విస్డెన్ ఆస్ట్రేలియా ఎడిషన్? పబ్లిష్? అయ్యింది. ఇక బుమ్రా విషయానికొస్తే, ఈ ఫాస్ట్? బౌలర్? 2024లో అద్భుత ప్రదర్శన చేశాడు. క్రికెట్ చరిత్రలో 20 కన్నా తక్కువ సగటుతో 200 వికెట్లు పడగొట్టిన తొలి టెస్టు బౌలర్?గా రికార్డు సృష్టించాడు. 2024లో బుమ్రా 21 మ్యాచ్?ల్లో 13 సగటుతో 86 వికెట్లు తీశాడు. టీ20 వరల్డ్? కప్? 2024లో టీమ్?ఇండియా విజయంలో కీలక పాత్ర పోషించాడు. అనంతరం లోయర్ బ్యాక్? గాయంతో టీమ్ ?నుంచి బయటకు వచ్చాడు. అప్పటినుంచి బుమ్రా మళ్లీ ఏ మ్యాచ్?లు ఆడలేదు. కాగా, గాయం నుంచి కోలుకుని ప్రస్తుతం జరుగుతున్న ఐపీఎల్?లో ముంబయిలో తరఫున గేమ్?లోకి ఎంట్రీ ఇచ్చాడు.టీమ్‌ఇండియా మహిళా జట్టు ఓపెనర్? స్మృతి మంధాన కూడా 2024లో అద్భుత ప్రదర్శన చేసింది. ఈ ఏడాదిలో అన్ని ఫార్మట్లలో కలిపి 1659 పరుగులు చేసింది. తద్వారా అంతర్జాతీయ క్రికెట్? ఒక క్యాలెండర్? ఇయర్?లో అత్యధిక పరుగులు సాధించిన మహిళ క్రికెటర్?గా చరిత్ర సృష్టించింది. ఇదే సమయంలో స్మృతి మంధాన నాలుగు వన్డే సెంచరీలు బాదడం మరో మైలురాయి. ఇక 2024 జూన్?లో సౌత్? ఆఫ్రికాతో జరిగిన టెస్టులో రెండో టెస్టు సెంచరీని(149) నమోదు చేసింది.వీరిద్దరితో పాటు వెస్టిండీస్? బ్యాటర్? నికొలస్ పూరన్?ను లీడింగ్? టీ20 ప్లేయర్? ఇన్? ది వరల్డ్?గా విస్డెన్ పేర్కొంది. 2024లో, పూరన్ 21 మ్యాచ్ల్లో 25.77 సగటు, 142.33 స్ట్రైక్ రేట్‌తో 464 పరుగులు చేశాడు. పూరన్ ప్రస్తుతం కొనసాగుతున్న ఐపీఎల్‌లో ఎనిమిది మ్యాచ్‌ల్లో 368 పరుగులు చేసి, 50 కంటే ఎక్కువ సగటుతో రెండవ అత్యధిక పరుగులు చేసిన ప్లేయర్?గా కొనసాగుతున్నాడు.

## రాజస్థాన్ రాయల్స్‌లో ఫిక్సింగ్ దుమారం

ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2025లో భాగంగా శనివారం(ఏప్రిల్ 19) రాజస్థాన్ రాయల్స్, లఖ్?నవూ సూపర్ జెయింట్స్ మధ్య మ్యాచ్ జరిగింది. చివరి వరకూ ఉత్కంఠగా సాగిన మ్యాచ్?లో రెండు పరుగులు తేడాతో లఖ్?నవూ విజయం సాధించింది. అయితే రాజస్థాన్? రెండు రన్స్? తేడాతో ఓడిపోవడం ఇప్పుడు తీవ్ర దుమారం రేపుతోంది. దీనిపై రాజస్థాన్? క్రికెట్ అసోషియేషన్-ఆర్?సీఏ అడ్?హాక్ కమిటీ కన్వీనర్ జయ్?దీప్? బిహాని అనుమానాలు వ్యక్తం చేశారు. ఈ మ్యాచ్? ఫలితాలపై ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయని, టాంపరింగ్ జరిగే అవకాశాలు ఉన్నాయని సంచలన వ్యాఖ్యలు చేశారు. జట్టు ఆటపై అనుమానాలు లేవనెత్తడమే కాకుండా ఆర్?ఆర్? ఫ్రాంచైజీ, రాజస్థాన్? స్పోర్ట్స్? కౌన్సిల్, బీసీసీఐపై ఆరోపణలు గుప్పించారు. ఐపీఎల్ సంబంధిత కార్యకలాపాల నుంచి ఆర్‌సీఏ అడ్?హాక్? కమిటీని పక్కన పెట్టాలని కుట్ర పన్నాయని ఆరోపించారు. ఈ వ్యాఖ్యలు క్రీడా ప్రపంచంలో తీవ్ర దుమారం రేపాయి.బిహాని వ్యాఖ్యలపై రాజస్థాన్ రాయల్స్? ఐపీఎల్? ఫ్రాంచైజీ ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి, క్రీడా శాఖ కార్యదర్శికి అధికారికంగా ఫిర్యాదు చేసింది. బిహానిపై కఠిన చర్యలు తీసుకోవాల్సిందిగా కోరింది. అయితే తాజాగా ఆ వ్యాఖ్యలపై రాజస్థాన్ రాయల్స్ ఫ్రాంచైజీ స్పందించింది. బిహాని చేసిన వ్యాఖ్యలను తప్పుడు, నిరాధార కామెంట్లుగా కొట్టిపారేసింది. ఆర్?ఆర్? టీమ్?కు చెందిన ఓ అధికారి దీప్? రాయ్? ఈ మేరకు బిహానీ వ్యాఖ్యలను తోసిపుచ్చుతూ ఓ ప్రకటన విడుదల చేశారు.బిహాని వాదనలపై ఆర్?ఆర్? యాజమాన్యం తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. "అడ్?హాక్ కమిటీ కన్వీనర్ చేసిన అన్ని ఆరోపణలను మేము తిరస్కరిస్తున్నాము. ఇటువంటి బహిరంగ ప్రకటనలు తప్పుదారి పట్టించడమే కాకుండా రాజస్థాన్ రాయల్స్, రాయల్ మల్టీ స్పోర్ట్ ప్రైవేట్ లిమిటెడ్ (%=పూా%), రాజస్థాన్ స్పోర్ట్స్ కౌన్సిల్, %దీజజ×% ఖ్యాతి, విశ్వసనీయతకు తీవ్ర నష్టం కలిగించాయి. అవి క్రికెట్ సమగ్రతను కూడా దెబ్బతీశాయి" అని పేర్కొంది.రాష్ట్ర క్రికెట్ సంఘం, ప్రభుత్వంతో తమకు 18 సంవత్సరాల భాగస్వామ్యం ఉందని ఆర్?ఆర్? నొక్కి చెప్పింది. బీసీసీఐ మార్గదర్శకాలకు పూర్తి కట్టుబడి పనిచేస్తున్నామని తెలిపింది.

## ప్రభాస్‌కు తల్లి కావాలనుంది

**అలనాటినటి జరీనావాహబ్ కోరిక**



బాహుబలి సినిమాతో పాన్ ఇండియా స్టార్‌గా మారిన ప్రభాస్ ఆ తర్వాత సలార్, కల్కి వంటి సూపర్ హిట్ చిత్రాలతో ఫుల్ క్రేజ్ సంపాదించుకున్నారు. ఇప్పుడు ది రాజా సాబ్ అనే చిత్రం చేస్తున్నారు. ఈ మూవీలో సీనియర్ నటి జరీనా వహాబ్ కీలక పాత్ర పోషిస్తుంది. అయితే ఇటీవల ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న జరీనా.. ప్రభాస్ పనితీరు, ఆయన నడవడికపై ఆసక్తికర కామెంట్స్ చేసింది. ప్రభాస్ ఎంతో మంచి వ్యక్తి అని, సెట్ లో అందరితో చాలా ఫ్రెండ్లీగా ఉంటాడంటూ చెప్పుకొచ్చింది. అంతేకాక వచ్చే జన్మలో ప్రభాస్‌కి తల్లి కావాలనే కోరిక నాకు ఉందని తెలియజేసింది. జరీనా వహాబ్ కు ప్రస్తుతం సూరజ్ పంచోలి అనే కుమారుడు ఉన్నాడు. అతను కూడా బాలీవుడ్ నటుడు. అయితే తనకు మరో జన్మ ఉంటే మాత్రం ఆ జన్మలో సూరజ్ తో పాటు ప్రభాస్ కూడా కొడుకుగా కావాలని ఆమె కోరుకుంటుంది. ప్రభాస్ చాలా అందమైన వ్యక్తి మాత్రమే కాదు ఆయన మనసు వెన్న అంటూ కూడా జరీనా చెప్పడం విశేషం. ఆమె చేసిన కామెంట్స్ ఇప్పుడు వైరల్ గా మారాయి. ది రాజా సాబ్ చిత్రంలో ప్రభాస్ జరీనా తల్లి కొడుకులుగా కనిపిస్తారు. ఇక ఇదిలా ఉంటే సెట్‌లో ప్రభాస్ ఎలా ఉంటాడో తెలియజేస్తూ జరీనా ఆసక్తికర కామెంట్స్ చేసింది. ప్రభాస్ పార్ట్ షూటింగ్ కంప్లీట్ అయిన కూడా, షూటింగ్ చేసే సన్నివేశం లేనప్పుడు కూడా ప్రభాస్ సెట్‌లో ఉండటానికి ఎక్కువ ఇష్టపడతాడని జరీనా వహాబ్ తెలిపింది. విరామ సమయంలో కూడా ప్రభాస్ వానిటీ- వ్యాన్ వద్దకు వెళ్లరని, సెట్ లోనే చుట్టూ తిరుగుతూ తోటి నటు-లతో సరదాగా ఉంటారని చెప్పుకొచ్చింది జరీనా. ఇక సెట్‌లో అందరిని డార్లింగ్ అని పిలుస్తూ, ఎవరి-కై-న ఆకలిగా ఉంటే వెంటనే ఇంటి నుండి ఫుడ్ తెప్పించి స్వయంగా ఆయనే వడ్డిస్తారని కూడా తెలియజేసింది. ప్రభాస్ మంచి భోజన ప్రియుడు అని కూడా జరీనా పేర్కొంది. ఇక మారుతి దర్శకత్వం వహించిన 'ది రాజా సాబ్'లో ప్రభాస్ ద్విపాత్రాభినయంలో కనిపించనున్నారు. ఈ చిత్రం మే నెలలో విడుదల కానుంది.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609